

# క్రైస్తవ్యము అనగానేమి ?

జోయెల్ స్టీఫెన్ ఫ్లెమ్మింగ్

# క్రైస్తవ్యము అనగానేమి ?
# యేసు ఎవరు ?

ఆయన దేవుని కుమారుడైన క్రీస్తునా ?

యేసు కన్యకకు జన్మించాడా ?

యేసు ఎప్పుడైనా పాపం చేశాడా ?

ఎందుకు యేసు సిలువ వేయబడ్డాడు ?

యేసు నిజంగా మృతిని గెలిచి లేచాడా ?

మన భవిష్యత్తును గూర్చి యేసు ఏమైనా బయలుపర్చాడా?

యేసు ఎపుడు తిరిగి వస్తాడో మనకు తెలుసా ?

యేసు ఒక్కడే రక్షకుడా ?

దేవుని రాజ్యమనగా నేమి ?

సంఘము నిజంగా దేనిని పోలియున్నది ?

క్రైస్తవులకు సిలువ ఎందుకింత ప్రాముఖ్యమై యున్నది ?

క్రైస్తవులు ఎలా ఆరాధించాలి?

ఒకరు క్రైస్తవుడు ఎలా కాగలరు ?

ఒకరు క్రైస్తవుడు ఎలా జీవించాలి ?

ఈ దినాలలో క్రైస్తవుడు అద్భుతాలు చేయగలడా ?

క్రైస్తవుని బాప్తిస్మము దేనిని సూచించుచున్నది ?

పాత, క్రొత్త నిబంధనలు ఏ విధంగా తారతమ్యము కలిగియున్నవి ?

త్రిత్వము యొక్క భావమేమి ?

# క్రైస్తవ్యము అనగానేమి?

రచయిత :

జోయెల్ స్టీఫెన్ విలియమ్స్ యం.టిహెచ్., పిహెచ్.డి.

అనువాదము :

వంగాల యేసురత్నం

"మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి"

(మార్కు 16 : 15)

ప్రచురణ కర్తలు

ఇండియా బైబిలు స్కూలు
బాక్సు 374,
హైదరాబాదు - 500 001.

ఇనిస్టిట్యూట్ ఆఫ్ బిబ్లికల్ స్టడీస్
విజయకాలని,
సూర్యాపేట - 508 213.

First Print 2004 - 1500 Copies
Second Print 2005 - 1500 Copies

# విషయసూచిక :-


1. క్రైస్తవ్యము అనగానేమి? ............................ 1
2. రక్షణ యొక్క అవసరత ............................ 2
3. పరలోకమునుండి రక్షకుడు ............................ 9
4. క్రీస్తు జననము ............................ 11
5. క్రీస్తు జీవితము ............................ 14
6. క్రీస్తు బోధలు ............................ 19
7. పాపమెరుగని యేసు జీవితము ............................ 22
8. పాప పరిహారము ............................ 25
9. క్రీస్తు పునఃరుత్థానము ............................ 32
10. కృపచే రక్షణ ............................ 36
11. విశ్వాసము ............................ 40
12. మారు మనస్సు ............................ 43
13. విధేయత ............................ 44
14. ఇష్టానుసారము ............................ 46
15. బాప్తీస్మము ............................ 48
16. క్రైస్తవ జీవితము ............................ 55
17. సంఘము ............................ 62
18. సువార్త పరిచర్య ............................ 71
19. ఆరాధన ............................ 74
20. భవిష్యత్తు ............................ 83
21. త్రిత్వము ............................ 92
22. పరిశుద్ధాత్ముడు మరియు అద్భుతములు ............................ 95
23. పరిశుద్ధ లేఖనములు ............................ 98
24. ముగింపు ............................ 108

# సంకేతాక్షరములు

## పాతనిబంధన లేఖనాలు

| | |
|---|---|
| ఆ.కా. | ఆదికాండము |
| ద్వితి.కా. | ద్వితియోపదేశకాండము |
| కీర్తన | కీర్తనల గ్రంధము |
| యెషయ | యెషయ గ్రంధము |
| యిర్మి | యిర్మియా గ్రంధము |
| యెహే | యెహెజ్కేలు గ్రంధము |

## క్రొత్త నిబంధన లేఖనాలు

| | |
|---|---|
| మత్తయి | మత్తయి సువార్త |
| మార్కు | మార్కు సువార్త |
| లూకా | లూకా సువార్త |
| యెహాను | యోహాను సువార్త |
| అపొ.కా. | అపోస్తలుల కార్యము |
| రోమా | రోమా పత్రిక |
| I కొరింథి | I కొరింథీయులకు పత్రిక |
| II కొరింథి | II కొరింథీయులకు పత్రిక |
| గలతి | గలతీయులకు పత్రిక |
| ఎఫెసి | ఎఫెస్సీయులకు పత్రిక |
| ఫిలిప్పి | ఫిలిప్పీయులకు పత్రిక |
| కొలస్సి | కొలస్సీయులకు పత్రిక |
| I థెస్స | I థెస్సలోనీకయులకు పత్రిక |

| | |
|---|---|
| II థెస్స | II థెస్సలోనీకయులకు పత్రిక |
| I తిమో | I తిమోతికి పత్రిక |
| II తిమో | II తిమోతికి పత్రిక |
| తీతు | తీతుకు పత్రిక |
| ఫిలెమో | ఫిలెమోనుకు పత్రిక |
| హెబ్రి | హెబ్రీయులకు పత్రిక |
| యాకో | యాకోబు పత్రిక |
| I పేతురు | I పేతురు పత్రిక |
| II పేతురు | II పేతురు పత్రిక |
| I యోహాను | I యోహాను పత్రిక |
| II యోహాను | II యోహాను పత్రిక |
| III యోహాను | III యోహాను పత్రిక |
| యూదా | యూదా పత్రిక |
| ప్రకటన | ప్రకటన గ్రంథము |

# క్రైస్తవ్యము అనగా నేమి?

క్రైస్తవ్యము అనగా నేమి? క్రైస్తవ్యమును సులభమైన పదములలో వివరించడం, నీవు క్రైస్తవునిగా మారుటకు మార్గం చూపడం, విశ్వసించడానికి కావలసిన విషయాలను సంగ్రహంగా చెప్పడం, మరియు నీవు క్రైస్తవునిగా ఎలా ప్రవర్తించాలో తెలియచేయడమే, ఈ పుస్తకం యొక్క ముఖ్య ఉద్దేశ్యము. మున్ముందు రాబోవు పేజీలలో మీరు చదువబోవునది మొదటి శతాబ్దంలో అపోస్తలులు బోధించి ఆచరించిన క్రైస్తవ్యమును గురించి లేఖనములలో వివరించిన ప్రతి అంశము ఖచ్చితముగా వ్రాయబడినది. గత రెండు వేల సంవత్సరాల నుండి మానవ కల్పింతంలేని క్రైస్తవ్యమును తెలియపర్చుటకు ఉద్దేశించునదే మా ఈ చిన్న ప్రయత్నం. అయితే మనుష్య కల్పితమైన సంప్రదాయాలు హాని కల్పించనప్పటికి, కొన్ని మాత్రము తప్పిదములై వున్నవి మరికొన్ని నివారించబడదగినవి.

సత్యమును పెడత్రోవ పట్టించు సంప్రదాయాలతో మిళితమైన చాలామంది ప్రజలు నేడు నిజమైన క్రైస్తవ్యము అనగా ఏమిటో తెలుసుకోలేని భ్రమలో పడి ఉన్నారు. గతంలో మీరు క్రైస్తవ్యానికి విరుద్ధులుగా, దురాభిమానులుగా వుండి యుండవచ్చును. ఎందుకనగా, ఏదో ఒక సంఘములో కాని లేదా తమకు తాముగా క్రైస్తవులము అని చెప్పుకొను వ్యక్తుల జీవన విధానంలోని దృష్టాంతమును చూచి మీరు ఇలా మారివుండవచ్చు. ఇది మీ విషయంలో కనుక యదార్ధమైవుంటే మాత్రం దయచేసి ఈ పుస్తకాన్ని చదివి క్రైస్తవులము అని చెప్పుకొనే

కొంతమంది లోప పూరితమైన మనుష్యులవలన కాక సరియైన భావనతో యుక్తమైన క్రైస్తవ్యమును చూచి తీర్పు ఇవ్వండి. నూతన నిబంధనలోని ప్రమాణాలను అనుసరించి యుక్తమైన క్రైస్తవులు ఎవరో, ఏది సరియైన సంఘమో గమనించి నిజమైన క్రైస్తవ్యాన్ని విచారించండి. తమకు తాముగా క్రైస్తవులము అని వాదించు వారు వివిధ కారణములచేత జీవించాల్సిన విధంగా జీవించరు, ఆరాధించరు, బోధించరు. వారు సమస్త సత్యము నందు అజ్ఞానులై యుండవచ్చును. అబద్ధీకులచే బోధింపబడి తప్పుద్రోవ పట్టియుండవచ్చు. వారు వేషధారులై యుండవచ్చు. లేదా నిష్కపటులై యుండవచ్చు. కాని వారు సహితం అందరి వలె సహజ తప్పిదములు చేస్తారు. మీకు తెలిసిన ఎవరో ఒకరు తమకు తాముగా క్రైస్తవులము అని చెప్పుకొను వారు చేసిన తప్పిదముల వలన దయచేసి క్రైస్తవ్యమును తిరస్కరించకండి. కాని యేసు క్రీస్తును బట్టి క్రైస్తవ్యమును నిర్థారించండి. అయితే క్రైస్తవ్యానికి ఆధారమై ఉన్న యేసు క్రీస్తు నిన్ను ఎట్టి పరిస్థితులలోను నిరుత్సాహపరచడు? ఆయనను వెంబడించువారిలో పొరపాట్లు చేసే వారు ఉన్నారేమో కాని ఆయనైతే నిరపరాధి.

# రక్షణ యొక్క అవసరత

"క్రైస్తవులు" గా పిలువబడువారికి క్రైస్తవ్యము భక్తి పూర్వకమైన మార్గము (అకా. 11:26 ; 26:28 ; 1 పేతురు 4:16). విశ్వాసులచే క్రీస్తు లేదా మెస్సయా అని పిలువబడు నజరేయుడైన యేసు క్రీస్తును వెంబడించేవాడు యదార్థ క్రైస్తవుడు. ఒకడు ఎందుకు క్రైస్తవుడిగా వుండాలి? ఈ ప్రశ్నకు సమాధానమేమనగా, మన పాప విమోచన కొరకు రక్షణ అవసరమైయున్నది. పాపవిమోచన పొందదానికి రక్షణ అవసరతను

అర్థం చేసుకునే ముందు దేవుని యెదుట జవాబుదారునిగా, బాధ్యునిగా వుండాల్సిన మానవ జీవితము అనగా ఏమిటో మనము మొట్టమొదటిగా అర్థం చేసుకొని గమనించాలి.

భౌతికంగా సృష్టింపబడిన జంతువులకన్నా మానవులు చాలా ఉన్నతమైన వారు. మనలో "ఆత్మ" నివసించుచున్నది గనుక మనం "ఆత్మ" సంబంధులము (అకా. 7:59 ; 1 కొరి 2:11 ; 1 థెస్స 5:23; యాకోబు 2:26) ఆదియందు దేవుడు సమస్తమును సృష్టించెను. (ఆ.కా. 1:1). మరియు దేవుడు తన "స్వరూపమందు" నరుని సృజించెను (ఆది 1:26, 27 ; కొల 3:10 ; యాకో 3:9). దేవుడు మనకు వివేకముతో ఆలోచించే సామర్థ్యాన్ని కలుగజేసి యున్నాడని దీని అర్థము. సర్వ శక్తి సంపన్నుడైనటువంటి దేవుని విశ్వసించడానికి కావల్సిన ఆత్మీయ విషయములను గ్రహించి తెలుసుకొను సామర్థ్యము మనకు కలుగజేసి యున్నాడు. మంచి చెడులను గుర్తించే సామర్థ్యం మనము కలిగి యున్నాము. తప్పు చేసామనే భావం కలిగి యుండుట చేతనూ, అలాగుననే ఏది శ్రేష్టమైనదో, ఏది ఘనమైనదో అర్థం చేసుకునే సామర్థ్యం మనకు కలదు. దేవుని మహిమలో ధ్యానం కలిగినపుడు వివేకముతో కూడిన భక్తి పూర్వక భయం పొందుతాం. సర్వశక్తి సంపన్నుడైన దేవున్ని ఆరాధించడము సార్వత్రికమైనది. ప్రతి జాతి వారు, ప్రతి వర్గం వారు ప్రతిచోట దేవున్ని ఆరాధించే సామర్థ్యత కలిగియున్నారు. పరలోకపు తండ్రి పరిశుద్ధుడు కనుక మనము కూడా పరిశుద్ధతతో కూడిన జీవనం సాగించాలి. (మత్త 5:48; ఎఫెస్సి 4:21-23 ; 1 పేతురు 1:14-16).

గ్రీసులోని ఏథెన్సువారితో పౌలు మాట్లాడుతూ వారెంతో మతాసక్తి పరులని సంబోధించెను. నేను సంచరించుచూ మీ దేవతా ప్రతిమలను చూచుచుండగా ఒక బలిపీఠం నాకు కనబడెను. దాని మీద తెలియబడని దేవునికి అని వ్రాయబడి వున్నది. (అ.కా. 17:23) కాబట్టి మీరు తెలియక దేనియందు భక్తి కలిగియున్నారో దానినే నేను మీకు ప్రకటించుచున్నాను.

> జగత్తును అందలి సమస్తమును నిర్మించిన దేవుడు తానే ఆకాశమునకును భూమికిని ప్రభువై యున్నందున హస్తకృతములైన ఆలయంలో నివసించడు. ఆయన అందరికిని జీవమును ఊపిరిని సమస్తమును దయచేయువాడు గనుక తనకు ఏదైనను కొదువ యున్నట్టు మనుష్యుల చేతులతో సేవింపబడువాడు కాదు. మరియు యావద్భూమి మీద కాపురముండుటకు ఆయన యొకని నుండి ప్రతి జాతి మనుష్యులను సృష్టించి, వారు ఒక వేళ దేవునిని తడవులాడి కనుగొందురేమోయని, తన్ను వెదకు నిమిత్తము నిర్ణయ కాలమున వారి నివాసస్థలము యొక్క పొలిమేరలను ఏర్పరచెను. ఆయన మనలో ఎవనికిని దూరముగా వుండువాడు కాడు. మనమాయనయందు బ్రతుకుచున్నాము చలించుచున్నాము. ఉనికి కలిగియున్నాము (అ.కా. 17:24-28).

దేవుడు మనలని సృజించియున్నందున మనం ఆయనకు బాద్యులమై యున్నాము (యెషయా 43:7 ; ప్రకటన 4:11). అపోస్తులుడైన పౌలు ఏథెన్సు వారితో యిలా ఆజ్ఞాపించుచున్నాడు

"ఇప్పుడైతే అంతటను అందరును మారు మనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు. ఎందుకనగా తాను నియమించిన మనుష్యుని చేత నీతిననుసరించి భూలోకమునకు తీర్పు తీర్చబోయెడి యొక దినమును నిర్ణయించి యున్నాడు (అ.కా. 17:30, 31). మంచి చెడులను వివేచించే జ్ఞానాన్ని దేవుడు మానవునికిచ్చియున్నాడు. దేవుడు అబద్ధమాడనేరడు, కావునా సత్యమే సరియైనది. మంచి చెడులను పరిశీలించి ఏది సరియైనదో వివేకంతో ఆలోచించే జ్ఞానాన్ని దేవుడు మనకు ప్రసాదించాడు కనుక, మనము ఆయనకు బాధ్యులమై ఉన్నాము. పౌలు ధర్మశాస్త్రం లేని అన్య జనుల గూర్చి మాట్లాడుతూ "ధర్మ శాస్త్రము లేని అన్యజనులు స్వాభావికముగా ధర్మ శాస్త్ర సంబంధమైన క్రియలను చేసిన యెడల వారు ధర్మ శాస్త్రములేని వారైనను, తమకు తామే ధర్మశాస్త్రమైనట్టున్నారు (రోమా 2:14). ఎందుకనగా దేవుని గూర్చి తెలియ శక్యమైనదేదో అది వారి మధ్య విశదమైయున్నది (కీర్తన 19:1-6; రోమ 1:19-20) మనము మంచి చెడులను గ్రహించు సామర్థ్యము కలిగియున్నాము. మన తలంపులు మన ప్రతి క్రియలను గూర్చి మన జీవన విధానాల మూలాన దేవుని యెదుట లెక్క అప్ప చెప్పవల్సిన వారిమై యున్నాము (అకా. 10:42 ; రోమా 2:16 ; 1 కొరింథి 4:5).

మంచి చెడులను గ్రహించే విచక్షణా జ్ఞానంలో ఎదిగిన మానవులు పాపంలో కూరుకొని పోవడమే చాలా బాధకరమైన విషయము. పాపము దేవుని చిత్తానుసారం కాక విరుద్ధమై యున్నది. "అజ్ఞాతిక్రమమే పాపం" (1 యోహాను 3:4) సకల దుర్నీతియు పాపము (5:17). ఏది నీతి, ఏది దుర్నీతి అని దేవునికి తెలుసు, దేవుని చిత్తానుసారము చేయునది

నీతియైవున్నది, దేవుని చిత్తము కానిది దుర్నీతియైవున్నది. దేవుడు ప్రేమా స్వరూపి. కావున ప్రేమించలేనివాడు పాపియై యున్నాడు. (యోహాను 4:8, 16) భక్తికి ఆధారమగు సత్యవిషయము నీతియైయున్నది (తీతు 1:2). పాపము గూర్చి తెల్సుకోవడానికి, అర్ధం చేసుకోవడానికి నూతన నిబంధనలో చాల ఉదాహరణలు ఉన్నాయి. రోమీయులకు పౌలు పాపుల నుద్దేశించి యిలా వ్రాసాడు.

> "అట్టివారు సమస్తమైన దుర్నీతి చేతను, దుష్టత్వము చేతను, లోభము చేతను, ఈర్ష్య చేతను నిండుకొని మత్సరము నరహత్య, కలహము కపటము వైరమను వాటితో నిండినవారై కొండెగాండ్రును, దేవద్వేషులును, హింసకులును, అహంకారులు, బింకములాడువారును, చెడ్డవాటిని కల్పించు వారును, తల్లి దండ్రులక విధేయులును, అవివేకులును మాట తప్పువారును అనురాగ రహితులును, నిర్దయులునై (రోమా 1:29-31) యున్నారు,

> పౌలు "శరీర కార్యముల" గూర్చి వివరిస్తూ "శరీర కార్యములు" స్పష్టమైయున్నవి. అవేవనగా, జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, క్రోధములు, కక్షలు, భేధములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి" (గలతీ 5:19-21). దేవుని రాజ్యమునకు వారసులు కానేరనివారెవరో వారిని గూర్చిన పౌలు యొక్క కొన్ని ఉదాహరణలు: 1. జారత్వము, విగ్రహారధికులు, వ్యభిచారులు, ఆడంగితనంగలవారును,

**పురుష సంయోగులు, దొంగలు, లోభులు, త్రాగుబోతులు, దూషకులు, దోచుకొనువారు (1 కొరింథి 6:9-10; కొలస్సి 3:5-10; 1 తిమోతి 1:9-11 ; 2 తిమోతి 3:2-5 ; యాకోబు 3:14-16 ; 1 పేతురు 2:1-2).**

మనం చేసిన పాపాలకు యితరులను నిందించరాదు. మనం శోధనను తట్టుకోలేక పాపము చేస్తాం (యాకోబు 1:12-15). ఆదాము, హవ్వల ద్వారా ఈ లోకమునకు పాపము ప్రవేశించింది. అయినను మనలను ఎవరూ పాపం చేయమని బలవంతం చేయలేదు. మనం యితరుల అడుగుజాడలలో నడిచాము కనుక పాపం చేసాము, మరియు చెడు చేయడానికి కోరిక కల్గియున్నాం. ఈ విధంగా మానవ జాతి సమస్తానికి పాపం విస్తారంగా వ్యాప్తి చెంది యున్నది (రోమ 5:12). ఎవరైతే క్రీస్తును అనుసరించారో వారు రక్షింపబడ్డారు. అలాగునే ఎవరైతే ఆదాము ననుసరించి పావ మార్గాన్ని ఎన్నుకున్నారో వారు నశించిపోయారు (రోమా 5:5-21). పాపము చేయు స్వభావం మనకు ఆదాము నుండి సంక్రమించినదని కొంత మంది అబద్దాన్ని బోధిస్తారు. అయితే (బైబిలు) పరిశుద్ధ గ్రంధము మాత్రం దీనికి భిన్నంగా బోధిస్తుంది. ప్రతి వ్యక్తి తన పాపానికి మరియు దోషానికి దేవుని యెదుట తానే బాధ్యత వహించాల్సి వుంటుంది. తండ్రులు చేసిన దోషములకు పిల్లలు శిక్షింపబడరు. అలాగునే పిల్లలు చేసిన తప్పిదాలకు తండ్రులు శిక్షింపబడరు (యిర్మియా 31:29-30 ; యెహెజ్కె 18:1-20). పాపము చేయువాడెవడో వాడే మరణము నొందును. మరికొంతమంది మానవుడు జన్మపాపి అని అబద్దాన్ని బోధిస్తున్నారు.

మనమైతే పాపులము అయితే దేవుడు పరిశుద్ధుడును పరిపూర్ణుడైయున్నాడు. కనుకనే అయన నుండి వేరుచేయబడినాము (యెషయా 59:1-2). ఆదాము హవ్వలు పాపం చేసారు కనుక ఏదేనుతోట నుండి వెళ్ళగొట్టబడ్డారు (ఆ.కా. 3:1-24). అలాగుననే మన పాప దోషములకు దేవుడు ఒక రోజున తీర్పు యిస్తాడు. దేవుని యెదుట మనం అందరము పాపులమే, మతాసక్తి పరులు సహితం పాపులే (రోమా 3:9). "నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు గ్రహించు వాడెవడునూ లేడు, దేవుని వెతుకువాడెవడునూ లేడు, అందరును త్రోవ తప్పి యేకముగా పనికి మాలిన వారైరి" (రోమ 3:10). అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు (రోమా 3:23 ; 1 యోహాను 1:8-10). పాపము వలన మనం పొందు జీతం మరణం: "ఏలయనగా పాపము వలన వచ్చు జీతం మరణం" (రోమా 6:23 ; గలతీ 6:7-8). యిందులో మనం రక్షణ యొక్క అవసరతను కనుగొంటాము. మనము పాపులము కనుక మనము నశించాము, మనల్ని మనము రక్షించుకొనలేము, మనము నిస్సహాయులం (రోమా 5:6). మనం ఒకవేళ ప్రయత్నం చేసినా, భవిష్యత్తులో దోషం చేయడం తగ్గించగలం కాని యింకా పాపాలు చేస్తూనే వుంటాము. మరీ ముఖ్యముగా ఇంతకుముందు చేసిన పాపము తీసివేయడానికి పాప పరిహారము చెల్లించే స్థోమత మన దగ్గర లేదు. మనకు రక్షణ అవసరత ఎంతైనా వుంది, కాబట్టి మనకు రక్షకుడు కావాలి.

# పరలోకము నుండి రక్షకుడు

ఒక లోతైన గొయ్యిలో ఒక మానువుడు యిరుక్కు పోయినట్లుగా నీవు ఊహించు. అతడు బయటకు రావడానికి శక్తి లేదు, అయితే పై నుండి కాని బయట నుండి కాని సహాయం కావాలి. కాబట్టి నిచ్చెన లేదా త్రాడు కాని అందించడానికి ఎవరో ఒకరు కావాలి. అందుకు రక్షకుడు కావాలి. పాపము చేసి లోకమంతయు ఇదే విధమైనటువంటి స్థితిలో వుంది. మనకు పరలోకం నుండి సహాయం కావాలి. మరియు రక్షకుని సమకూర్చు ఘనత కల్గిన దేవుని సహాయం కావాలి. మన దేవుడు అద్వితీయుడు (ద్వితియో 6:14 ; మార్కు 12:29, 32 ; 1 కొరి 8:4, 6 ; ఎఫెస్సి 6:6, యాకోబు 2:19), కాని ఇదే దేవుడు మనకు మూడు విధాలుగా కనబడుచున్నాడు. తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ (మత్తయి 28:19 ; 2 కొరింథి 13:14 ; యోహాను 15:26). దేవున్ని తండ్రి అని పిలిచినంతమాత్రాన ఆయన వివాహితుడని, ఆయనకు ఒక కుమారుడు కలిగిన పరలోకపు భార్య వుందని దీని అర్థం కాదు. "తండ్రి"గా ఒక కుటుంబంలోని అవసరతలు ఆయనకు తెలుసు, "మీరు మీ తండ్రిని అడుగక మునుపె మీకు అక్కరగా వున్నవేవో ఆయనకు తెలియును" (మత్తయి 6:9 ; 7:9-11). దేవుడు మరియు ఆయన పరలోకపు భార్య యేసుకు జన్మనిచ్చినందువల్ల యేసు క్రీస్తు "దేవుని కుమారుడు" అని, కుమారుని కంటె తండ్రి పెద్దవాడు కావటం చేత "దేవుని కుమారుడు" అని కాని పిలువబడటం లేదు. తండ్రి చిత్తము నెరవేర్చుట వలన, ఆయన పని తుదముట్టించుట వలన ఆయన "దేవుని కుమారుడిగా" పిలువబడెను

(యోహాను 4:34 ; 5:30 ; 6:38). తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ మొదలగు వారు నిత్యత్వము కలవారు. దైవ సంబంధీకులు, వీరు దేవుడైవున్నారు, మనుష్యులు మాత్రం కాదు.

ఈ ప్రకారంగా మన రక్షకుడైన యేసు క్రీస్తు, ఈ లోకంలో మనుష్యుడిగా జన్మించినపుడు ఆయన జీవితం ఆరంభం కాలేదు. అలా రూపాంతరం చెందలేదు. అబ్రహాము పుట్టక మునుపే యేసు క్రీస్తు వున్నాడు (యోహాను 8:58). సృష్టిని సృజింపక మునుపే యేసుక్రీస్తు జీవించి యున్నాడు (యోహాను 1:3 ; 1:15-16 ; హెబ్రి 1:2). దీనిని సర్వసాధరణంగా అది నుండి ఉన్నవాడు అని అంటారు (యోహాను 3:13 ; 8:23 ; 17:5, 24 ; 18:37). మన రక్షకుడైన యేసు క్రీస్తు నిత్యుడు. ఆయన వర్ధమాన, భూత, భవిష్యత్ కాలంలో వుండువాడు (ప్రకటన 1:8, 17 ; 21:6 ; 2:13 ; యోహాను 1:1 ; హెబ్రి 13:8). ఆయన పరలోకంలో ఉన్నట్లయితే అక్కడ ఆయనకు కోట్ల కొలది దేవ దూతలు సేవ చేసివుండేవారు, కాని ఆయన మాత్రం స్వచ్ఛందంగా ఈ భూమి మీదకు మనకు రక్షకుడిగా వచ్చాడు (2 కొరింథి 8:9) పౌలు అద్వితీయమైన క్రైస్తవ్యం గూర్చి అద్భుతమైన సువార్తను వివరిస్తూ:

> "క్రీస్తు యేసునకు కలిగిన ఈ మనస్సు మీరును కలిగియుండిడి ఆయన దేవుని స్వరూపము కలిగిన వాడై యుండి, దేవునితో సమానముగా వుండుట విడిచి పెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి దాసుని స్వరూపము ధరించుకొని, తన్ను తాను రిక్తునిగా చేసుకొనెను (ఫిలిప్పి 2:5-7).

పాపమయమై ఉన్న మానవులకు రక్షకుడు అవసరమై యున్నాడు. మనము చేసిన పాపము కొరకు మనమే పరిహారము చెల్లించలేము కనుక దేవుడు అందుకు ప్రతిగా తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను (యోహాను 3:16). యిందు వలననే క్రైస్తవ సందేశం "సువార్త" అని పిలువ బడుతుంది. అనగా "శుభవార్త", ఇది సువార్తయై వున్నది. కావున మన పరిస్థితి ఆశాజనకంగా లేకపోలేదు. మనలను పాపముల నుండి రక్షించుటకుగాను దేవుడు మన కొరకు రక్షకుని పంపియున్నాడు. దేవుని కుమారుడైన యేసు క్రీస్తు రూపములో పరలోకము నుండి రక్షకుడు దిగివచ్చాడు.

# క్రీస్తు జననము

దేవుని కుమారుని మనకు రక్షకునిగా పంపవల్సిన క్రమంలో దేవుడు ఒక ప్రత్యేకమైన అద్భుత జననం సంబవించే విధంగా ఏర్పర్చుకొనెను. ప్రత్యేకత కలిగినటువంటి శిశువునకు మరియమ్మ, యోసేపు అను యూదులైన స్త్రీ, పురుషులు ఆయనకు తల్లి తండ్రులుగా వుండుటకు ఎన్నుకొనబడినారు. మరియ యోసేపునకు ప్రధానం చేయబడెను. వారు భార్యా భర్తలుగా జీవించుటకు అంగీకారం కుదిరెను. వారు ఏకము కాక, ఆమె కుమారుని కనువరకు యోసేపు ఆమెను ఎరుగకుండెను (మత్త 1:18-25). మరియ క్రీస్తు జననం వరకు కన్యనే (లూకా 1:26-34). ఆమె అద్భుతమైన రీతిలో పరిశుద్ధాత్మ వలన గర్భము దాల్చు విధముగా దేవుడు ఏర్పర్చెను (మత్త 1:20 ; లూకా 1:35). ఈ విధంగా యేసు శారీరకమైన తల్లిని కలిగియున్నాడు, కాని ఆయన తండ్రి

మాత్రము దేవుడే (గలతీ 4:4 ; రోమా 1:3 ; లూకా 1:35) దీనిని బట్టి ఆ యూదురాలైన కన్యకకు జన్మించాడని చెప్పవచ్చు.

ఇదంతయు అయన నరావతారమును సూచించుచున్నది. దేవుని కుమారుడు నరావతారము దాల్చాడు అనే దీని అర్థము "ఆది యందు వాక్యముండెను. వాక్యము దేవుని యొద్ద ఉండెను. వాక్యము దేవుడై యుండెను..... ఆ వాక్యము శరీరధారియై కృపా, సత్య సంపూర్ణుడుగా మన మధ్య నివసించెను (యోహాను 1:1, 14 ; రోమా 8:3 ; 1 తిమోతి 3:16 ; 1 యోహాను 4:2 ; 2 యోహాను 7). పరిపూర్ణ రక్షకుడిగా అవతరించే క్రమంలో, మనలో ఒకడిగా మిళితమయ్యాడు (హెబ్రీ 2:14, 17).

ఆయన ఈ లోకంలో వున్నపుడు, మానవునిగా జన్మించాడు, రూపాంతరం చెందాడు (మత్తయి 1:1-17; రోమా 1:3 ; 9:5). దైవ మానవ స్వభావాన్ని యేసుక్రీస్తు కలిగియుండడం ద్వారా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకొని మనకంటే ఎంతో వ్యత్యాసం కలిగియున్నాడు. సాధారణమైన వ్యక్తి అనుభవించినట్లుగా ఆయనకూడా సాధారణమైన జీవన విధానంలో ఎదిగాడు. ఆయన ఒక చిన్న పసికందు నుండి యవ్వన దశ వరకు ఎదిగాడు (లూకా 2:40). ఆహారం, నీరు, విశ్రాంతి వంటి సాధారణమైన భౌతిక అవసరాలు ఆయనకూ ఉన్నవి (మత్త 4:2 ; 8:24 ; 14:23 ; యోహాను 4:5-7 ; 19:28). సంతోషం, దు:ఖం, కోపం, ప్రేమ దయ వంటి రాగభావాలు కూడ మానవుడిగా యేసు అనుభవించినాడు (మత్త 9:36 ; 26:37 ; మార్కు 3:5 ; 10:21 ; లూకా 10:21 ; యోహాను 12:27 ; 15:11). యేసు సహితము కన్నీళ్ళు విడిచెను (యోహాను 11:35). అటులనే ఆయనకూడా

ప్రార్థించవలసివచ్చింది మరియు అయన శోధింపబడ్డాడు (మత్త 4:1-11 ; లూకా 4:1-13 ; హెబ్రీ 4:15). యేసు శారీరకంగా బాదలను, మరియు ఒక మానవుడిగా మరణమును అనుభవించాడు (1 పేతురు 3:18; 4:1). యేసు నిజంగా మానవుడన్న సంగతి మర్చిపోకూడదు. అలాగుననే యేసు ఎంతో దైవత్వము గల వ్యక్తియై యున్నాడు (యోహాను 10:30). అయన "ప్రభువు" మరియు "దేవుని కుమారుడు" గానే కాక అయన దేవుని బిరుదులతో కూడా పిలువబడతాడు (యోహాను 10:25-33 ; లూకా 2:11 ; ప్రక. 4:8-11 ; 19:16 ; యోహాను 1:1 ; 20:28 ; రోమా 9:5 ; తీతు 2:13 ; హెబ్రీ 1 :8 ; 2 పేతు 1:1) అయినను దేవుడిగా, దైవాత్ముడిగా, అయన అయనకున్న అధికారాలను పూర్తిగా వినియోగించుకోలేదు (కొలస్సి 1:15, 19 ; 2:9). యేసుక్రీస్తు దైవమానవుడైయుండెను. ఏక కాలంలో అయన మానవత్వాన్ని, దైవత్వాన్ని ప్రదర్శించెను. నల్లరంగు, తెల్లరంగు కలిపినప్పుడు బూడిద వర్ణం లాంటి మరో రంగు ఏర్పడుతుంది. అలా యేసు క్రీస్తు దేవునికి - మనుష్యునికి మధ్య మరొకరై ఉండలేదు. అయన దేవ దూత అసలే కాదు. అయన ఒకే సమయంలో దేవుడు మరియు మానవుడైవున్నాడు.

యేసుక్రీస్తు దేవుడు మరియు మానవుడు కావడం మూలాన అయన పరిపూర్ణ రక్షకుడు కాగలిగాడు. అయన దేవునికి నరులకు మధ్యవర్తిగా వున్నాడు (1 తిమోతి 2:5-6). ఒక మానవుడిగా మన పాపముల కొరకు అయన పాపపరిహారం చెల్లించి వుండవచ్చు అయితే ఒక దేవుడిగా పాప పరిహారం చెల్లించె పరిపూర్ణ అర్హత, ఆ త్యాగం అయనకే వుంది. మనం ముందు పాప పరిహారం గూర్చి చదువుతాం.

సృష్టి ఆరంభము కంటే ముందుగానే ఇదంతా దేవుని ప్రణాళికలోని భాగమై యున్నది (1 పేతురు 1:20). యేసుక్రీస్తు ఏక సమయంలో దైవమానవుడిగా కనపడుటకు ఆయన ఒక అద్వితీయమైన పద్ధతిలో జన్మించడం జరిగింది. అదీ ఒక మానవతామూర్తి తల్లిగాను. పరలోకపు శక్తి తండ్రిగాను, మన రక్షకుడు పరలోకం నుండి దిగివచ్చాడు. ఆ రక్షకుడే దేవుని కుమారుడై వున్నాడు. గొర్రెల కాపరులకు చెప్పబడినట్లుగా "దావీదు పట్టణమందు నేడు రక్షకుడు పుట్టి యున్నాడు ఈయన ప్రభువైన క్రీస్తు" (లూకా 2:11).

# క్రీస్తు జీవితము

మీకు క్రీస్తు జీవిత చరిత్ర గూర్చి పెద్దగా పరిచయం లేనట్లయితే, ఖచ్చితంగా మీరు మత్తయి, మార్కు, లూకా మరియు యోహాను అను ఈ నాలుగు సువార్తలను చదవవలిసిందే. ఈ సువార్తలు క్రీస్తు జననమును గూర్చి తెలియజేస్తాయి (మత్తయి 1:1-2:12 ; లూకా 1:26-2:20), మరియు ఆయన పన్నెండేళ్ల ప్రాయంలో మరొక సంఘటన కూడా తెలియజేయబడింది (లూకా 2:41-52). అయితే వీటి ముఖ్య ఉద్దేశ్యమేమనగా యేసు జీవితంలోని చివరి మూడు లేక నాలుగు సంవత్సరాలలో చేసిన పరిచర్యను గూర్చి తెలియచేయడమే వాటి ప్రాముఖ్యత. ఆయన 30వ ఏట అడుగిడినప్పటి నుండి యేసు బోధించి మరియు దేవుని చిత్తాన్ని ప్రజలకు తెలియచేసాడు. ఆయన ఎంతో మంది శిష్యులచే ఆకర్షింపబడ్డాడు. ఆయన ఈ లోకమును విడిచి వెళ్ళినపుడు సువార్తను ప్రకటించుటకు గాను అపోస్థలులు అని పిలువబడే ప్రత్యేకత కల్గి ఆయనను వెంబడించు వారిని ఎన్నుకున్నాడు.

యేసు చాలా సూచక క్రియలను చేసియున్నాడు. యేసు నెరవేర్చుటకై తండ్రి ఏక్రియలను ఆయన కిచ్చియున్నాడో ఆయన చేయుచున్న ఆ క్రియలే తండ్రి ఆయనను వంపియున్నాడని సాక్ష్యమిచ్చుచున్నవి (యోహాను 2:11 ; 5:36 ; 10:25, 37, 38 ; 14:11 లూకా 7:20-22; మత్తయి 9:1-8 ; హెబ్రి 2:4). ఈ నాలుగు సువార్తలలో కొన్ని సూచిక క్రియలు మాత్రమే మళ్ళీ మళ్ళీ చెప్పడం జరిగింది. మరియు అనేకమైన యితర సూచక క్రియలను యేసు తన శిష్యుల యెదుట చేసెను. అవి యీ గ్రంథమందు వ్రాయబడి యుండలేదు కాని యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను (యోహాను 20:30-31).

## నాలుగు సువార్తలలోని సూచక క్రియలు:

1. నీళ్లను ద్రాక్షరసంగా మార్చుట (యోహాను 2:1-11)
2. ప్రధాని కుమారున్ని బాగు చేయుట (యోహాను 4:46-54)
3. సమాజమందిరంలో మనుష్యుడి నుండి అపవిత్రాత్మను వెళ్ళగొట్టుట (మార్కు 1:23-26 ; లూకా 4:33-35)
4. పేతురు అత్తకు జ్వరం నయం చేయుట (మత్త 8:14-15 ; మార్కు 1:30, 31 ; లూకా 4:38-39)
5. మొదటి సారి విస్తారంగా చేపలు పట్టుట (లూకా 5:1-11)
6. కుష్ఠ రోగిని బాగు చేయుట (మత్త 8:2-4 ; మార్కు 1:40-42; లూకా 5:12-13)
7. పక్షవాయువు గల మనుష్యుడిని బాగుచేయుట (మత్త 9:2-7 ; మార్కు 2:3-12 ; లూకా 5:18-25)

8. బెతెస్థ కోనేరు యొద్ద వ్యాధి బారిన పడిన వ్యక్తి స్వస్థత (యోహాను 5:1-9)

9. ఊచ చెయ్యి గలవాడిని బాగు చేయుట (మత్త 12:10 -13 ; మార్కు 3:1-5 ; లూకా 6:6-10)

10. శతాధిపతి దాసుని స్వస్థ పర్చుట (మత్త 8:5-13 ; లూకా 7:1-10)

11. విధవరాలి చనిపోయిన కుమారుడు బ్రతుకుట (లూకా 7:11-15)

12. ఇద్దరు అంధులకు దృష్టి భాగ్యం (మత్త 9:27-31)

13. సముద్రము మీద తుఫానును నెమ్మది పర్చుట (మత్త 8:23-27; మార్కు 4:37-41 ; లూకా 8:22-25)

14. దయ్యం పట్టిన మనిషి నుండి దయ్యాలని వెళ్ళగొట్టుట (మత్త 8:28-34 ; మార్కు 5:1-15 ; లూకా 8:27-35)

15. రక్తస్రావం గల స్త్రీ బాగుపడుట (మత్త 9:20-22 ; మార్కు 5:25-29 ; లూకా 8:43-48)

16. యాయీరు కుమార్తె బ్రతుకుట (మత్తయి 9:18-19, 23-25; మార్కు 5:22-24, 38-42 ; లూకా 8:41-42, 49-56)

17. మూగవానికి స్వస్థత (మత్త 9:32-33)

18. 5 రొట్టెలను 2 చేపలను 5000 ల మందికి పంచుట (మత్త 14:15-21; మార్కు 6 :35-44 ; లూకా 9:12-17 ; యోహాను 6:5-13)

19. సముద్రము మీద నడుచుట (మత్త 14:25 ; మార్కు 6:48-51; యోహాను 6:19-21)

20. కనాను స్త్రీ యొక్క కూతురి నుండి దయ్యాన్ని పారద్రోలుట (మత్త 15:21-38 ; మార్కు 7:24-30)
21. మూగవాన్ని బాగు చేయుట (మార్కు 7:31-37)
22. 4000 మందికి 7 రొట్టెలను చిన్న చేపలను పంచుట (మత్త 15:32-38 ; మార్కు 8:1-9)
23. గ్రుడ్డి వానికి చూపు నిచ్చుట (మార్కు 8:22-26)
24. దయ్యం పట్టిన పిల్లవాడిని బాగు చేయుట (మత్త 17:14-18 ; మార్కు 9:17-19 ; లూకా 9:38-43)
25. చేప నోటి నుండి షెకెలు (మత్త 17:24-27)
26. పుట్టు గ్రుడ్డి వానికి చూపు (యోహాను 9:1-41)
27. మూగ గ్రుడ్డి వాన్ని నయం చేయుట (మత్త 12:22 ; లూకా 11:14)
28. నడుము వంగి పోయిన స్త్రీకి స్వస్థత (లూకా 13:11-13)
29. జలోదర రోగం గల వ్యక్తిని నయం చేయట (లూకా 14:1-4)
30. చనిపోయిన లాజరును సమాది నుండి లేపుట (యోహాను 11:1-44)
31. 10 మంది కుష్ఠ రోగులను నయం చేయుట (లూకా 17:11-19)
32. ఇద్దరు గ్రుడ్డి వారిని బాగు చేయుట (మత్త 20:29-34 ; మార్కు 10:46-52 ; లూకా 18:35-43)
33. అంజూరపు చెట్టును శపించుట (మత్త 21:18-22 ; మార్కు 11:12-14, 20-25)

34. మల్కు చెవిని అతికించుట (లూకా 22:50-51)

35. 2వ సారి విస్తారంగా చేపలు పట్టుట (యోహాను 21:1-11)

ఈ సువార్తలు యేసు బాప్తిస్మము పొందిన సంఘటన గూర్చి కూడ తెలుపుతాయి (మత్త 3:11-17 ; మార్కు 1:9-11 ; లూకా 3:21-22). దేవుని చిత్తము నెరవేర్చుటకే యేసు ప్రభువు బాప్తీస్మము పొందెను. కాని పాపక్షమాపణ నిమిత్తం కాదు. ఆయన రక్షకుడుగా ఉండుటకు గాను మనలో వొకడిగా గుర్తించబడినాడు. ఆయన బాప్తిస్మము పొందినపుడు "ఇదిగో ఈయనే నా ప్రియకుమారుడు ఈయనయందు నేను ఆనందించుచున్నాను" ఆకాశమునుండి గొప్ప శబ్దము వినబడింది (మత్త 3:17). బాప్తిస్మము పొందిన మరుక్షణం యేసు అపవాది చేత శోదింపబడుటను గూర్చి కూడ ఈ సువార్తలు తెలియచేస్తాయి (మత్త 4:1-11 ; లూకా 4:1-13). క్రీస్తు జీవిత చరిత్రలో ఆయన "రూపాంతరము" పొందిన సంఘటన ఒక ప్రాముఖ్యమైన అంశమైయున్నది (మత్త 17:1-8; మార్కు 9:2-10 ; లూకా 9:28-36 ; 2 పేతురు 1:16-18). అపోస్థలులైన పేతురు, యాకోబు, యోహానులు చూస్తుండగా యేసు రూపాంతరం చెందియున్నాడు. ఆయన రూపము మరియు పై వస్త్రములు ధగ ధగ మెరిసిపోయినవి. మేఘమొకటి వచ్చి వారిని కమ్మగా "ఈయన నా ప్రియ కుమారుడు, ఈయన మాట వినుడి" అను దేవుని స్వరము ఆకాశమునుండి వినబడినది (మార్కు 9:7). యేసు జీవితం ముగింపు కాలంలో విజయోత్సాహముతో ఆయన యెరూషలేమునకు ప్రవేశించడం చూస్తాము (మత్త 21:1-11 ; లూకా 19:28-40, యోహాను 12:12-19). ఆయన దేవాలయాన్ని

శుద్ధిపర్చడం (మత్త 21:12-17 ; మార్కు 11:15-19 ; లూకా 19:45-48), అయనను బంధించడం, అయన పొందిన శ్రమ, సిలువ వేయుట మరియు పునరుత్థానము గూర్చి చదువుతాము (మత్త 26:36-28:10 ; మార్కు 14:32-16:18 ; లూకా 22:39-24:49 ; యోహాను 18:1-21:14).

# క్రీస్తు బోధలు

క్రైస్తవులు యేసును బోధకుడు అని సంబోదిస్తారు. మనకు తెల్సినంతవరకు యేసుక్రీస్తు ఏ విద్యాభ్యాసము చేయలేదు (యోహాను 7:15). అయినప్పటికి జనులు ఆశ్చర్యపడేవిధంగా బోధించాడు (యోహాను 7:46). యేసుక్రీస్తు బోధలు రక్తి కట్టించడానికి తరుచ ఉపమానాలు వాడేవాడు. అయన బోధలో ప్రతి నిత్యం నిజ జీవితమునకు అవసరమైన నీతి కథలను వాడేవాడు. ఇతరులకు భిన్నంగా బోధించేవాడు (మత్త 23:3). యేసు ఏదైతే బోధించాడో దానినే పాటించేవాడు, అయన సర్వాధికారంతో బోధించాడు (యోహాను 3:34 ; 7:16 ; మత్త 7:28-29). ఏ విషయాన్ని కూడా అధికారులకు విన్నవించకుండా అధికారంతో బోధించాడు. "నేను మీతో చెప్పునది ఏమనగా" అని అరంభించేవాడు (మత్త 5:22, 28, 32, 34, 39, 44). యేసు సత్యాన్ని బోధించుటయే కాక, అయనే సత్యమైయున్నాడు (యోహాను 14:6). యేసు క్రీస్తు ప్రబోధించిన జీవ మార్గం, మనకు సంతోషానందమును కలుగ చేయడానికి నిర్దేశించనైనది (యోహాను 10:10 ; మత్త 5:3-12). ప్రజలు అనందం పొందడానికి తాము ఏ విధమైన సలహాలు యిచ్చారో

అవి ఎప్పుడో పూర్వం యేసు క్రీస్తు బోధించిన వాటికి సమకాలినవని మనస్థత్వ శాస్త్రజ్ఞులు కనొగొన్నారు.

కొన్ని ఉపమానాలు మళ్ళీ మళ్ళీ గుర్తించుకోదగినవి వాటిలోని అప్యాయత, అత్మీయ లోతు. ఉదాహరణకు లూకా సువార్త 15వ అధ్యాయంలో 3 ఉపమానాలను చూద్దాం. తప్పిపోయిన గొర్రెపిల్ల, పోగొట్టుకున్న నాణెం, తప్పిపోయిన కుమారుడు. ఈ ఉపమానాలు ఏమి చెపుతున్నాయి అంటే దేవునికి మనం కావాలి, తప్పి పోయిన మనలను అయన మళ్ళీ పిలుచుచున్నాడు. యోహాను సువార్త 10వ అధ్యాయంలోని గొర్రెల మంచి కాపరి గురించి కూడా చదవండి. కొన్ని యేసు క్రీస్తుకు సంబంధించిన గొప్ప బోధలు మత్తయి సువార్త నుండి తీసుకొనబడినాయి. ఎందుకు యేసు క్రీస్తును బోధకుడని పిలిచారో అయన బోధల నుండి వెలికితీసిన ఈ మూడు భాగలను పరిశీలిస్తే మీకే తెలుస్తుంది.

1. కొండమీది ప్రసంగం (మత్త 5:1-7:28)
2. పరలోక రాజ్యమును గూర్చిన ఉపమానములు (మత్త 13:1-53)
3. పరలోక రాజ్యంలో జీవము (మత్త 18:1-35)

యేసుక్రీస్తు బోధించిన నైతిక విలువలు చాలా ఘనమైనవి. అవి యింతవరకు ఈ లోకంలో ఎవరికి తెలియనివి. యేసుక్రీస్తు ప్రబోధించిన నైతిక ప్రమాణాలు కేవలం సూత్రాలు కావు, ప్రతీ విషయంలో హృదయాంతరాలలోకి వెళ్ళి బోధించినటువంటివి. నరహత్య పాపము, కోపపడు ప్రతివాడు విమర్శకులోనగును వ్యర్థుడా అని చెప్పువాడు మహా సభకు లోనగును ఏలయనగా అవి నరహత్య చేయడానికి పురిగొల్పుతాయి (మత్త 5:21-26). వ్యభిచారం చేయవద్దు, యేసు యిలా చెప్పాడు "ఒక

స్త్రీని మోహపు చూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారం చేసినవాడగును" (మత్త 5:27-30). యేసు మంచి కార్యములు చేయమని బోధించియున్నాడు. అయితే మనము సరియైన రీతిలో చేయాలి (మత్త 6:1-6, 16-18). స్వార్థం కొరకు చేసే ప్రతి మంచి క్రియ దాని సారం కోల్పోతుంది. ఆయన బోధ అంతయు పరలోక రాజ్యానికి సంబంధించినదై వున్నది (మార్కు 1:14-15; మత్త 13:1-53). చాలా సార్లు "దేవుని రాజ్యం" అను పదం దేవుని సార్వభౌమాధికారాన్ని సూచిస్తుంది. "పరలోక రాజ్యమును స్వతంత్రించుకోండి" అనునది ఆయన బోధ యొక్క సారాంశమై యున్నది. మనము పరలోకము నుండి పొందు బహుమానము నిత్య జీవము (మత్త 25:34). దేవుని రాజ్యము గూర్చి పదే పదే చెప్పడం ద్వారా యేసు క్రీస్తు జనులను దేవుని చిత్తానుసారముగా నడుచుకొమ్మని మిమ్మును మీరే దేవునికి సమర్పించుకొనుడని ఉత్సాహపరుస్తున్నాడు (మత్త 6:10). మారు మనస్సు మరియు దీనత్వంతో ఇతరులకు సేవ చేయండి అని కూడ ప్రోత్సహించాడు (మార్కు 1:15 ; 9:35 ; 10:15 లూకా 22:27).

యేసు ప్రేమ కలిగియుండటం, ప్రేమ కలిగి జీవించడం మన హక్కు అని దృఢంగా చెప్పాడు. ప్రేమ అంటె "ఇతరులతో మామూలుగా మంచిగా వుండాలనికాదు. ఆయన ఉద్దేశ్యమేమనగా, లోపరహితమైన ప్రేమ లేకుండా ఇతరులకు ఏది సరియైనదో గ్రహించి సమకూర్చడమే నిజమైన ప్రేమ. మన శత్రువులను ప్రేమించాలి అని ఆయన చెప్పాడు (మత్త 5:43-48). యితనికి అతను నచ్చినపుడు అతను యితనిని యిష్టపడటం ఎవరైనా చేయకలిగిందె కదా, కాని మనం మన శత్రువులతో ప్రేమ కలిగివుంటామా? "ఒకరినొకరు ప్రేమించు" అని యేసు తన

శిష్యులకు బోధించాడు (యోహాను 13:34 ; 15:10 ; 1 యోహాను 5:3 ; 2 యోహాను 6) మానవునికి ప్రేమించడం సర్వోన్నతమైన విధి అని యేసు చెప్పెను.

"అందుకాయన నీ పూర్ణ హృదయంతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణ మనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునదియే" ఇది ముఖ్యమైనదియు, మొదటిదియునైన ఆజ్ఞ, దాని వంటిదే "నిన్ను వలె నీ పొరుగు వాని ప్రేమింపవలెనను" రెండవ ఆజ్ఞయు " (మత్త 22:37-39 ; మార్కు 12:29-30 ; లూకా 10:27; ద్వితీయో 6:5). యేసు సువర్ణ అక్షరాలతో లిఖించాల్సినటువంటి ఈ ఆజ్ఞ యిచ్చియున్నాడు. "కావున మనుష్యులు మీకు ఏమి చేయవలెనని మీరు కోరుదురో అలాగుననే మీరును వారికి చేయుడి ఇది ధర్మ శాస్త్రమును ప్రవక్తల ఉపదేశమునైయున్నది" (మత్త 7:12 ; లూకా 6:3). సందేహము లేదు యేసు "నిత్య జీవపు మాటలు" కలవాడు (యోహాను 6:68).

# పాపమెరుగని యేసు జీవితము

యేసు క్రీస్తు "సంపూర్ణ సిద్ధి పొందినవాడు" అని పరిశుద్ధ లేఖనాలు సెలవిస్తున్నాయి (హెబ్రీ 5:9). "పాపమేమియు లేనట్టివాడు (1 యోహాను 3:5). ఏ పాపం లేని లోక పాపమును మోసుకొని పోవు దేవుని గొర్రెపిల్ల (యోహాను 1:29 ; హెబ్రీ 9:14). అపోస్థలుడైన పేతురు ఇలా వ్రాశాడు "ఆయనలో ఏపాపము లేదు" (1 పేతురు 2:22) అపోస్థలుడైన పౌలు యిలా వ్రాసాడు "మనమాయన యందు దేవుని నీతి అగునట్టు పాప మెరుగని ఆయనను మన కోసం పాపముగా చేసెను

(2 కొరింథి 5:21). "మన బలహీనతల యందు మనతో సహానుభవము లేనివాడు కాడు గాని, సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను, అయన పాపము లేనివాడుగ ఉండెను" (హెబ్రీ 4:15). యేసు తన ఎదుటి వారిని ప్రశ్నించడానికి కూడ వెనుకాడుటలేదు. "నా యందు పాపమున్నదని మీలో ఎవడు స్థాపించును, నేను సత్యము చెప్పుచున్న యెడల మీరెందుకు నన్ను నమ్మరు" (యోహాను 8:46). ఖచ్చితంగా యేసు క్రీస్తు "పరిశుద్ధుడు, నీతిమంతుడు" (అకా. 3:14). ప్రతికూలంగా చూసినట్లయితే యేసు కపటం లేనివాడు, అయన ఏ పాపము చేయలేదు అనుకూలంగా చూసినట్లయితే అయన మంచివాడు, నీతిమంతుడు (అకా. 10:38).

యేసు పాపమేమియు చేయలేదు అని నిరూపించు సాక్ష్యాలలో కొంత విచిత్రము కనబడుతుంది. ఇది అతిశయించడానికి ప్రయత్నించిన సహచరుల వల్ల వచ్చి యుండవచ్చు, మరి యేసును గూర్చి తటస్థ వైఖరి అవలంబించు వారి వల్లకావచ్చు, ఆశ్చర్యపరిచే విషయం ఏమిటంటే స్నేహితులు కాని వారు కూడా అయన గూర్చి సాక్ష్యమిచ్చుట. దిగువ యివ్వబడినది యేసు "పాపమేమిలేనివాడు" అనడానికి నిదర్శనాలు.

1. **సహచరుల సాక్ష్యాలు**

ఎ. పేతురు -లూకా 5:8 ; 1 పేతురు 1:19 ; 2:22 ; 3:18; యోహా 6:69 ; అకా. 3:14.

బి. యోహాను- 1 యోహా 2:1, 29 ; 3:5, 7 ; అకా. 4:27

సి. పౌలు - 2 కొరి. 5:21.

డి. హెబ్రీయులకు వ్రాసిన గ్రంథ కర్త - హెబ్రీ 2:10 ; 4:15 ; 5:8-9 ; 7:26, 28 ; 9:14.

ఇ. స్తెఫెను - అకా. 7:52.

ఎఫ్. అననియ - అకా. 22:14.

జి. ఆదిమ క్రైస్తవులు - అకా. 4:30.

హెచ్. గబ్రియేలు దూత - లూకా 1:35

2. అయనతో సహవాసము లేని వారి సాక్ష్యాలు

ఎ. యూదామతాధికారులు - మత్త 26:55-59 ; మార్కు 14:48-56 ; లూకా 22:52-53 ; యోహాను 18:20-21

బి. యూదా - మత్త 27:4

సి. దయ్యములు - మార్కు 1:24 ; లూకా 4:34

3. తటస్థుల సాక్ష్యం

ఎ. పిలాతు - మత్త 27:18, 23-24 ; మార్కు 15:14 ; లూకా 23:4, 14-15, 22 ; యోహాను 18:38 ; 19:4-6

బి. పిలాతు భార్య - మత్త 27:19

సి. సిలువపై దొంగ - లూకా 23:41

డి. శతాధిపతి - లూకా 23:37

4. యేసు సొంత సాక్ష్యం

ఎ. యోహాను 8:46 ; 14:30 ; 15:25 ; 18:23.

బి. ఆయన పరిపూర్ణ విధేయత- యోహా 4:34 ; 5:30 ; 6:38 ; 7:18 ; 8:29, 55 ; 15:10 ; 17:4 ; లూకా 22:42 ; హెబ్రి 10:5-7

యేసు క్రీస్తు తనకు తానుగా యిచ్చిన సాక్ష్యం అన్నిటికంటే మిన్నయైనది. మంచి వారు వారి జీవితాలలో చిన్న తప్పిదాలు జరుగకుండా చూసుకుంటారు. మరి చెడ్డవారు వారి జీవితాలలో పెద్ద తప్పులను చేయకుండగా కుదించుకునే ప్రయత్నం చేస్తారు. యేసులోని అంతరంగ పురుషుడు మాత్రం ఆయన ఏ పాపము చేయలేదని సాక్ష్యమిచ్చెను. ఆయన సహితం పాపము చేసాడు అని వాదించే వారి బలహీనతలను చూపిస్తుంది. ఒక వేళ ఆయనే తప్పు చేసినట్లయితే ఆయన తనకు తానుగా చెప్పుకొన్న వాస్తవాన్ని బట్టి ఆయన వెర్రివాడైనా అయి వుండాలి లేదా అబద్దీకుడైనా అయివుండాలి. లేదా ప్రభువు అన్నా అయి వుండాలి. అన్ని సాక్ష్యాలు కూడ యేసు ఏ పాపము లేనివాడుగా సమర్థిస్తున్నాయి, కావున క్రైస్తవులందరు ఆయన ఏ కపటం లేని పరిపూర్ణుడిగా విశ్వసిస్తున్నారు. యిప్పుడు మనం ఏ పాపం లేని వ్యక్తి పాప పరిహారార్థమై మానవుల పాపముల కొరకు త్యాగం చేయు ప్రాముఖ్యతను తెలుసుకుందాము.

# పాపపరిహారము

పాప పరిహారము అను పదం, పాప పరిహారార్థమై యేసు ప్రభువు సిలువ మరణమును తెలియచేయుటను వివరిస్తుంది. మీరు యింత వరకును యేసు ప్రభువు వారి శ్రమలు, సిలువ మరణం గూర్చి

చదువనట్లయితే, సువార్తలోని కొన్ని అంశాలను చదవాలి (మత్త 27:27-52 ; మార్కు 15:16-39 ; లూకా 23:26-48 ; యోహాను 19:16-37). పాప పరిహారము అనగా ఏమిటో మానవులకు తెలియపర్చుటకు మోషే యుగంలోని వివిధ బలుల ద్వారా పాపక్షమాపణ కొరకైన దేవుని ఏర్పాటును చూడగలము (రోమా 15:4 ; 1 కొరింథి 10:6). ఉదాహరణకు ఐగుప్తీయుల కుటుంబములోని ప్రతి తొలిచూలు మగ సంతానము మరణించినప్పుడు ఇశ్రాయేలీయులు అలా చావకుండునట్లు మచ్చలేని గొర్రెపిల్లను బలి అర్పించాలని దేవుడు అజ్ఞాపించెను. ఆ రక్తాన్ని వారు ద్వారబంధములకు పూయుట ద్వర మరణము నుండి తప్పించబడ్డారు. ఆనాడు జరిగిన సంఘటనను బట్టి ఈనాడు జరుగబోవు నిత్య నాశనము నుండి తప్పించబడుటకు దేవుడు సూచనగా సూచించాడు యేసుక్రీస్తు రక్తమును బట్టి నేడు మనము నిత్య మరణము నుండి తప్పించబడుదుము. మరో విషయాన్ని గమనించినట్లైతే యూదుల పాప పరిహార దినమును పాత నిబంధన యందు చూడగలము. అందుకు వారు రెండు గొర్రె పిల్లలను ఎన్నుకొన్నట్లు చూడగలము. ఒకటి బలి అర్పించి, ఆ రక్తాన్ని దేవాలయం లోపల చల్లేవారు. బలి మేకగా పిలువబడు, రెండవ గొర్రె పిల్ల మీద ప్రధాన యాజకుడు చేతులుంచి, ప్రజల పాపాలను అన్నింటిని ఒప్పుకొని, పాపాలన్నీ ఆ నిష్కలంక గొర్రెపిల్లపై మోపి అరణ్యములోనికి పంపేవాడు. అప్పుడు ప్రజలు తమ పాపాలన్నీ వాయిదా వేయబడ్డాయి అని తలంచేవారు. గొర్రెపిల్ల రక్తం చిందించుట, పావం నుండి కడిగి వేయబడుట అని వారి ఉద్దేశ్యమైయున్నది. మరియు ధర్మశాస్త్ర ప్రకారం ప్రజలు గొర్రెపిల్ల రక్తం చిందించుట ద్వారా తమ పాపములు ధర్మశాస్త్రానుసారంగా

తీసివేయబడెనని తలంచేవారు. "నిజంగా రక్తము చిందించకుండ పాప క్షమాపణ కలగదనియు సామాన్యముగా చెప్పవచ్చును హెబ్రి 9:22. క్రీస్తు మన పాప పరిహారార్థమై బలి అర్పించబడ్డాడు, మన పాపాలను ఆయన మీద వేసుకొని మన పాపాలను తీసివేశాడు. ఈ విధంగా ఆయన మన కొరకు బలి దానమయ్యాడు. మనము పాపముల విషయమై చనిపోయి, నీతి విషయమై జీవించునట్లు ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రాను మీద మోసికొనెను. ఆయన పొందిన గాయములచేత మీరు స్వస్థతనొందితిరి (1 పేతురు 2:24).

పాత నిబంధనానుసారముగా జంతువులనే బలులుగా అర్పించాలి. అయితే అవి ఏ మాత్రమును మానవ పాపములను తీసివేయలేవు. దేవుడు తన అద్వితీయ కుమారుని లోకములోనికి పంపడానికి సిద్ధపడు సమయమున, ఇవి తాత్కాలికముగా అనుమతించబడినవి (గలతి 3:23-25 ; 4:4). అవి దేవునికి విధేయులగుటకును, ఆయన వాగ్ధానములయందు నమ్మకముంచుటకుగాను రూపించబడినవి. పాప పరిహారార్థమై ఒకరి కొరకు యింకొకరు బలి అర్పించడం అనే విషయాన్ని స్పష్టంగా తెలియపర్చడానికి ఈ తాత్కాలిక బలులు ఉద్దేశింపబడినవి. హెబ్రీయులకు వ్రాస్తు రచయిత ఇలా అంటున్నాడు. ఏలయనగా ఎడ్ల యొక్కయు, మేకల యొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము. అయితే యేసు సిలువలో కార్చిన నిష్కలంకమైన రక్తము మన పాపాలను తీసివేస్తుంది. బాప్తిస్మమిచ్చు యోహాను యేసు ప్రభువుని చూచినపుడు ఇదిగో లోక పాపములను మోసికొనిపోవు దేవుని గొర్రెపిల్ల అని చెప్పెను (యోహా 1:29). లోక పాపములను మోసి కొనిపోవుటకు,

జంతు బలులకు ప్రతిగా యేసు తనకు తానుగా బలి అర్పించుకున్నాడు. అయితే ఆయన యుగముల సమాప్తి యందు తన్ను తానే బలిగా అర్పించుకొనుట వలన పాపనివారణ చేయుటకై యొక్క సారే ప్రత్యక్షపర్చ బడెను (హెబ్రీ 9:26).

పాత నిబంధనలో పాప పరిహారమును గూర్చి (యెషయా 52:13-53:12) సహజంగా శ్రమనొందిన దేవుని సేవకునిగా ఈ వచన భాగాలను గుర్తిస్తాం. నూతన నిబంధనలో ఈ యొక్క వచనాలు యేసునకు వర్తిస్తాయి (అ.కా. 8:32-35). యెషయా 53వ అధ్యాయంలో చెప్పబడిన ఏ పాపము యెరుగని ఆ దేవుని సేవకుడే ఈ యేసు క్రీస్తు (యెషయా 53:7, 9). అవి యేసు పొందిన శ్రమలను చూపిస్తున్నాయి (యెషయ 53:5, 8, 12) ఇవి దేవుని సంకల్పానుసారముగా కలిగినవే కాని అనుకోకుండా జరిగిన సంగతులు కావు. (యెష 53:5, 7, 9) (యెషయా 53:6, 10, అకా. 2:3, 1 పేతురు 1:20). యేసు క్రీస్తు ఒకరికి మూల్యం చెల్లించునట్లుగా ఈ దేవుని దాసుడు కూడా మూల్యం చెల్లించాడు (యెషయా 53:4-6, 12 ; 2 కొరి 5:21). చివరిగా యేసు క్రీస్తు శ్రమ ఎలా విజయవంతమైందో, ఈ దేవుని దాసుని శ్రమ కూడ విజయవంతమైంది (యెష 53:11-12 ; రోమా 8:3, 7, ; 1 కొరి 15:54-57). క్రీస్తు మరణం ద్వారా మనము పాప మరణము మరియు అపవాదిపై విజయం పొందాము (హెబ్రి 2:14 ; కొలస్సి 2:14-15).

వాక్యములో తన మరణమును గూర్చి ముందుగానే ఇలా చెప్పియున్నాడు "ఇది నా రక్తము అనగా పాప క్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన, రక్తము" మత్త 26 : 28

పౌలు యిలా అంటున్నాడు, యేసు యొక్క మరణం "క్రీస్తు యేసు రక్తము నందలి విశ్వాసము ద్వారా అయనను కరుణాధారముగా బయలు పరచెను" (రోమా 3:25). పేతురు క్రైస్తవులకు యిలా చెప్తున్నాడు మీరు పాపముల నుండి విమోచించ బడ్డారు. "అమూల్యమైన రక్తము చేత, విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా" (1 పేతురు 1:19). యేసు రక్తం ద్వారా మాత్రమే విమోచన జరిగింది. "నీవు వధింపబడినవాడవై, నీ రక్తమిచ్చి, ప్రతి వంశములోను, ఆయా భాషలు మాట్లాడు వారిలోను, ప్రతి ప్రజలలోను, జనములలోను దేవుని కొరకు మనష్యులను కొని అయనకు ఒక రాజ్యముగాను, యాజకులుగాను చేసితివి" (ప్రక 5:9 ; ఎఫె. 1:7 ; 5:25 ; మార్కు 10:45 ; అ.కా. 20:28; 1 కొరి 6:19-20 ; 1 యోహాను 1:7). ఇది క్రీస్తు రక్తం ద్వారా సాధ్యమైంది.

యేసు ప్రభువు వారి సిలువ మరణం సమస్త మానవులందరి కొరకైయున్నది. కాని కొంత మంది దేవునిచే ప్రత్యేకింపబడిన వారికి మాత్రమే అని విరుద్ధంగా బోధిస్తున్నారు. వారు, పాప పరిహారం పరిమితమని చెప్తుంటారు. కాని పరిశుద్ధ గ్రంథం, యేసు ప్రభువు లోకులందరికొరకు సిలువ మరణం పొందాడు అని తెలియజేస్తుంది. (యోహాను 1:29 ; 3:16-17 ; 4:42 ; కొరి 5:19 ; 1 యోహాను 2:2 ; 4:14) అయన అందరి కొరకు మరణించాడు (2 కొరింథి 5:14 ; హెబ్రీ 2:9 ; తీతు 2:11) పాపుల కొరకు (1 తిమో 1:15, రోమా 5:6-8) రక్షింపబడి దారి తొలగిన వారికి సహితము (2 పేతురు 2:1). అయన మరణము వర్తింస్తుంది. యేసు ప్రభువు అందరి కొరకు చనిపోయినప్పటికిని మనుష్యులందరు రక్షింపబడలేదు (2 పేతురు 3:9

; 1 తిమో 2:4). పాప పరిహారము అందరి కొరకైనది అయితే యేసు ప్రభువును విశ్వసించి ఆయన ఆజ్ఞలకు లోబడే కొద్ది మంది మాత్రమే రక్షింపబడతారు (1 తిమో 4:10).

యేసు తనను తాను అర్పించుకోవడం ద్వారా మన పాపాలకు పరిహారం చెల్లించగలిగాడు, ఆయన యందు ఏ పాపం లేదు. ఆయన పరిపూర్ణుడు, ఆయన ఏ కల్మషం లేని వాడు, ఆయన శ్రమ పడటానికి ఏ కారణం లేదు. మరణమునకు పాత్రుడు కానప్పటికీ, మన పాపాలను భుజాన మోసాడు. మన స్థానంలో ఆయన మరణించాడు, మనల్ని దేవుని సహవాసంలో నడిపించడానికి మనలను పునరుద్ధరించాడు, పాపం వలన దేవునికి మనకు మధ్య ఏర్పడిన అగాదాన్ని రూపుమాపాడు (యెషయా 59:1-2). పేతురు యిలా వివరిస్తున్నాడు" ఏలయనగా మనలను దేవుని యొద్దకు తెచ్చుటకు, అనీతిమంతుల కొరకు నీతిమంతుడైన క్రీస్తు శరీర విషయంలో చంపబడియు ఆత్మ విషయంలో బ్రతికింపబడి, పాపముల విషయంలో ఒక్క సారి శ్రమపడెను" (1 పేతురు 3:18) పౌలు పాప పరిహారము గూర్చి ఇలా వివరించాడు.

"ఏల యనగా మనమింక బలహీనులమై యుండగా,
క్రీస్తు యుక్త కాలమున భక్తిహీనుల కొరకు చనిపోయెను
నీతిమంతుని కొరకు సహితము ఒకడు చనిపోవుట అరుదు.
మంచి వాని కొరకు ఎవడైన ఒక వేళ చనిపోవ
తెగించవచ్చును! అయితే దేవుడు మన యెడల తన ప్రేమను
వెల్లడి పరుచుచున్నాడు. ఎట్లనగా మనమింకను పాపులమై
యుండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెను. కాబట్టి

ఆయన రక్తము వలన ఇప్పుడు నీతిమంతులముగా తీర్చబడి మరింత నిశ్చయముగా ఆయన ద్వారా ఉగ్రత నుండి రక్షింపబడుదుము" (రోమా 5:6-10).

మానవాళి రక్షణ కొరకు యేసు క్రీస్తు ఒక్కడే అధారమయ్యియున్నాడు. "ఈ నామముననే రక్షణ పొందవలెను గాని, అకాశము క్రింద మనుష్యులలో ఇవ్వబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము" అనెను (అ.కా. 4:12 ; యోహాను 14:6). ఆయన ద్వారానే కాక మరి ఏ విధంగా ఎవరును తండ్రి యొద్దకు చేరలేరు.

పాపం వలన వచ్చు జీతం మరణం (రోమా 6:23). అలాగని దేవుడు, అమాయకులైన ప్రజల ప్రాణాలను కోరుకోలేదు. "తమకు జన్మించిన పసికందును బలియివ్వమని దేవుడు కోరుకొనలేదు". అందుకు గాను దేవుని కుమారుడు కన్యక యందు నరావతారమెత్తాడు. దేవుడు తనకు తానుగా పాపములేని పరిపూర్ణ జీవితాన్ని కుమారుని రూపేణ చూపించాడు. మన పాపాల కొరకు దేవుడు తనకు తానుగా ఆయనే బలిని సమకూర్చాడు. యేసు క్రీస్తు సిలువ మరణం ద్వార దేవుని ప్రేమంటే ఏమిటో చూపించుట జరిగింది (యోహాను 3:16, రోమా 5:8, ఎఫెసి 5:25). అందువలననే క్రైస్తవులు, క్రీస్తు సిలువ మరణంతో కూడిన బోధకు ప్రాముఖ్యతను యిస్తారు (1 కొరింథి 1:23 ; 2:2 ; 15:1-4 ; గలతి 6:14). క్రైస్తవులమైన మనకు ఆయన అద్వితీయ కుమారున్ని బహుమానంగా యిచ్చినందుకు మనం కృతజ్ఞులం, మనం దేవుని ప్రేమను రుచి చూచి యున్నాము మనము నీతి జీవితం జీవించాలని ప్రేరేపింపబడ్డాం (మార్కు 8:34-37 ; 1 యోహాను 4:19; 2 కొరి

5:14 ; యోహాను 12:32 ;15:13 ; పిలిప్పి 3:10 ; 1 పేతురు 2:21 ; ఫిలిప్పి 2:5-8 ; హెబ్రీ 12:1-3). క్రైస్తవులంతా మనం ప్రత్యేకులం అని పొంగి పోకూడదు, అతిశయించకూడదు. యేసు క్రీస్తు సిలువ యందు మాత్రమే అతిశయించవలయును (గలతి 6:14, 2 కొరిం 4:5).

# క్రీస్తు పునరుత్థానము

యేసు సిలువ మీద మరణించిన తర్వాత, రాతిలో తొలిపించిన కొత్త సమాధిలో ఆయన దేహమును వుంచిరి. సమాధి సైనికులచే భద్రము చేయబడినప్పటికిని మొదటి దినమైన ఆదివారము ప్రాతఃకాలమున యేసు ప్రభువు సమాధిని గెలిచి లేచాడు (మత్త 28:1-15 ; మార్కు 16:1-18 ; లూకా 24:1-49). యోహా 20:29 ; గలతి 1:1, ఎఫెసి 1:20) యేసు క్రీస్తు పునరుత్థానము గూర్చి అస్పష్టతకు లోను అయ్యి దేహాంతరం చెందిన ఆత్మలకు, పునఃర్జన్మకు యేసు పునరుత్థానాన్నీ ముడి పెట్టవల్సిన అవసరం లేదు. మనం వివిధ రకాలుగా జీవించే విధంగా మనకు ఎట్టి పునఃర్జన్మలు లేవు (హెబ్రీ 9:27) తర్వాత మేలు చేసినవారు జీవ పునరుత్థానమునకును కీడు చేసిన వారు తీర్పు పునరుత్థానమునకు వచ్చెదరు (యోహాను 5:29).

యేసు క్రీస్తు పునరుత్థానుడైనాడు అని క్రైస్తవులు విశ్వాసించడానికి ఎన్నో కారణాలు వున్నాయి. ఆయనను వుంచిన సమాధి ఖాళీగా యున్నది. ఆయన దేహము దొంగిలింపబడలేదు (అకా. 2:29, మత్త 28:13) మరియు యేసు సజీవముగా లేపబడినాడని చెప్పడానికి చాలా మంది సాక్ష్యులు వున్నారు (అ.కా. 2:32 ; యోహా 20:27-28; 1 కొరి

15:4-7). ప్రజల జీవనంలో చెప్పుకోదగ్గ మార్పు వచ్చింది. అంటే పునరుత్థానాన్ని వారికి సక్రమంగా వివరించడమే, క్రీస్తు పునరుత్థానం వలననే చాలమంది విశ్వాసులైనారు, మరి కొంత మంది బోధించడానికి ధైర్య పర్చబడ్డారు (యోహాను 7:5, అ.కా. 1:14, 4:13-21, 5:42) తార్సువాడైన సౌలు అనే వ్యక్తి మార్పు చెందుట, క్రీస్తు పునరుత్థానం యొక్క ప్రాముఖ్యతను తెలియచేస్తుంది. తర్వాత ఈయనను అపోస్థులుడైన పౌలుగా పిలువడం జరిగింది (1 కొరి 15:8-10 ; అ.కా. 9:1-22 ; 22:1-16).

యేసు పునరుత్థానం అనే సత్యానికి మనం విశ్వాసంతో స్పందించాల్సిన వారమైయున్నాము (యోహాను 20:27 ; రోమా 10:9-10). మనం ప్రభువు యొక్క మరణ సమాధి పునరుత్థానమును అనుసరించుటకు బాప్తిస్మము పొందవల్సినవారమై యున్నాము (రోమా 6:1-6 ; కొల 2:12 ; 1 పేతురు 3:21). పునరుత్థాన ఫలితముగా మనం అయనను అరాధించాలి. ఎందుకనగా పునరుత్థానము అయనను ప్రభువుగా ఋజువుచేసినది. (మత్త 28:9 ; 17 రోమా 1:4 ; యోహా 20:28). ఆయన పునరుత్థానం నిరీక్షణను కలుగుచేస్తుంది కనుక మనం ఆనందించాలి (మత్త 28:8, యోహాను 20:20 ; రోమా 6:9). మనం కూడ అంత్య కాలంలో మృతుల నుండి పునరుత్థానము అవుతామని, క్రీస్తు పునరుత్థానం ఋజువుచేస్తుంది (రోమా 8:29 ; 14:9 ; 1 కొరింథి 15:20, 23, 51-54 ; ఎఫెస్సి 2:6 ; కొలస్సి 1:18 ; 2 తిమో 1:10 ; ప్రక 1:5 17-18) పునరుత్థానము లేకుండ మనకు నిరీక్షణ లేదు కనుక అయన నామములో చేసిన ప్రతి క్రియ వ్యర్థమవుతుంది (1 కొరింథి

15:14-19). యేసు క్రీస్తు మరణం, మరియు పునరుత్థానము ద్వారా, దేవుడు మనకు రక్షణ కల్పించినాడు (రోమా 4:25 ; 1 పేతురు 3:21). మనం "క్రీస్తు పునరుత్థానమును ఎరిగినట్లయితే" మేలు పొందిన వారమై మరణం నుండి పునరుత్థానము మరియు పరలోక గృహాన్ని పొందగలుగుతాం (ఫిలి 3:10 ; యోహాను 14:19 ; రోమా 8:11 ; 1 కొరింథి 6:14, 2 కొరింథి 4:14, 1 థెస్స 4:14 ; 1 పేతురు 1:3).

ఆదిమ సంఘము సిలువ మరణం గూర్చి ఎలా భోదించిందో అలాగునే పునరుత్థానము గూర్చి కూడ బోధించింది (అ.కా. 2:24, 31 ; 4:2 ; 5:30 ; 13:30-33, 37 ; 26:22-23). యేసు సమాధి నుండి పునరుత్థానుడైనాడని బోధించుట సంఘము యొక్క ప్రచారంలో అంతరార్థమైయున్నది (లూకా 24:8 అ.కా. 1:8 ; 2:32 ; 3:15 ; 4:33 ; 5:32 ; 10:39-41 ; 13:47 ; 1 కొరింథి 11:26). పునరుత్థానము జరిగిన తరువాత యేసు క్రీస్తు పరలోకమునకు ఆరోహనమైనట్లుగా చూస్తాం (లూకా 24:50-53 ; అ.కా. 1:6-11). ఆరోహణం అనగా పునరుత్థానము తర్వాత జరిగిన యేసు క్రీస్తు ప్రత్యక్షతలకు సమాప్తం. మరియు ఇది పరలోకమందున్న తండ్రియైన దేవుడు క్రీస్తును హెచ్చించే సందర్భమైయున్నది (అ.కా. 2:32-36 ; 7:56 ; కొలస్సి 3:1-2 ; హెబ్రి 1:3, 8:1). యేసు సిలువ మరణమును గూర్చి మాట్లాడిన తర్వాత పౌలు ఈ విధంగా తెలియచేస్తున్నాడు.

"అందుచేతను పరలోకముందున్న వారిలోగాని,
భూమి మీద వున్న వారిలో గాని భూమి క్రింద ఉన్న వారిలో
గాని, ప్రతివాని మోకాలును యేసు నామమున

> వంగునట్లును, ప్రతి వాని నాలుకయు తండ్రియైన దేవుని స్తుతించునట్లుగాను ఆయనను అధికంగా హెచ్చించి, ప్రతి నామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను (ఫిలి 2:9-12).

ఆయన పరిపూర్ణమైన జీవితాన్ని గడిపాడు కనుక తనకు తానుగా బలి అర్పించుకున్నాడు. కాబట్టి దేవుడు క్రీస్తును సమాధి నుండి లేపినాడు. పరలోకమందును, భూమి మీదను సర్వాధికారము యిచ్చియున్నాడు (మత్త 28:18). అలాగుననే క్రీస్తును సంఘమునకు శిరస్సుగా నియమించి యున్నాడు (ఎఫెస్సి 1:20-23 ; కొల 1:16-18 ; అకా. 4:11 ; 1 పేతురు 2:7 ; మార్కు 12:10). "దేవుడాయనను అధిపతిగాను రక్షకుని గాను తన దక్షిణహస్త బలం చేత హెచ్చించి యున్నాడు" (అకా. 5:31). ఈ విధంగా క్రీస్తు యింకా జీవించి ఆయన సర్వాధికారియై పరలోకములో మన తరపున మధ్యవర్తియై ఉన్నాడు. (రోమా 8:34 ; హెబ్రి 1:3 ; 7:25 ; 8:11, 34 ; 1 యోహాను 2:1). ఆయన రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువు (లూకా 1:32-33 ; ప్ర.క 17:14 ; 19:16). దేవుని కుడిపార్శ్వమున ఆసీనుడైయున్న క్రీస్తు యొక్క ఉన్నత స్థితిని గమనించినపుడు, మనం దేవునికి విధేయతను చూపవల్సిన వారమైవున్నాము కనుక. మన మనస్సులను భూ సంబంధమైన విషయాల మీద కాక ఆత్మీయ విషయాల మీదకి మరల్చాలి (కొల. 3:1-2).

# కృపచే రక్షణ

మన పాపాల మూలాన మనం మరణ శిక్షకు పాత్రులము కనుక, దేవుని కృపతో గాక మరి ఏ విధముగా రక్షణ పొందలేము. సాధారణముగా కృప అనగా అర్హత లేని వానికి అర్హత కలిగించడం. తప్పి పోయిన కుమారుని కథ ద్వారా ఆ గొప్ప కృపను వర్ణించవచ్చును (లూకా 15:11-32). ఇక్కడ చిన్న కుమారుడు ఆస్థిలో తనకు వచ్చు భాగమును తీసుకొని ఇల్లు వదిలి వెళ్ళెను. ఆయన పాప జీవితంలో గడిపి ఆస్థినంతటిని వ్యర్ధము చేసెను. అతను ఆస్థి అంతటిని పొగొట్టుకొని, ఆకలి గొన్నప్పుడు తిరిగి యింటికి వెళ్ళి తన తండ్రి దగ్గర కూలి వానిగా పనిచేయుటకు నిశ్చయించుకొనెను. మళ్ళీ తన తండ్రిచే కుమారుడిగా పిలువబడుటకు అనర్హుడను కొనెను. కాని తండ్రి ఆయనను చేర్చుకొన్నాడు. మళ్లీ తన కుమారునిగా అంగీకరించాడు. మనలను మనం రక్షించుకొనుటకు మనము పాప పరిహారం చెల్లించలేము. మనము ఋణస్తులముగా వున్నామని దేవున్ని కూడా ఆ స్థితిలో చూడలేం మనం దేవుని కొరకు పనిచేయగలం, మంచి క్రియలు చేయగలం, మనము ఇంతకు ముందే మంచి చేయవల్సిన వారమై యున్నాము. కావున ఇందులో చెప్పుకొనునంతగా యోగ్యత ఏమియు లేదు. మనం మంచి వారమైనప్పటికి యేసు ఉపమానాలలో ఒక దాసుని పోలియున్నాం. "మేము నిష్ప్రయోజకులమైన దాసులము, మేము చేయవల్సినదే చేసి యున్నామని చెప్పబడెను" (లూకా 17:10). బైబిల్ చెప్పింది ఇదే, మనం మంచి క్రియల చేత రక్షింపబడలేము (గలతి 2:16). రక్షణ

మన క్రియల చేతనే వస్తుంది అని అనుకుంటే అలాగునే ప్రసాధించబడుతుంది కాని అది ఎట్టి పరిస్థితులలోను కృపావరం అనబడదు (రోమా 4:1-6). పౌలు చెప్పినట్లు అది కృపచేతనైన యెడల ఇకను క్రియల మూలమైనది కాదు. కానియెడల కృప ఇకను కృప కాకపోవును (రోమా 11:5-6 ; 2 తిమోతి 1:9).

"రక్షింపబడుటకు" మనం దీనులం కావాలి. ఒక వేళ మనకు మనంగా రక్షించుకొన్నట్లయితే అప్పుడు దీనుడుగా ఉండలేవు సరికదా గర్వించవలసి వస్తుంది. ఆ విధంగా మనలను గూర్చి మనమే గొప్పలు చెప్పుకొనవలసి వస్తుంది. కనుకనే మనము కృపచేత రక్షింపబడుచున్నాము. అందువల్ల మనం అతిశయించ వలసిన అవసరం లేదు (రోమా 3:27 ; ఎఫెస్సి 2:8-9). మానవ సామర్థ్యాన్ని మానవ విజయాలలో అతిశయం పొందడానికి పౌలు చక్కని ఉదాహరణ అయివున్నాడు (2 కొరింథి 11:1-12, 13). కాని పౌలు యిలా చెప్పాడు "అయినను నేనేమైయున్నానో అది దేవుని కృప వలనే అయివున్నాను" (1 కొరింథి 15:10). పౌలు దేని యందు అతిశయించాడు? ఆయన క్రీస్తు ప్రేమ యందు అతిశయించుచున్నాడు. అయితే మన ప్రభువైన యేసు క్రీస్తు సిలువ యందు తప్ప మరి దేనియందును అతిశయించుట నాకు దూరమవును గాక" (గలతి 6:14). "అతిశయించువాడు ప్రభువునందే అతిశయించవలెను" (1 కొరింథి 1:31 ; 2 కొరింథి 10:17).

రక్షణ కృప చేతనే దొరుకుతుంది అందుకది దేవుని వరమైయున్నది. పౌలు యిలా చెపుతున్నారు, "కాబట్టి నమ్మువారు ఆయన కృప చేతనే,

క్రీస్తు యేసునందు విమోచన ద్వారా ఉచితముగా నీతి మంతులని తీర్చబడుతున్నారు" (రోమా 3:24). ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసునందు నిత్య జీవము (రోమా 6:23 ; 2 కొరింథి 9:14-15, ప్రక 22:17). రక్షణ ఉచితవరం అయివున్నది. యిలాగని రక్షణ పొందడానికి మనం ఏమి చేయవల్సిన అవసరము లేదని దీని అర్ధమా? ఇది నిజము కాదు, మీరు రక్షింపబడటానికి ఇంకా ఏమి చేయాలో మున్ముందు ఈ పుస్తకంలో సవివరముగా తెలియచేస్తాను. కాని ఇప్పుడు మాత్రం రక్షణ అనేది దేవుని కృపావరమైనప్పటికి ఇంక ఏమి చేయాలో అనే దానిని గూర్చి తెలుసుకుందాము.

రక్షణ అనేది దేవుని వరం అయినప్పటికి, అది మనం పొందడం, మన జీవితాలలో కొనసాగించు కోవడం తప్పని సరియై యున్నది. మనం కృపచే రక్షింపబడతాం, కాని విశ్వసించడం ద్వారా దానిని పొందగలము (ఎఫెస్సి 2:8). దేవుని యందు విధేయత కల్గి మారు మనస్సు పొందుట మూలన మనకు రక్షణ కల్గుతుంది అని మనం చదువుతాం. నిజంగా మనలను ఏది రక్షిస్తుంది? విశ్వాసమా? మన విధేయతా? దేవుని కృపా? వ్యతిరేక భావముతో గల ఒక చిన్న కథ మనకు వివరణ ఇస్తుంది? కిటికీ గల ఒక గదిలో నీవు ఇద్దరి మిత్రులతో కల్సివున్నావని ఊహించుకో. ఆ ఇద్దరి మిత్రులను ఈ గదిలో వెలుగు ఎక్కడిది అని ప్రశ్నించావు. కిటికి వుంది కాబట్టి వెలుగు వచ్చినది అని ఒక మిత్రుడు జవాబు ఇస్తే, మరియొకడు, సూర్యకాంతి వల్ల గదిలో వెలుగు వుంది అని అంటాడు. ఎవరిది వాస్తవం? వారిరువురు నిజమే చెప్పారు. వెలుగు రావడానికి

కారణం సూర్యుడు, కాని ఆ సూర్య కాంతి గదిలోనికి ప్రవేశించాలి అంటే కిటికి యొక్క అవతసరత ఉన్నది. వెలుగునకు మూలం సూర్యుడైతే, ఆ వెలుగు ప్రవేశించడానికి కిటికి "ఆధారం".

రక్షణ విషయం కూడ అంతే, వెలుగునకు సూర్యుడు ఎలా మూలమైనాడో మనలను నిజంగా రక్షించేది దేవుడు, క్రీస్తు, పరిశుద్ధాత్ముడు యేసు రక్తము మరియు దేవుని కృప. అయితే దేవుడు మాత్రం రక్షణ విషయమై ఎవరిని నిర్బంధించదు. ఏ కృప చేత మన జీవితాలను దేవుడు రక్షింప చేస్తాడో అందుకు అవసరమయ్యే వాటిని మనం సమకూర్చాలి. కిటికిగా పిలువబడే దేవుని యొక్క రక్షణను మన ఆత్మలకు దగ్గరగా చేసేడి మూలాధారం ఏమైయున్నది, అదే విశ్వాసమైవున్నది (ఎఫెస్సి 2:8 ; రోమా 5:1-2). అది ఏమనగా మారు మనస్సు విధేయత మరియు బాప్తిస్మము వీటిని గూర్చి క్లుప్తంగా మున్ముందు చదువుతాము. బాప్తిస్మము పొందినంత మాత్రాన మనకు ఏమి లభించదు. కాని విశ్వాసము "నందు" మాత్రమే మనము రక్షింపబడుతాము. పౌలు వ్రాసాడు "మనము నీతినసుసరించి చేసిన క్రియల మూలముగా కాక, తన కనికరము చొప్పుననే పునర్జన్మ సంబంధమైన స్నానము ద్వారాను పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగచేయుట ద్వారాను మనలను రక్షించెను (తీతు 3:5 అ.కా. 2:38 ; 22:16, 1 పేతురు 3:21).

కృపచేత రక్షింపబడడమంటే మనవంతుగా మంచి మరియు పరిశుద్ధ జీవితం జీవించకూడదని కాదు. దేవుని కృపను నిర్లక్ష్యము చేయరాదు. మన ఇష్టానుసారముగా తప్పిదము చేస్తే దేవుని కృపే అన్నింటిని తుడిచి వేస్తుంది అనుకుంటే పొరపాటే (రోమా 6:1, 2, 2

పేతురు 2:17-22 ; యూదా 4). బోధ సంబంధమైన పౌలు మాటలను బట్టి విశ్వాస కృపలను గూర్చిన ప్రాముఖ్యత మనకర్థమగుచున్నది. మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు. ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే ! అది క్రియల వలన కలిగినది కాదు దేవుని వరమే (ఎఫెస్సి 2:8-9)

# విశ్వాసము

మనము "విశ్వాసము" చేతనే రక్షింపబడియున్నాము (ఎఫెస్సి 2:8 రోమా 1:16). ఈ ముఖ్యమైన భావాన్ని అర్ధం చేసుకొనుట ఎంతో ప్రాముఖ్యం. కాగా నేను ఆయనను అని మీరు విశ్వసించని యెడల మీరు మీ పాపములోనే యుండి చనిపోవుదురని యేసు వారితో చెప్పెను (యోహాను 8:24 ; అ.కా. 15:9). దేవుడు ఉన్నాడు అని మనం నమ్మవలసిన వారమైయున్నాము (హెబ్రి 11:6) యేసు దేవుని కుమారుడు అని మనం నమ్మాలి (1 యోహాను 5:1 ; రోమా 10:9-10). విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవం పొందునట్లు ఆయనను అనుగ్రహించెను (యోహాను 3:16, 18, 36 ; 6:35 ; 11:26 ; 20:30-31 ; అ.కా. 10:43, 16:31). విశ్వాసముద్వారానే మనం నీతిమంతులముగా తీర్చబడుతాము (రోమా 3:24, 28 ; 5:1 ; గలతి 2:16 ; 3:24). రక్షణ పొందుటకు విశ్వాసము ఎంతో ప్రాధాన్యతను సంతరించుకొనినది. అసలు విశ్వాసమంటే ఏమిటి?

విశ్వాసము కాని, నమ్మకం కాని జ్ఞానం సంపాదించుటతో ప్రారంభం అవుతుంది. నిస్సంశమైన సత్యాలను ఒకడు మనఃపూర్వకంగా అంగీకరించిన యెడల విశ్వాసం కల్గును. పౌలు యిలా అడుగుతున్నాడు.

**వారు విశ్వసించని వానికి ఎట్లు ప్రార్థన చేయుదురు? వినని వానిని ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించువాడు లేకుండా వారెట్లు విందురు? ప్రకటించువారు పంపబడని యెడల ఎట్లు ప్రకటించుదురు? ఇందు విషయమై ఉత్తమమైన వాటిని గూర్చిన సువార్త ప్రకటించువారి పాదములెంతో సుందరమైనవి అని వ్రాయబడియున్నది. అయినను అందరు సువార్తకు లోబడలేదు. ప్రభువా, మేము తెలియచేసిన సమాచారమెవడు నమ్మెను, అని యెషయా చెప్పుచున్నాడు గదా ? కాగ వినుట వలన విశ్వాసము కలుగును, వినుట క్రీస్తును గూర్చిన మాట వలన కలుగును (రోమా 10:14-17).**

దేవుని గూర్చియు మరియు యేసును గూర్చి వినుట వలన, సత్యమును అంగీకరించుట వలన విశ్వాసము కల్గును. రక్షణ ఏర్పడు విశ్వాసము వీటన్నిటికన్నా మెరుగైనది. ఇవి ఆరంభం మాత్రమే. ఉదాహరణకు, ఒక స్త్రీని నేను వైద్యురాలు అని నమ్మియుండవచ్చు. ఆమె సరియైన తర్ఫీదు పొందినది, నా యొక్క జబ్బును సరియైన రీతిలో నిర్ధారించునని, ఆమె వ్రాసి యిచ్చిన మందులు నా జబ్బును నయం చేస్తాయని నమ్మాను. ఆ వైద్యురాలు చెప్పినట్లుగా మందులు వాడటం పై అప నమ్మకం కల్గివుంటె పైన చెప్పిన నమ్మకం అంత వ్యర్థం. అలాగుననే దేవుడు ఉన్నాడు అని నమ్మటమే విశ్వాసము. కాని దేవుని యందు విశ్వాసముంచి విధేయత చూపనట్లయితే అసలు అది విశ్వాసము అనబడదు. యాకోబు యిలా చెప్పెను "దయ్యములును నమ్మి వణుకుచున్నవి" (యాకోబు 2:19) దేవుడు ఉన్నాడని దయ్యములు కూడ నమ్ముచున్నవి, దేవుని శక్తిని చూచి

భయపడి వణికాయి, కాని అవి విధేయత చూపలేదు. కావున వాటికి రక్షణ లేదు.

రక్షణ ఏర్పరచు విశ్వాసము, నమ్మకముతో కూడియున్నది. విశ్వాసము అనగా నీవు నమ్మిన దానిని శ్రద్ధతో ఆచరణలో పెట్టుటయే, బైబిలు విశ్వాస వీరుల మాదిరులను గమనించుము (హెబ్రీ 11:1-38). మన విశ్వాసము కేవలం మనసుకు అంగీకారం అయ్యి వుండి క్రియలు లేనట్లయితే అది మృతమైనదగును (యాకోబు 2:14-26). మనము విశ్వాసము చేత కార్య సాధకులం కావాలి (గలతి 5:6). నీవు యేసు క్రీస్తును దేవుని కుమారుడని నమ్ముచున్నాను. అని ఒక చిన్న పుస్తకం మీద సంతకం చేస్తే చాలు నీవు క్రైస్తవుడిగా మారినట్లే నని కొంత మంది దుష్ప్రచారం చేస్తుంటారు. కాని యేసు క్రీస్తును నమ్మడం, ఆయన యందు విశ్వాస ముంచడం వీటన్నింటికంటె ఎంతో ప్రాముఖ్యమైనది. అనగా నీ జీవిత సంబంధాలను ప్రాముఖ్యతలను మరియు గమ్యాలను మార్చుకోవడము. యిలా అయినట్లయితే, నీ ఉగ్రతను, నీ ప్రాధాన్యతలను, జీవన విధానాన్ని మార్చుకుంటున్నావు అని అర్థం. నీవు ప్రతి రోజు యేసును అనుకరించి ఆయన యందు విధేయత కల్గియుండి జీవించవలెను. "కుమారుని యందు విధేయుడు కానివాడు జీవము చూడడు గాని దేవుని ఉగ్రత వాని మీది నిలిచి యుండును" (యోహాను 3:36).

# మారుమనస్సు

యేసు దేవుని రాజ్యమును గూర్చి చేసిన బోధయందు మారు మనస్సు అనునది ముఖ్యాంశమైయున్నది (మత్త 3:2 ; 4:17 ; మార్కు 1:15 ; 6:12). ఆదిమ సంఘమునందు కూడ తరుచు మారుమనస్సును గూర్చి బోధించేవారు (అ.కా. 2:38 ; 3:19 ; 26:20). యేసు పరలోక ఆరోహణమునకు పూర్వము యిలా చెప్పాడు "యెరూషములేము మొదలుకొని సమస్త జనములలో ఆయన పేరిట మారుమనస్సు, పాప క్షమాపణయు ప్రకటింపబడుననియు వ్రాయబడియున్నది" (లూకా 24:47). పాపము అనునది అందరి సమస్య, అలాగుననే మారుమనస్సు కూడ అందరికి అవసరమైయున్నది. అందరును మారు మనస్సు పొందవలెనని దేవుడు మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు. అందరికి అని పౌలు చెప్పుచున్నాడు (అ.కా. 17:30). మనం రక్షణ పొందుటకు మారు మనస్సు ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకొనినది (అ.కా. 2:38 ; 3:19 ; 11:18). అందుకనే దేవుడు, అందరు మారు మనస్సు పొందాలి అని ఆజ్ఞాపించుచు సహనంతో మనం మారుమనస్సు పొందుటకు ఎన్నో అవకాశాలను కల్పిస్తాడు (2 పేతురు 3:9). ఒక పాపి మారు మనస్సు పొందినట్లయితే పరలోకంలో ఆనందం కలుగుతుంది (లూకా 15:7, 10).

మారు మనస్సు అనగా నేమి? మారు మనస్సు "రిపెంటెన్స్" అను గ్రీకు పదమునకు అర్థమేమనగా "మనస్సు మార్చుకొనుట వెనుకకు మళ్ళుట, మారుట నైతికంగా దేవుని యందు భక్తి గల జీవితాన్ని

నూతనంగా ప్రారంభించుట" మారు మనస్సు దుఃఖంతో కూడుకున్నది. "దైవచిత్తానుసారమైన దుఃఖము రక్షణార్థమైన మారు మనస్సును కలుగచేయును" అని పౌలు చెప్పెను (2 కొరింథి 7:10). ఈ విషయంలో చాల మంది అస్పష్టతకు లోనౌతారు. దుఃఖాలు చాలా రకాలు వున్నాయి. చాలా మంది పాపములో చిక్కామని దుఃఖిస్తారు. మరి కొంత మంది శిక్షింపపడ్డాం అని దుఃఖిస్తారు. మన దుఃఖము కూడ యిటువంటిదే అయినట్లయితే, మనం మారు మనస్సు పొందినట్లే. అనగా దుఃఖించ దగ్గ విధంగా మన అభిప్రాయాలను మార్చుకున్నాం అని దీని అర్థం. మారు మనస్సు అనగా ఇకనుండైనా సరియైన మార్గంలో నడవడానికి సన్నద్ధులమయ్యాము కనుక మనం దుఃఖాన్ని పొందిన వారమై (మత్త 21:28-31) మన జీవన విధానాన్ని మార్చుకుంటాం. మనం బైబిల్ లో చాల మంది మారు మనస్సు పొంది తద్వార కార్యసాధన చేయుటకు ప్రోత్సాహింపబడిన వారిని గమనించుదాము (మత్త 3:8 ; లూకా 3:8 అ.కా. 26:20) మారు మనస్సును గూర్చి వివరించడం సులభం, మారు మనస్సు పొందడం కష్టం మారు మనస్సు అనేది మనలను మనము త్యజించుకొని దేవునికి విధేయునిగా నడుచుకోవడం.

# విధేయత

ఒక పిల్లవాడు తన తండ్రిని ప్రేమిస్తున్నానని చెప్పి అటు తర్వాత తండ్రికి అవిధేయత కలిగి నడుచుచున్నపుడు, నేను ప్రేమిస్తున్నాను అని చెప్పిన అతని మాటలు ఎంత విరుద్ధంగా వుంటాయి? (మత్త 21:28-31). దేవునికి క్రీస్తునకు విధేయత కలిగియుండుట అంటే మన

ఇష్టానుసారము చేయమని కాదు. పూర్తిగా విశ్లేషించిన తర్వాత దేవుని, క్రీస్తును ప్రేమించవలెనన్న, విధేయత ఎంతగానో ప్రాముఖ్యతను కలిగియున్నది. నీవు దేవుని ప్రేమ కలిగియున్నావని తెలుపుటకు విధేయత చూపాలి తప్ప వేరొక మార్గము లేదు. "మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట" (1 యోహాను 5:3 ; 2:5 ; 2 యోహాను 6). యేసు ఇలా చెప్పాడు, "మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలు గైకొందురు". (యోహాను 14:15 ; 15:10) సత్యమునకు విధేయులగుట చేత మనస్సులను పవిత్రపరచుకొందుము (1 పేతురు 1:22). విధేయులుగా ఉన్న వారికి మాత్రమే రక్షణ లభిస్తుంది. (హెబ్రి 5:9 ; అ.కా. 10:34-35). యేసు క్రీస్తు సువార్తకు ఎవరైతే విదేయత చూపలేదో వారికి దేవుడు తీర్పు తీర్చును (2 థెస్స 1:7-9).

ప్రభువుని వెంబడిస్తున్నాను, విశ్వసిస్తున్నాను, అని నోటి మాటలతో చెప్పితే సరిపోదు. యేసు క్రీస్తు ఇలా అన్నాడు. "ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడు కాని పరలోకమందున్న నా తండ్రి చిత్త ప్రకారము చేయువాడే ప్రవేశించును" (మత్త 7:21). దేవుని యందు విధేయత కలిగి యుండుట కష్టతరమని నీవు అనుకున్న యెడల నిరుత్సాహపడకుము. రక్షణ పొందుటకు విధేయత మరీ ప్రాముఖ్యతను సంతరించుకున్నది. కాని ప్రభువును ప్రేమించే యదార్ధ విశ్వాసి చేయలేని అసాధ్యమైన సమస్యేమీ లేదు. యోహాను ఇలా చెప్తున్నాడు, దేవుని ఆజ్ఞలు భారమైనవి కావు" (1 యోహాను 5:3). క్రీస్తు ఈ లోకమునకు వచ్చి సిలువ మరణము పొందిన విధానమును గుర్తెరిగినట్లైతే నీవు ఆయన పట్ల విధేయత కలిగియుంటావు. మరి ఆనందముతో విధేయత కల్గిజీవిస్తావు.

# ఇష్టానుసారము

రక్షణ దేవుని కృప చేత మనకు లభించిన ఉచిత వరం, కాని అది షరతులతో కూడినది. సువార్త బోధింపబడుతుంది. అయితే దానిని ప్రజలు నమ్మాలి. పాపక్షమాపణ ఉచితంగానే దొరుకుతుంది. కాని మనము మారు మనస్సు పొందాలి. దేవుడు దయామయుడే, కాని మనం విధేయులం కావాలి. యేసుక్రీస్తు బలిదానం ద్వారా రక్షణ అనుగ్రహించబడినది. కాని ఎవరైతే దేవుని చిత్తానుసారముగా నడుచుకొంటారో వారి జీవితాలకు మాత్రమే వర్తిస్తుంది. బైబిల్ అంతటిలో ప్రజలకు రెండు మార్గాలను ఎన్నుకునే స్వేచ్ఛ కల్పించడం జరిగింది. అవి ఏమనగా, జీవము మరియు మరణం, (ద్వితియో 30:15 ; 2:40) ఏ మార్గాన్ని అయినా ఎన్నుకోవడానికి స్వేచ్ఛయిచ్చాడు. మనం యేసును వెంబడించవచ్చు లేదా యేసును తిరస్కరించవచ్చు (యోహాను 14:6 ; మత్త 11:28-30). మనము మంచి చేయడానికి దేవుడు ఎన్నో తరుణాలను యిస్తాడు.

వాస్తవ మేమనగా, నమ్మి మారు మనస్సు పొంది విధేయత కల్గియుండు అను ఆజ్ఞను అమలు పర్చడం మన ఇష్టంపై ఆధారపడి ఉంటుంది. మంచి చెడులను జరిగించడానికి దేవుడు ఎవరిని బలవంతం చేయడు గాని పాపజీవితాన్ని రూపుమావడానికి మారు మనస్సు పొందునట్లుగా ప్రేరేపిస్తాడు. మానవులు దేవునికి లోబడడమా లేదా పాపజీవితంతో తిరుగుబాటు చేయుడమా అనేది ఆదిలోనే నిర్ణయించబడినదని, మానవుడు తన స్వంతనిర్ణయాలను చేసుకునే స్వేచ్ఛ

లేదని కొంతమంది తప్పుగా బోధిస్తున్నారు. దేవుడు మన పాపాలకు మనలను బాధ్యులను చేసినట్లయితే. ఖచ్చితంగా మన అవిధేయత వల్లనే అలా జరిగి ఉంటుంది. మంచి చెడులను ఎన్నుకోవడాన్ని బైబిల్ బోధిస్తుంది (యాకోబు 4:17, యోహా 7:17, అ.కా. 13:46) రక్షణకు అవసరమైన విధేయత కల్గిన జీవనం కొరకు దేవుడు పిలిచెను. (థెస్స 2:12 ; 1 తిమోతి 6:12 ; హెబ్రీ 9:15 ; 1 పేతురు 2:9). సువార్త బోధనతో ఈ పిలుపు మిళితమైయున్నది (2 థెస్స 2:14). మన మనస్సును, స్వేచ్ఛను, హృదయాలను మారు మనస్సు ద్వారా దేవుడు పిలిచినప్పుడు జవాబివ్వాలి.

మనం నమ్మి, మారు మనస్సు పొందుతామా లేదా అని దేవుడు ముందుగా నిర్ణయించలేదు, లోకాన్ని సృజించకమునుపే దేవుడు ఎన్నిక విధానాన్ని చేసియున్నాడు. మానవులను పాపాల నుండి రక్షించడానికి ఈ లోకానికి వస్తాడని క్రీస్తును ఎన్నుకొని యున్నాడు (అ.కా. 2:23, 1 పేతురు 1:18-20). దేవుని సంకల్పం గూర్చి కూడ బైబిల్ తెలియచేస్తుంది. కాని దీనిలో నశించబడువారి, మరియు రక్షింపబడు వారి ఎన్నిక విధానం వర్తించదు, కాని సాధరణంగా కొన్ని తరగతులకు చెందిన వ్యక్తులను సంకల్పించడం జరిగింది. క్రీస్తునకు విధేయులుగా వుండువారిని, క్రీస్తును అనుసరించి జీవితాన్ని గడిపేవారు రక్షింపబడు విధంగా సంకల్పించడం జరిగినది. (రోమా 8:28-30 ; ఎఫె 1:4-5, 11 ; 2 థెస్స 2:13 ; 1 పేతురు 1:2, 3).

ఈ తొలి నిర్ణయ సిద్ధాంతాన్ని ఒక బడి పంతులుతో పోల్చి చూద్దాము. పిల్లలకు చదవడానికి, పరీక్ష వ్రాయడానికి

అవకాశమివ్వకుండా, పలాన పిల్లవాడు ఉత్తీర్ణుడౌతాడు. పలాన పిల్లవాడు తప్పుతాడు అని ఆ గురువు నిర్ణయించడం, అసహజంగా ఉంటుంది. కాని ఎవరికైతే 90-100 మార్కులు వచ్చాయో వారికి "ఎ" గ్రేడు, ఎవరికైతే 80-89 మార్కులు వచ్చాయో వారికి "బి" గ్రేడు ఆ గురువు నిర్ణయిస్తే అది సహజంగా వుంటుంది.

ఎవరైతే క్రీస్తును నమ్మి పరిశుద్ధులుగా జీవించి రక్షింపబడుతారో వారికి సరియైన సమయం దేవునిచే ఎన్నుకొనబడినది. ఎవరైతే క్రీస్తును తిరస్కరించి పాపపు జీవితాన్ని గడుపుతారో వారు నశింపబడుతారు. మన ఇష్టానుసారమైన జీవితాన్ని గడుపుటకు ఇష్టానుసారమైన ఎన్నిక విధానాన్ని ప్రసాదించియున్నాడు.

# బాప్తీస్మము

బాప్తిస్మము ద్వారా ఒకడు సంఘములోనికి చేర్చుకొనబడతాడు. కావున బాప్తిస్మమునకు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకొనినది. "బాప్తిస్మము" బాప్టైజ్ అను క్రియ నుండి తీసుకొనబడినది. బాప్తిస్మము అను ప్రక్రియ పూర్తిగా నీళ్ళలో మునుగుట ద్వారా ఆచరించాలి. "బాప్టైజో" అను గ్రీకు పదమునకు ముంచుట, మునుగుట అని అర్థం. గ్రీకు పదాలకు "చిలకరింపు" అనియు "పోయుట" అను అర్థాలు రావు. గ్రీకు పదాలకు అర్థాలు తెలియనప్పటికిని బాప్తిస్మము అనునది నీళ్ళలో ముంచు ప్రక్రియ అని తెలుసుకోవాలి. బాప్తిస్మము అనునది, మారు మనస్సు పొంది, ప్రాచీన స్వభావాన్ని వదిలి ఆయన మరణంలో పాలుపొందుటను సూచిస్తుంది, మనమునూ నీళ్ళలో పాతిపెట్టబడితిమి కనుక, పాపపు జీవితాన్ని వదిలి వేయుట జరిగినది. ముంచబడి నీటి నుండి తిరిగి

లేచినప్పుడు మనం నూతన జీవం పొందుటకు తిరిగి లేపబడితిమి. ఈ సమయం నుండి మనం దేవుని సహవాసమందు, పరిశుద్ధులుగాను క్రీస్తును వెంబడించుటలోను క్రైస్తవులముగా ఉండుట మన బాధ్యత (రోమా 6:3-6 ; కొల 2:12).

మొదటి శతాబ్దంలో బాప్తిస్మము అనునది నీటిలో ముంచుట ద్వారా ఆచరించబడినదని తెలియుచున్నది. ఏలయనగా ప్రజలు సమృద్ధిగా నీరు దొరుకుచోటికి వెళ్ళియుండిరి (యోహాను 3:23 ; మార్కు 1:4-5 అకా. 8:36 ). ఒక వేళ బాప్తిస్మము చిలికరింపుతో చేసే ప్రక్రియ అయ్యి వుంటె ఒకడు తనతో కూడా నీటిని తీసుకెళ్ళేవాడు. అప్పుడు సమృద్ధిగా నీరు దొరుకుచోటికి ఒక వ్యక్తిని తీసుకువెళ్ళవలసిన పనిలేదు కదా. ఈ కొద్ది నీళ్ళ వల్ల ఏమి ప్రయోజనమని కొంత మంది ప్రశ్నించవచ్చు? విషయం ఏమిటనగా నీళ్ళు ఎంత సమృద్ధిగా వున్నదని కాదు. దేవుడు ఆజ్ఞాపించినట్లుగా ముంచబడ్డామా లేదా అనేది ముఖ్య విషయం. నీటిలో మునుగుట వలన మనం పావ జీవితం నుండి మరణం పొందియున్నామనియు, పాతిపెట్టబడినామనియు, మరణం నుండి నూతన జీవములోకి లేపబడినామని దృఢంగా సూచిస్తుంది.

ఎవరు బాప్తీస్మం పొందాలి? నమ్మి మారుమనస్సు పొందిన వారికి మాత్రమే బాప్తిస్మము వర్తిస్తుంది (మార్కు 16:16 ; అ.కా. 2:38). ఎవరైతే క్రీస్తును వెంబడించుటకు క్రైస్తవులుగా మారాలనుకుంటారో వారికి మాత్రమే బాప్తీస్మము వర్తిస్తుంది. ఈ విషయములన్నీ శిశువులకు అర్థంకావు. మానవ సాంప్రదాయాల మూలంగా కొన్ని సంఘాలు శిశువులకు బాప్తిస్మము యిస్తున్నాయి. అయితే యేసు కాని, అపోస్థలులు

కాని ఆ విధంగా అజ్ఞాపించలేదు. శిశువు నందు ఏ పాపము లేదు, మరియు దేవుని ముందు వారు నిష్కపటులు కనుక (మత్త 18:2-4 ; 19:13 ; రోమా 9:11 ; 1 కొరి 14:20 ; ద్వితి 1:39) మరణం పొందిన శిశువులంతా పరలోకానికి వెళతారు. అందుకే వారు బాప్తీస్మము పొందనవసరం లేదు.

కొంతమంది ఎఫెస్సి 2:3 మరియు కీర్తనలు 51:5 శిశువులు (పసికందులు) పుట్టుకతోనే పాపులుగా పుట్టారని, అది వారికి ఆదాము ద్వారా సంక్రమించినదని, ఋజువు చేయదానికి ప్రయత్నించి, వారి పాపాలను తీసివేయుటకు శిశువులు కూడ బాప్తిస్మము పొందవలెనని చెప్తారు. పౌలు ఎఫెస్సి లోని క్రైస్తవులకు వ్రాస్తూ "కడమ వారి వలనె స్వభావ సిద్దముగా దైవోగ్రతకు పాత్రులమై యుంటారని (ఎఫెస్సి 2:3) ఈ మాటలు పిల్లలగూర్చి వ్రాయలేదు (మార్కు 3:17 ; యోహాను 12:36 ; అ.కా. 4:36 ; 1 థెస్స 5:5 ; ఎఫెస్సి 2:2 ; 5:6, 8). ఇది పెద్ద వారిని గూర్చిన ప్రస్తావనే కాని పిల్లలుగా ఉన్నవుడు కాదు. "స్వభావసిద్దంగా" అను మాట "జన్మతా" అని అర్థం కాదు. (గలతీ 2:15 ; రోమా 11:21, 24) అయితే తర్వాత సంక్రమించినటువంటి సహజసిద్దమైన పరిస్థితి అయివున్నది. (1 కొరింథి 11:14 ; రోమా 2:14), ఎఫేస్సియులు పాపము చేసియున్నారు. పాప జీవితం వారికి సర్వసాధారణమైనది. అయితే ఈ జీవితం వారు ఇష్టానుసారముగా ఏర్పరచుకొన్నది మాత్రమే. పుట్టుకతో పాపము చేసిననటువంటి పరిస్థితి వారిది కాదు. అదీకాక కీర్తనలు 51:5 ఏమి తెలియచేస్తుందంటే పాప లోకంలో జన్మించాడు కనుక పాపం చేయదానికి అస్కారం ఉందని వివరిస్తుంది (యెషయ 48:8 ; 1 సమూయేలు 20:30).

పాపక్షమాపణ కొరకు పెద్దవారు బాప్తిస్మము పొందాలి కాని చిన్న పిల్లలకు ఇది అవసరం లేదు. కేవలము బాప్తీస్మము అను ప్రక్రియకు రక్షించే సామర్థ్యం లేదు. పెద్దలు బాప్తిస్మము పొందడానికి ప్రధాన కారణం, వారు పాప క్షమాపణ పొందుట కొరకే. ఒక శిశువునకు ఇది అవసరం లేదు. బాప్తిస్మమునకు రక్షించు సామర్థ్యము లేదు. బాప్తిస్మము అనగా దేవుని విషయమై నిర్మలమైన మనస్సాక్షినిచ్చు ప్రత్యుత్తరమే (1 పేతురు 3:21). ఏమి జరుగుతున్నదో తెలియని శిశువునకు బాప్తిస్మము ఇచ్చుట వ్యర్థము. ఆ శిశువు పెరిగి పెద్దవాడైనప్పుడు అది తనకు అస్పష్టతను కలుగజేస్తుంది. క్రీస్తునందు విశ్వాసముంచి మారు మనస్సు పొంది క్రీస్తును వెంబడించాలి అని నిర్ణయం తీసుకొనగలవారు మాత్రమే బాప్తిస్మము పొందుటకు అర్హులు (అ.కా. 8:12, 36 ; 16:33 ; 18:8).

ఒక వ్యక్తి బాప్తిస్మము ఎందుకు పొందాలి? దేవునికి మరియు క్రీస్తునకు విధేయులముగా వుండుటకు ఒకడు బాప్తిస్మము పొందవలెను (మత్త 28:18-19). పాపక్షమాపణ పొందుటకు (అకా. 2:28) మన పాపాలు కడిగి వేయబడుటకు (అకా. 22:16 ; హెబ్రి 10:22), పరిశుద్ధాత్ముడు మనలో నివసించుట కొరకు (అకా. 2:28; 5:32 ; రోమా 8:15 ; 2 కొరి 1:22 ; 5:5 ; గలతి 4:6 ; ఎఫెస్సి 1:13-14), రక్షణ పొందుటకు (మార్కు 16:15-16 ; 1 పేతురు 3:21). క్రీస్తునందు ఏకం కావడం కొరకు (రోమా 6:3-6) క్రీస్తును ధరించుట కొరకు (గలతీ 3:26-27) సంఘ సభ్యులగుటకు (ఎఫెస్సి 1:22-23 ; అకా. 2:41-47), పరిశుద్ధులగుట కొరకు (ఎఫెస్సి 5:25-27), పరిశుద్ధాత్మచే నూతన జీవము పొందుట కొరకు (యోహాను 3:5 ; తీతు 3:5).

విశ్వాసము, మారు మనస్సులతో కాక, బాప్తిస్మము తనంతట తాను మనకు రక్షణ ఇవ్వదు. మన వ్యక్తిగత యోగ్యత వల్ల మనం రక్షింపబడము. మంచి క్రియలు మన ఆత్మలను పరిశుద్ధ పరచవు (1పేతురు 3:21). మన విశ్వాసము క్రియలతో కూడినది, కావున బాప్తిస్మము ప్రభావితం కల్గియున్నది. అయనను విశ్వసిస్తున్నాము. అయన నామములో పిలువబడుతున్నాము (అకా. 22:16 ; రోమ 10:13). దేవుని విషయమై నిర్మలమైన మనస్సాక్షిని కలిగి యున్నాము (1 పేతురు 3:21). బాప్తిస్మము నందు క్రీస్తు యొక్క రక్తముతో సంబంధము ఏర్పడుతుంది కావునా దేవుని విషయంలో అది ఎంతో ప్రాముఖ్యమైనది (రోమా (6:3-6). పునఃరుత్థానుడైన క్రీస్తు ప్రభువు వలె మనమును బాప్తీస్మము వలన తిరిగి పునరుత్థానులముగా లేపబడుచున్నాము. ఆ విధంగా బాప్తీస్మము ఇప్పుడు మనలను రక్షించు చున్నది. చరిత్రంతయు గమనించినట్లయితే, క్రైస్తవులను, క్రైస్తవులు కానివారి నుండి సంఘ సభ్యులను సభ్యులు కాని వారి నుండి, రక్షణ పొందిన వారిని - నశింపబడిన వారి నుండి వేరు చేయు సరిహద్దుగా బాప్తిస్మమును క్రైస్తవులు గుర్తించియున్నారు.

బాప్తిస్మము పొందక ముందు, మీరు ఎంతో కొంత క్రీస్తు నందు విశ్వాసముంచి, అయనను వెంబడించి యుంటారు. కాని అయన యందు ఏకం కాలేదు (రోమా 6:3-6 ; గలతి 3:27). బాప్తిస్మము పెండ్లి కార్యము వంటిది. నీవు పాపములను ఒప్పుకొని, అయనకు లోబడి యుంటానని ప్రతిజ్ఞ చేయుట (1 తిమోతి 6:12-13 ; 1 యోహాను 4:2-3, 15 ; మత్త 10:32-33 ; లూకా 12:8-9 ; రోమ 10:9-10).

బాప్తిస్మము పొందక ముందు మీరు క్రీస్తుకు వెలుపట ఉన్నారు. అయనలో లేని మీకు నిరీక్షణ లేదు (ఎఫెస్సి 2:12). అలాగున క్రీస్తునందు మనకు "అత్మ సంబంధమైన ప్రతీ ఆశీర్వాదములు ఉన్నాయి (ఎఫెస్సి 1:3). రక్షణ (2 తిమో 2:10), పాప క్షమాపణ (ఎఫెస్సి 1:7 ; కొల 1:14), క్రీస్తుకు దూరంగా ఉన్న మనలను, దేవుడు బాప్తిస్మము ద్వారా క్రీస్తులోనికి చేర్చుట జరుగుతుంది. ఇది క్రీస్తులోనికి ప్రవేశించే సందర్భము (రోమా 6:3 ; గలతీ 3:27).

క్రీస్తునందు విశ్వసించినవారు మరియు (మార్కు 16:16) పాపము నిమిత్తం మారుమనస్సు పొందిన వారు (అ.కా. 2:38) క్రైస్తవునిగా జీవించుటకు తీర్మానించుకున్న వారు (1 పేతురు 3:21) మాత్రమే బాప్తీస్మము పొందాలి. నీవు యేసు క్రీస్తును దేవుని కుమారుడిగా నమ్మినట్లయితే, నీవు క్రైస్తవుడిగా మారుటకు, సంఘ సభ్యునిగా చేరుటకు, బాప్తిస్మము తప్పక పొందవలెను. అప్పుడు నీవు ఈవిధంగా చేయాల్సి వుంది? నీవు బాప్తిస్మము యిచ్చుచున్న ఒక బోధకున్ని గాని ఒక సంఘాన్ని గాని కనుగొని బాప్తిస్మము ఇవ్వమని విజ్ఞప్తి చేయాలి. ఒకవేళ వారు బైబిలు భోధించినది కాకుండా ఆ బోధకుడు బాప్తిస్మము కేవలం సూచన ప్రాయమైనది, బాప్తిస్మముతో పని లేదు అని చెప్పినట్లయితే అతనిని నమ్మవద్దు. బైబిల్ తెరిచి మళ్ళీ చదువి, అప్పుడు నమ్మకము పొందుట మంచిది. (అకా. 2:38 ; 22:16 ; మార్కు 16:16 ; 1 పేతురు 3:21). వాక్య ప్రకారంగా బాప్తిస్మము యిచ్చు వారిని నీవు కనుగొననట్లయితే బాప్తీస్మము పొందిన నీ స్నేహితుని ద్వారా గాని, నీ బంధువు ద్వారాగాని బాప్తిస్మము పొందవచ్చును.

బాప్తిస్మము పొందునపుడు, పలాన పదాలను పలుకాలి అని ఖచ్చితముగా నిర్దేశించబడలేదు. దేవుని యందు గౌరవభావం వుంటే సరిపోతుంది. నా పాపములు ఒప్పుకుంటున్నాను, నన్ను క్రైస్తవుడిగా అంగీకరించమని, యేసును విశ్వసిస్తున్నాను అని, శేష జీవితాన్ని అంతా సత్యాన్ని అనుసరిస్తానని ప్రార్థన చేసి బాప్తిస్మము పొందితే సరిపోతుంది. నీవును మరియు బాప్తిస్మము యిచ్చు వ్యక్తి నది వద్దకు కాని, ఈత కొలను వద్దకు కాని, లేక ఒక చిన్న చెరువు వద్దకు కాని వెళ్ళవచ్చు. యిటువంటివి ఏవి అందుబాటులో లేనట్లయితే ఒక పెద్ద తొట్టిలో నీళ్ళు నింపి ఉపయోగించవచ్చు. బాప్తిస్మము యిచ్చు వ్యక్తి ఈ విధమైన వాక్యాలను పలికితే సరిపోతుంది. యేసు క్రీస్తును దేవుని కుమారుడని ఒప్పుకున్నావు కనుక తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు, నామమున పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మము యిచ్చుచున్నాను (మత 28:19, అకా. 2:38). బాప్తిస్మము యిచ్చువ్యక్తి నీవు అంతయు నీళ్ళలో మునుగు లాగున, ముందుకు కాని, వెల్లకిల గాని, ముంచవచ్చును. నీవు నీళ్ళనుండి పైకి లేచునపుడు, మళ్ళీ ప్రార్థించుటకు సరియైన సమయం అయివున్నది. యేసు క్రీస్తును రక్షకుడిగా పంపినందుకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించవచ్చు. పాపములు కడిగివేయబడినందుకు కృతజ్ఞతాస్తోత్రాలు తెలియపర్చుము, మరియు క్రైస్తవునిగా ఎదుగుటకు సహాయం చేయమని ప్రార్థించవచ్చును.

ఒకసారి బాప్తిస్మము పొందిన తర్వాత నీవు నూతన జన్మ పొందిన దేవుని బిడ్డవు (1 పేతురు 2:2) నిన్ను పరిశుద్ధపరచు దేవుని ఆత్మ నీలోనికి వచ్చియున్నాడు. (1కొరిం 6:11 ; ఎఫెస్సి 5:25-27 ; 1 కొరి

3:16-17; 6:19-20) ఏ సంఘము కొరకైతే యేసు క్రీస్తు చనిపోయాడో అ సంఘములో నీవు యిప్పుడు సభ్యుడవు (మత్త 16:18 ; అకా. 2:28). జీవ గ్రంథమందు పేరు లిఖించబడినది, అది పరలోకమందు స్థలం ప్రత్యేకించు గ్రంథము (ప్రక. 20:15). నీ పాపములు కడిగి వేయబడినాయి (అకా. 22:16) ఇక నువ్వు మళ్ళీ పాపం చేయవు అని అర్థం కాదు (రోమా 7:15-25), శోధనలు వస్తూనే వుంటాయి. నీవు యిప్పుడు క్రైస్తవుడవు, నీవు పాపం చేసిన ప్రతీసారి బాప్తిస్మము పొందవల్సిన పని లేదు. మళ్ళీ పాపం చేసిన యెడల మీరు మారు మనస్సు పొంది దేవుని ప్రార్థించిన యెడల పాప క్షమాపణ లభిస్తుంది, (1 యోహాను 1:6-10). మరియు నీవు మంచిని వెతకవలసివుంది. బైబిలానుసారమైన సంఘాన్ని వెతకాలి, తద్వారా యితర క్రైస్తవులతో ఆరాధిస్తూ వారిచే ప్రోత్సహింపబడతావు. నీవు క్రైస్తవునివి కనుక క్రైస్తవునిగా నడుచుకో, మనం క్రైస్తవులు అనే అంశాలు ముస్ముందు చదువుతాము.

# క్రైస్తవజీవితము

ఒకసారి క్రైస్తవుడిగా మారిన తర్వాత దేవుని చిత్తానుసారంగా జీవితాన్ని కొనసాగించాలి. క్రీస్తునకు విరుద్ధంగా మారి దైవభక్తి లేని జీవితాన్ని గడిపిన యెడల, నీవు రక్షణను పోగొట్టుకుంటావు. ఒకసారి రక్షింపబడి, భవిష్యత్తులో ఎన్ని పాపములు చేసినా నీవు రక్షింపబడతావని కొంత మంది అబద్ధీకులు బోధిస్తారు. ఈ బోధను బైబిల్ తిరస్కరిస్తుంది. (1 కొరింథి 9:27 ; 10:5-12 ; గలతీ 5:1-4 ; 1 తిమోతి 4:1 ; 16:2 ; 1 తిమోతి 4:10 ; హెబ్రి 3:12 ; 6:4-8 ; యాకోబు 5:19-20

; 2 పేతురు 2:20-22 ; ప్రకటన 2:4-5 ; లూకా 8:11-15 ; యోహాను 15:1-14) మనం ఒకసారి రక్షింపబడి, రక్షణ అలా కొనసాగించినట్లయితే దేవునికి అనుకూలమైన జీవితమును గడుపుతాము. దేవుని కృప కేవలం రక్షణ నిమిత్తం మాత్రమే కాదు. మన జీవితాలను గౌరవ ప్రధంగా మార్చుటకు ఉపయోగపడుతుంది. పౌలు యిలా వ్రాస్తున్నాడు. "ఏలయనగా సమస్త మనుష్యులకు రక్షణకరమైన దేవుని కృప ప్రత్యక్షమై, మనము భక్తిహీనతను, ఇహలోక సంబంధమైన దురాశలను విసర్జించి శుభప్రదమైన నిరీక్షణ కలుగు నిమిత్తము" (తీతు 2:11-12) అని మనకు బోదించెను.

ఒకసారి క్రైస్తవుడిగా మారిన తర్వాత నీవు ఎలా జీవించాలి? మొదటి శతాబ్దంలోని క్రైస్తువులు తమకు తాముగా మేము ఒక "మార్గానికి" చెందిన వారమని చెప్పుకున్నారు (అకా. 9:2 ; 19:9, 23 ; 22:4 ; 24:14, 22) "మార్గము" అను పదానికి అర్థం ఏమనగా "దారి", "రహదారి" కాని అలంకార రూపంలో ఇది "జీవ మార్గము" అయి వున్నది. నడుచు విధానము, నడుచు పద్ధతి, యేసు నేనే "మార్గమును" అని చెప్పియున్నాడు (యోహాను 14:6). ఏలయనగా ఇది పరలోకానికి దారి చూపు మార్గమైవున్నది. క్రీస్తును అనుసరించుటయే మనం మార్గం వైపు నడచుట. అది యందు క్రైస్తవులు రెండు మార్గాలను గూర్చి బోధించేవారు. ఒకటి మనం జీవించే మార్గము, రెండవది జీవింపకూడని మార్గము. మంచి మార్గము, చెడు మార్గము అను రెండు కలవు, నీతి మార్గము మరియు అనీతి మార్గము, ఒకటి నిత్య జీవమును పొందునది, మరొకటి మరణము పొందునది, ఒకటి ఆత్మ సంబంధమైనది. రెండవది

శరీర సంబంధమైనది. క్రైస్తవ జీవితం "నీతి మార్గమై వున్నది" (2 పేతురు 2:21 ; మత్త 7:13-14; లూకా 13:23-24).

క్రైస్తవ జీవితం రహదారి లాగా ఒక మార్గం అయివుంటే, మరి క్రైస్తవ జీవితం జీవించుట కూడా ఆ రహదారి లేక దారి మీద నడుచునట్టిదే. బైబిల్‌లో "నడుచు" అను పదం తరుచు క్రైస్తవ జీవితం గూర్చి వివరించినపుడు వాడబడినది. అపోస్థలుడైన యోహాను ఈ విధంగా వివరించాడు, "ఆయనయందు నిలిచియున్న వాడనని చెప్పుకొనువాడు ఆయన ఎలాగునడుచుకొనునో అలాగె తానును నడుచుకొనబద్ధుడై యున్నాడు" (1 యోహాను 2:6). ప్రతికూలంగా చూసినట్లయితే అంధకారమైన పాప జీవితమును మనము నడువరాదు (రోమా 8:4 ; ఎఫెస్సి 2:1-2 ; 4:17 ; కొలస్సి 3:5-7 ; 2 థెస్స 3:6 ; 1 యోహాను 1:6, 2:11). అనుకూలంగా చూసినట్లయితే వెలుగులో సత్యమునందు ఆత్మానుసారంగా నడచుకొనవలెను (రోమా 8:4 ; 2 కొరింథి 5:7 ; గలతి 5:16 ; ఎఫెస్సి 2:10 ; 4:1 ; 5:2, 8, 15 ; కొలస్సి 1:10, 2:6, 4:5 ; 1 థెస్స 2:12 ; 1 యోహాను 1:7 ; 2 యోహాను 4,6 ; 3 యోహాను 3, 4).

జీవమార్గము, నడవడిక, విధేయత అను వాటికి "వాక్యము" అను గ్రీకు పదము ప్రత్యామ్నాయముగా వాడబడియున్నది. "కావున మునపటి ప్రవర్తన విషయములోనైతే, మోసకరమైన దురాశల వలన చెడిపోవు మీ ప్రాచీన స్వభావమును వదులుకొని," (ఎఫెస్సి 4:22) మరియు నీతియు యదార్థమైన భక్తియు గల వారై దేవుని పోలికగా సృష్టింపబడిన నవీన స్వభావమును ధరించుకొనవలెను (1 తిమో 4 :

12 ; యాకోబు 3:13 ; 1 పేతురు 1:15 ; 2:12 ; 3:1-2, 16 ; 2 పేతురు 3:11 ; కొలస్సి 3:5-9 ; ఎఫెసి 4:22 ; 4:24 ; కొలస్సి 3:10) యిప్పుడు క్రైస్తవునిగా నీవు జీవించాల్సిన విధానము స్పష్టముగా తెలియపర్చడం జరిగినది.

క్రైస్తవ జీవన విధానమును ఎలా వివరించగలము? పాత నిబంధనలో విధించిన పది ఆజ్ఞలవంటివి యిక్కడ నిర్ధారించబడలేదు. మనకు యిచ్చినటువంటి ప్రమాణాలు సర్వాధికారం గల దేవునికి అనుకూలించే విధంగా వుండాలి. అప్పుడేయిట్టి ప్రమాణతలకు విలువ చేకూరుతుంది. ఏమి చేయాలో, ఏమి చేయరాదో చెప్పుకొను సూత్రాలు నిర్దేశించినప్పటికి యదార్థమైన ప్రమాణత మాత్రం దేవుడైయున్నాడు. మనము కొంత మంచి ప్రవర్తనతో నడచుకొనుటకు కారణం దేవుడు అలా నడిపించుటచేతనే జరుగుచున్నది. మరికొంత చెడు జరుగుచుండుటకు కారణము దేవుని స్పందన కరువై వుండి వుంటుంది. క్రైస్తవునిగా దేవుని చిత్తానుసారము సృష్టింపబడిన నవీన స్వభావమును ధరించుకొనవలెను (ఎఫెస్సి 4:24 ; కొలస్సి 1:10). దేవుని పోలి నడుచుకొనుడి అని బ్రతిమిలాడుతున్నాడు (ఎఫెస్సి 5:1). దేవుడు మాత్రమే మన ప్రమాణత అని యేసు చెప్పి యున్నాడు, "మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు కనుక మీరు కూడా పరిపూర్ణత కలిగియుందురు" (మత్త 5:48). "మీ తండ్రి కనికరము కలవాడై యున్నట్లు మీరునూ కనికరము కలవారై యుండుడి" (లూకా 6:36). పేతురు ఇలా సెలవిస్తున్నాడు "మిమ్ములను పిలుచువాడు పరిశుద్ధుడైవున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులై యుండుడి" (1పేతురు

1:15-16). పరిపూర్ణుడైన క్రీస్తు కూడా మాదిరియై వుండెను (ఫిలిప్పి 2:5 ; 1 పేతురు 2:21-24 ; 1 కొరింథి 11:1). దేవుడు ప్రమాణతగా కలిగిన మనము, లక్ష్యము చేరుకొనుట కొరకు ఆయనను వెంబడించుటకు ప్రయత్నించుటయే ఘనత కలిగినట్టిది. మనము యిది పరిపూర్ణతతో చేయనప్పటికినీ, పరిశుద్ధుడు, పరిపూర్ణుడైనటువంటి దేవుని పోలికగా నడుచుటకు ప్రయత్నిస్తాము. పరిశుద్ధతను పొందుటకు, నైతికంగాను, ఆత్మీయతలోను, అభివృద్ధి చెందుటలోను (ఎదగడానికి), దేవుని మాదిరిగా చేసుకొని ప్రోత్సహింపబడువారమై యున్నాము. ఏలయనగా మానవ ప్రయత్నం మూలంగా పరిపూర్ణత పొందుట సాధ్యం కాదు. తండ్రి యొక్క కృపయూ, అనంతమైన ప్రేమ వల్ల మాత్రమే ఇది సాధ్యపడుతుంది.

నూతన నిబంధనలో ఒక ప్రాధాన్యత కలిగిన గ్రీకు పదమును (WORTHY) "వర్దీగా" తర్జుమా చేయబడినది. "తగినది" లేక "పోలిక కలది" అని దీని అర్ధము నూతన నిబంధనలో "తగిన" జీవితాన్ని జీవించవలసిన వారమై యున్నామని చాలా వచనాలలో బ్రతిమిలాడబడియుంటిమి. దేనితోనైనా తగినటువంటి, పోలిక కలదిగా జీవించవలెనని దీని అర్ధము. "క్రీస్తు సువార్తకు తగిన వారముగా జీవించవలసియున్నాము" (ఫిలి 1:27). "దేవునికి తగినవారుగా" (1 థెస్స 2:12) మరియు "ప్రభువును సంతోషపెట్టునట్లు, అయనకు తగినట్లు నడుచుకొనవలయును" (కొలస్స 1:10). "మనము పిలువబడిన పిలుపునకు తగినట్లుగా జీవించవలసిన వారిమై యున్నాము (ఎఫెస్సి 4:1). పిలుపు ఏమైయున్నది? "పరిశుద్ధులగుటకే దేవుడు మనలను పిలిచెను గాని, అపవిత్రులుగా వుండుటకు పిలువలేదు" (1 థెస్స 4:7

; 1 తిమోతి 4:9 ; ఎఫెస్సి 1:4) "చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి" రమ్మని పిలిచి యున్నాడు (1 పేతురు 2:9). మనం "దేవుని పిల్లల మనబడునట్లు పిలువబడితిమి" (1 యోహాను 3:1). మనలను దేవుడు "పరిశుద్ధులుగా" ఉండుటకే పిలిచాడు (రోమా 1:7 ; 1 కొరింథి 1:2). పోపు నిర్దేశించినట్లుగా కొంతమంది మాత్రమే పరిశుద్ధులు (Saints) కారు, ప్రతీ క్రైస్తవుడు పరిశుద్ధుడుగా పిలువబడును. సెయింట్ అను పదమునకు పరిశుద్ధుడు అని అర్థము. మనము బాప్తిస్మము నందు పరిశుద్ధపరచబడినాము (1 కొరింథి 6:11 ; ఎఫెస్సి 5:25-27). దేవునిచే పరిశుద్ధులముగా పిలువబడితిమి కనుక పరిశుద్ధులుగా జీవించవలసిన బాధ్యత మనపై యున్నది.

క్రైస్తవ జీవితమునకు ప్రేమే మూలము (1 కొరింథి 13:1-3, 13). పౌలు యిలా వ్రాస్తున్నాడు, ఒకని నొకడు ప్రేమించుట విషయములో తప్ప మరేమియు ఎవనికిని అచ్చి యుండవద్దు, పొరుగు వానిని ప్రేమించువాడె ధర్మశాస్త్రము నెరవేర్చినవాడు" (రోమా 13:8). ధర్మశాస్త్రమంతయు "నిన్ను వలె నీ పొరుగు వానిని ప్రేమించుము అను ఒక్క మాటలో సంపూర్ణమై యున్నది" (గలతీ 5:14 ; యాకోబు 2:8, మత్త 22:36-40). ప్రేమ గల వ్యక్తి ఎలా ప్రవర్తిస్తాడో పౌలు వివరిస్తున్నాడు (1 కొరింథి 13:4-7). మనము ఎలా ప్రేమ కల్గి జీవించాలో మనకు క్రీస్తు మాదిరి చూపించి యున్నాడు (ఎఫెస్సి 5:2, 25 ; 1 యోహాను 3:23). ఆయన ప్రేమ కలిగియున్న లాగున మనమును ప్రేమ కలిగియుండవల్సినవారము (యోహాను 13:34, 15:9-12). మనము హృదయములో ఏదైతే కలిగియున్నామో అలాగున

బాహ్యంగా ప్రవర్తిస్తాము, అందువలనే క్రైస్తవ జీవితము ప్రేమకు ప్రాముఖ్యతను కలిగియుండుట ఒక కారణమైయున్నది ( మత్త 12:33-35 ; 15:18-19 ; 23:25-26 ; లూకా 6:43-44). మనము యధార్ధముగా మంచి తనముతో మెదులుటకు నిశ్చయించుకున్న యెడల, మన మనస్సును మార్చుకోవలసిన వారమై యున్నాము (రోమా 12:1-2 ; కీర్త 51:10 ; 119:36 ; 2 కొరింథి 10:5 ; ఎఫెస్సి 4:22-23). మనము హృదయ పూర్వకంగా ప్రేమను పరిశుద్ధత కల్గియుండాలి. అలాగునే మనము బయట చేసే ప్రతిక్రియ తదనుగుణంగా వుంటుంది. క్రైస్తవ జీవితమునకనుగుణమగు జీవితము జీవించుటకు, మోసపూరిత హృదయముచేత లోపలను, బయటను పాపములు చేయరాదు.

దయ కలిగి కరుణాహృదయులుగానుండుట, క్షమించుట, సహనం, యితరులకు ఉపకారము చేయట, దేవునియందు భక్తి కలిగియుండుట మొదలగు లక్షణాలన్నియూ క్రైస్తవ జీవితంలో భాగమైయున్నవి (ఎఫెస్సి 4:32). సరియైన జీవితాన్ని గడుపుటకు కావల్సిన మంచి లక్షణములన్ని ఈ క్రింద యివ్వబడిన లేఖన భాగముల నుండి జాబితాను తయారు చేసుకొనగలరు, మత్త 5:3-9 ; గలతీ 5:22-23 ; కొలస్సి 3:12-17 ; 1 పేతురు 6:11 ; యాకోబు 3:13 ; 17-18 ; 2 పేతురు 1:5-7. మంచి లక్షణాలు గల జాబితాను తయారు చేసికొనిన తర్వాత చేయకూడని ఈ దుర్లక్షణాలను కూడ ఈ క్రింద ఇవ్వబడిన లేఖన భాగముల నుండి తయారు చేసి ఈ రెంటిని పోల్చి చూడండి, రోమా 1:29-31 ; 1 కొరింథి 6:9-10 ; గలతీ 5:19-21 ; కొలస్సి 3:5-10 ; 1 తిమోతి 1:9-11 ; 2 తిమో

3:2-5 ; యాకోబు 3:14-16 ; 1 పేతురు 2:1-2.

నూతన నిబంధనలోని ఎక్కువ భాగమంతయు క్రైస్తవ జీవనం ఎలా సాగించాలి అనే విషయాన్ని బోధిస్తుంది. ఈ విషయాలన్ని నూతన నిబంధనలోని రెండవ భాగంలో చూస్తాము. మొదటి భాగమంతయు భక్తి పూర్వకమైన సిద్ధాంతాలను అమలుపర్చు విధానమును గూర్చి తెలియచేస్తుంది. రెండవ భాగము క్రైస్తవ విశ్వాసమును క్రియా రూపములో అమలు పర్చు విధానమును బోధిస్తుంది (తీతు 2:1). క్రైస్తవ జీవితమును జీవించుటకు ఈ క్రింది లేఖన విభాగమును చదువుము. బైబిలు గ్రంథము కుటుంబ జీవితము, వ్యాపారము, ప్రభుత్వముతో సంబంధం, వ్యక్తుల మధ్య ఐక్యత, నీతి విలువలు యింకా అనేక విషయాలను బోదిస్తుంది (మత్త 5:1-7 :28 ; 18:1-35 ; రోమా 12:1-14 ; ఎఫెస్సి 4:17-6 : 20 ; కొలస్సి 3:1-4:6 ; 1 థెస్స 4:1-12 ; తీతు 2:1-11 ; హెబ్రి 12:1-13:19 ; యాకోబు 1:2-5:20 ; 1 పేతురు 2:11-5:11). క్రైస్తవునిగా దేవునిలో ఎదుగుటకు నీకు నీవుగా తర్ఫీదుని పొందగలవు (1 తిమోతి 4:7). "నీతిని భక్తిని విశ్వాసమును ప్రేమను ఓర్పును సాత్వికమును సంపాదించుకొనుటకు ప్రయాసపడుము (1 తిమో 6:11).

# సంఘము

ఎక్లేషియా అను గ్రీకు పదమునకు పిలువబడినవారు, సంఘము, సమాజము, కూడిక, సభ అను మొదలగు అర్థములు కలవు. నీవు సంఘము గూర్చి ఆలోచించునపుడు కేవలం అది ఒక నిర్మాణము లేదా

కట్టడం అని పొరపడవద్దు. సంఘమునకు ఆస్తులు మరియు ఒక నిర్మాణం కలిగియుండవచ్చును కాని, సంఘము యేసుచే రక్షింపబడిన జనులను కలిగియుంటుంది. సంఘము అనగానే ఇది ఒక సంస్థ అని మతాదిపత్యం కలదని, బిషప్పులు మరియు మతశాఖపు పోకడలు ఉంటాయని భ్రమ పడరాదు. సంఘము అనునది రక్షణ పొందిన వారిని సూచిస్తుంది. ఒక సంస్థను కాని, స్థాపనను సూచించదు. నూతన నిబంధన లిఖించబడక పూర్వము క్రీస్తు జన్మించకముందు, రెండు శతాబ్దాల క్రితము యూదులు పాత నిబంధనను గ్రీకు భాషలోనికి అనువదించి యున్నారు. గ్రీకు పాత నిబంధన యందు వాడబడిన "సంఘము" అను పదమును కూడ నూతన నిబంధన యందు వాడుట జరిగింది. ఇది దేవుని ప్రజలైన ఇశ్రాయేలీయులను సూచించి యున్నది. అలాగునే నూతన నిబంధనలోని "సంఘము" కూడ దేవుని ప్రజలైన క్రైస్తవులను సూచిస్తుంది.

"సంఘము" అను పదము లోక వ్యాప్తంగా కల్గిన క్రైస్తవులను సూచిస్తుంది. ఇదే విదానమును యేసు చెప్పియున్నాడు. "నా సంఘమును స్థాపించెదను" (మత్త 16:18). లేదా "సంఘము" అను పదము కొరింథిలాంటి స్థానిక సంఘములను సూచిస్తుంది (1 కొరింథి 1:2). "సంఘము" అనునది క్రైస్తవులందరు ఆరాధనకు కూడియుండుటను కూడా బైబిల్ సూచిస్తుంది కాని కూడుకునే స్థలము మాత్రముకాదు" (1 కొరింథి 11:18 ; 14:19) సంఘము అనునది ఎన్నో విధములుగా వివరించబడియున్నది. నూతన నిబంధనలో సంఘమునకు ఒక ప్రత్యేక నామకరణం చేయబడలేదు. సంఘమునకు స్థలము గాని నివసించు పట్టణపు పేరు గాని, వీధి పేరు గాని జోడించుట మూలాన, సంఘమును

గుర్తించుట సులభమవుతుంది. నూతన నిబంధనలో కూడ యిలాంటి విధానమును ఉపయోగించి యున్నారు.

"యెరూషలేము సంఘము" మరియు ఇతర పట్టణముల పేర్లు (అపొ.కా. 8:1 ; 11:22 ; రోమా 16:1 ; 1 కొరింథి 1:2 ; 2 కొరింథి 1:1 ; థెస్స 1:1 ; 2 థెస్స 1:1). లేదా "గలతీ సంఘములు" (గలతి 1:2 ; 1:22; 1 థెస్స 2:14 ; 1 కొరింథి 16:1, 19 ప్రక 1:4). విశ్వాసులు గృహమందు కూడిన సమయమందు కూడా ఆ యొక్క ప్రాంతమును సూచిస్తూ సంఘమును పిలుచుట జరిగినది (రోమా 16:5 ; 1 కొరింథి 16:19 ; ఫిలి 1:1) క్రొత్త నిబంధనలో సంఘమునకు వాడబడిన నామములు దేవునికి మరియు క్రీస్తుకు మహిమ కల్గుటకే వాడబడినవి గాని పేతురు, పౌలు, మరియ, యోహాను అను మొదలగు నామములు ఇవ్వబడలేదు (1 కొరింథి 1:10-17). అలాగుననే దేవునితో మరియు క్రీస్తుతో సంఘమునకు గల సంబంధమును తెలియచేయుటకు వాడబడిన పదాలేకాని అవి పేర్లు కావు. అలాగున సంఘము దేవుని మందిరమైయున్నది (1తిమో 3:15). "దేవుని సంఘము" అనగా "దేవునియొక్క సంఘము" (1కొరింథి 1:2 ; 10:32 ; 11:16 ; 22:15 ; 2 కొరింథి 1:1 ; గలతి 1:13 ; 1 థెస్స 2:14 ; 2 థెస్స 1:4 ;1తిమో 3:5 ; అ.కా. 20:28). "జీవము గల దేవుని సంఘము" (1తిమో 3:15), "ప్రభువు సంఘము" (అ.కా. 2:28 చేతి వ్రాతల ఆధారంగా), "క్రీస్తు సంఘములు" (రోమా 16:16), లేదా "తండ్రియైన దేవుని యందును ప్రభువునైన యేసు క్రీస్తు నందలి సంఘము" (1 థెస్స 1:1); మతశాఖ సిద్ధాంతమును హెచ్చించు నామము, లేదా మానవ పేరును

వుపయోగించుట గాక, దేవునికిని క్రీస్తునకును ఘనతా మహిమ ప్రభావములను చేకూర్చు పేరులు ఉపయోగించబడినవి.

సంఘము యొక్క స్వభావము అలంకార భాషలో వివరించుట జరిగియున్నది. సంఘము, గృహముతో పోల్చబడియున్నది (1 కొరింథి 3:9 ; హెబ్రి 3:6 ; 1 తిమో 3:15) సంఘము అనగా దేవుని ఆలయము, వ్యక్తిగతముగాను, అందరిలోను దేవుడు నివసింపదగిన స్థలము, (1కొరింథి 3:16-17, 6:19-20). ఈ మందిరం యిటుకలతోను రాళ్ళతోను నిర్మించినది కాదు కాని “సజీవ రాళ్ళైన క్రైస్తవుల” చే కట్టబడినది (1పేతురు 2:5). సంఘము క్రీస్తు శరీరమైవున్నది, మరియు క్రీస్తు “సంఘమునకు శిరస్సు” అయివున్నాడు (ఎఫెస్సి 1:22-23 ; 4:4, 15-16 ; కొలస్సి 1:18, 24). ఈ యొక్క అలంకార రూపానికి కొద్దిగా మార్పు చేసినట్టైతే ఒక్క శరీరములో మనకు అవయవములుండినను, ఈ అవయవములన్నింటికిని ఒక పని యేలాగు ఉండదో, అలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా వుండి, ఒకనికొకరము ప్రత్యేకముగా అవయములమైయున్నాము (రోమా 12:4-8 ; 1 కొరింథి 12:14-26). ఇచ్చట అలంకార రూపంగా వాడబడిన శరీరం మన సహవాసమును సూచిస్తుంది. మరియు సంఘము ఒక కుటుంబాన్ని సూచిస్తుంది (మత్త 12:49-50 ; ఎఫెస్సి 2:19 ; 2 కొరింథి 6:18 ; 1తిమో 5:1-2), క్రైస్తవులు సంతోషించు వారితో సంతోషించాలి, ఏడ్చువారితో ఏడవాలి (రోమా 12:15 ; 1 కొరింథి 12:26 ; గలతీ 6:2, 10). సంఘములో అనేక రీతిలో “సహవాసము” కలదు (అ.కా. 2:42 ; 1 కొరింథి 1:9, గలతి 2:9 ; ఎఫెస్సి 3:9 ; ఫిలిప్పి 3:10 ;

1 యోహాను 1:3, 6-7). క్రీస్తునకు సంఘమువధువైవున్నది. ఏలయనగా మనము పరిశుద్ధులుగా వుండవలసినవారము. ఏదో ఒక రోజు పరలోకంలో మనం క్రీస్తుతో కూడ నివసించువారము (ఎఫెస్సీ 5:22-32 ; 2 కొరింథి 11:2). ఆయన నిబంధన ప్రతిబింబించునట్లు అపోస్థలుడైన పేతురు సంఘము గూర్చి చాలా అద్భుతరీతిలో వివరించాడు (1 పేతురు 2:9-10).

> "అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయమును ప్రచురము చేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు. ఒకప్పుడు ప్రజగా ఉండక యిప్పుడు దేవుని ప్రజయైతిరి.

సంఘ నాయకత్వము చాలా సులభమైనది. సంఘమునకు క్రీస్తే సర్వము. సంఘముతో ఆయనకున్న బందమును అలంకార రూపాలుగా వర్ణించడం జరిగినది. ఆయన "ప్రధాన కాపరి" (1 పేతురు 5:4). "శిరస్సు" (ఎఫెస్సీ 1:22-23 ; 4:4 ; 15-16 ; కొలస్సీ 1:18, 24). "మూలరాయి" (ఎఫెస్సీ 2:20). "స్థాపకుడు (1 కొరింథి 3:11). నూతన నిబంధనలోని స్థానిక సంఘములు పెద్దలనబడే అధ్యక్షులు (బిషప్స్) కాపరులు (పాస్టర్స్) అను వారిచే నడిపించబడేది (1 తిమోతి 3:1-7 ; తీతు 1:5-9 ; 1 పేతురు 5:1-4 ; ఫిలిప్పి 1:1 అ.కా. 20:28,

ఎఫెస్సీ 4:11, 1 థెస్స 5:12, హెబ్రీ 13:17). పెద్దలనబడే వారు ఏ సంఘములో వారు సభ్యులో ఆ సంఘమునకే వీరు బాధ్యులు. ఒక పెద్ద లేదా బిషప్ అనేక స్థానిక సంఘములపై అధికారమును చెలాయించినట్లుగా క్రొత్తనిబంధనలో మనము చూడము. ప్రతి స్థానిక సంఘములో పెద్దలు సంఘమును నడిపించాలి అలాగుననే వారితో పనిలో సహకరించే పరిచారకులు సహితం ఉండాలి (1 తిమోతి 3:8-13 ; ఫిలిప్పీ 1:1). సంఘము ఐక్యముగా వుండాలని క్రీస్తు కోరిక. ఐక్యముగా వుండుట ప్రభువు నామమునకు ఘనతా మహిమ ప్రభావములు కలిగిస్తాయి (యోహాను 13:34 ; 17:20-21 ; రోమా 12:16 ; 15:5 ; 1 కొరింథీ 1:10 ; 3:3 ; 2 కొరింథీ 13:11 ; ఎఫెస్సీ 4:3 ; ఫిలిప్పీ 2:2).

నీవు సంఘములో సభ్యుడిగా ఎలా చేర్చబడతావు ? క్రీస్తునందు విశ్వసించి పాప క్షమాపణ కొరకు క్రీస్తులోనికి బాప్తీస్మము పొందినప్పుడు నీవు ప్రభువు కట్టిన సంఘ సభ్యుడవవుతావు. సంఘము క్రీస్తు శరీరము కావునా అప్పుడు నీవు క్రీస్తులో ఉంటావు (గలతి 3:27 ; రోమా 6:3). నీవు సంఘములో విశ్వాసులతో సహవాసం కల్గియున్నప్పటికి, ఇతర క్రైస్తవులచే పరస్పర సహకారము, ప్రోత్సాహమును పొందవలయును (హెబ్రీ 3:13 ; 10:24-25). ఒంటరిగా క్రైస్తవ జీవితము గడుపుట అసాధ్యము, అందువలనే యేసు ప్రభువు వ్యక్తులను రక్షించుటకే కాకుండా సంఘమును నిర్మించుటకు వచ్చియున్నాడు.

సంఘము యొక్క సిద్ధాంతము గూర్చిన తప్పిదాలను మనము గమనించాలి. ఎలాగైతేనేమి, యేసు పునరుత్థానము జరిగిన తర్వాత,

సంఘమును పునఃనిర్మించుటకు చాలా శ్రమపడి యున్నాడు. సంఘము లోక సంబంధులైన వారిచే పరిపాలింపబడునట్లు ఆయన ఎన్నడును బోధించలేదు. పేతురు యూదులు మారుమనస్సు పొందు లాగున సువార్తను ప్రకటించెను (అ.కా. 2:14-47 ; 10:1-18). ఆయన నూతన నిబంధనలో రెండు పత్రికలను కూడా వ్రాసియున్నాడు. మొదటి శతాబ్దపు సంఘ విశ్వాసులకు సంఘపెద్దగా వ్యవహరించి యున్నాడు (1 పేతురు 5:1 ; యోహాను 21:15-17). అయినను నాకు యిచ్చిన హక్కులను విశేషాధికారములను (మత్త 16:17-19) యితర అపోస్తలులకు కూడా యిచ్చియున్నాడని చెప్పెను (మత్త 18:1,18 ; యోహాను 20:23). పేతురు మరియు ఇతర అపోస్తలులందరు సంఘ నిర్మాణంలో భాగస్తులైనారు. ఏలయనగా వారు మొట్టమొదటి బోధకులైయున్నారు. మరియు వారు యేసు ప్రభువు పునరుత్థానమును కనులారా చూచిన ప్రత్యక్షసాక్షులు (ఎఫెస్సి 2:20 ; 1 కొరింథి 12:28; ప్రక. 21:14) సంఘమునకు క్రీస్తు మూలరాయియై వున్నాడు (ఎఫెస్సి 2:20 ; 1 పేతురు 2:6-8). పౌలు ఇలా వ్రాసాడు, "వేయబడినది తప్ప మరియొక పునాది ఎవడును వేయనేరడు ఈ పునాది యేసు క్రీస్తే" (1 కొరింథి 3:11) పోపు లాగున పేతురు సంఘమును పాలించలేదు. పేతురు అలాంటి పదవిని కలిగియుండలేదు. ఇతరులు ఆయనను ఆరాధించుటను ఏనాడు ఒప్పుకొనలేదు (అపో. 10:25, 26). ఒకానొక సందర్భమున ఆయన చేసిన తప్పిదమునకు ఇతరులు ఆయనను సరిచేసిరి (గలతీ 2:11-14). తనకు తానుగా సమస్యలను పరిష్కరించె అధికారము లేదు (అ.కా. 15:1-30). రోమను క్యాథలిక్కు అను మత శాఖవారు పేతురుకు ఆయన వారసునిగా పిలువబడే రోమ మతాధిపతి పోపునకు

యిచ్చు గౌరవము, పూజ్యనీయత అంతయు, సంఘముపై క్రీస్తుకున్న అధికారమును అవమానించుటయే.

సంఘములో విశ్వాసులందరు యాజకులే (1 పేతురు 2:9, ప్రక. 1:6, 5:10). దేవుని కృప పొందుటకు ప్రతీ క్రైస్తవుడు ప్రార్థించి ఆరాధించవలెను (హెబ్రీ 10:19-22 ; రోమా 5:1-2 ; ఎఫెస్సీ 2:18 ; 3:12 ; 1 యోహాను 2:1-2) ప్రధాన యాజకుడైన యేసు క్రీస్తు ద్వారా ఆరాధించాలి (1 తిమోతి 2:5 ; హెబ్రీ 2:14-18; 4:14-5:10 ; 7:1-10:39) పాప విమోచన పొందుటకు మరియు దేవుని రక్షణ పొందుటకు మానవ యాజకుడు కాని మధ్యవర్తి కాని అవసరము లేదు. పాపమును ఒప్పుకొనుటకు ప్రత్యేక బిరుదులుకలిగి మధ్యవర్తులుగా పిలువబడే వారి దగ్గరకు పోనవసరం లేదు. పాపమును ఎవరియెడల చేసామో వారితో మీరు ఒప్పుకోవాలి. మరీ ముఖ్యంగా దేవుని యెదుట పాపమును ఒప్పుకొని ప్రార్థించాలి (యాకోబు 5:16 ; 1 యోహాను 1:9). ముఖ్యమైనదేమనగా, మానవునికే గాని రోమన్ క్యాథలిక్ యాజకునికి గాని మరి ఎవరికి కూడా పాపక్షమాపణ ఇచ్చే అధికారం లేదు. నశింపబడుతున్న మనలను రక్షించు శక్తి గల దేవుని స్థానమును పూరించే అధికారము ఎవరికి లేదు. క్రైస్తవులముగా సత్యమును ఆధారంగా చేసుకొని ఇతరులకు మనము బోధించే అధికారము కల్గియున్నాము అంతే గాని ఇతరులపై చేతులుంచి పాపములు క్షమించే అధికారం లేదు. రక్షణ పొందుటకు ఒకనికి సహాయం చేయగలము. పాపక్షమాపణ మరియు నశింప చేయు శక్తి గల దేవుడు మాత్రమే అంతిమ తీర్పు యివ్వగలడు (అ.కా. 13:38-39 ; మత్త 18:5-6, 18; 23:13 ; లూకా 11:52).

యేసు తల్లి అయిన మరియను పూజిస్తూ ఘన పరుస్తూ కొన్ని మతశాఖల వారు మరో తప్పు చేస్తున్నారు. యేసు క్రీస్తునకు తల్లిగా వుండుటకు కొంత మంది యూదా స్త్రీలలో ఎన్నుకొనబడిన ఒక మంచి ప్రవర్తనగల యూదా జాతి స్త్రీ ఈ మరియమ్మ (లూకా 1:39-43). బైబిలులో మరియ జీవితం గురించి అంతగా వ్రాయబడలేదు గాని సిలువయొద్ద ఆమెను గూర్చిన బాధ్యతను శిష్యుడైన యోహానుకు యేసు క్రీస్తు అప్పగించెను. బైబిలు మరియ జీవితము గూర్చి కొంత మాత్రమే చెపుతున్నది (యోహాను 19:25-27). యేసు సహోదరులవలె ఆమె కూడ ఆయనను నమ్మిన విశ్వాసి (అ.కా. 1:14). బైబిల్ లో ఎక్కడ ఎవరూ ఆమెను ప్రార్థించినట్లుగా కనబడదు. ఆమెకు ఎలాంటి దైవ శక్తులు లేవు. యేసు జన్మించిన తర్వాత అమె కన్యగానే ఉండ లేదు (మత్త 1:24-25 ; 13:54-56 ; మార్కు 6:3) క్రీస్తునందు విశ్వసించి తన్నుతాను దీనత్వంతో దేవునికి సమర్పించుకొనుటలో ఇతరులకు ఆదర్శప్రాయంగా ఉన్నది (లూకా 1:38). కాబట్టి ఆమె మనకు రక్షకురాలు కాదు సరికదా మధ్యవర్తి కూడా కాదు. కనుక మనము ఆమెకు ప్రార్థన చేయరాదు. రోమన్ క్యాథలిక్ వారు యేసుక్రీస్తునకు ఇవ్వవల్సిన స్థానమును మరియకు యిచ్చి ప్రభువును అగౌరవపర్చుచున్నారు (కొలసి 1:15-20 ; రోమా 8:34 ; 1 తిమో 2:5 ; 1 యోహాను 2:1-2).

# సువార్త పరిచర్య

సంఘము క్రీస్తు శరీరము అయినందున సువార్తను ప్రకటించుట సంఘము యొక్క కర్తవ్యము. మనమే దేవుని సేవ చేయవలసిన పరిశుద్ధ యాజకులముగాను (హెబ్రీ 9:14 ; 1 పేతురు 2:5, 9) కొంత మంది పెద్దలుగాను, సంఘకాపరులు గాను, బోధకులుగాను నియమింపబడినారు. క్రైస్తవులందరు కూడా పరిచర్య చేయుటకు నియమింపబడి యున్నారు (ఎఫెస్సీ 4:11-13 ; మత్త 20:26-28 ; 25:44-45 ; రోమా 16:1-2). దేవునికి మనుష్యులకు సేవ చేయుట మన కర్తవ్యం. అరాధించుట ద్వారా దేవునికి సేవ చేయడం తర్వాత భాగంలో చదువుకుందాం.

సంఘము, సంఘ సభ్యులకు సేవ చేయుట సర్వలోకమునకు సేవ చేయుట అను రెండింతల కర్తవ్యమును గమనించుదుము. మొట్ట మొదటిగా సంఘము తన సభ్యులకు సేవచేయాలి : వారిని దేవునిలో ఎదుగులాగున మరియు ఆత్మీయతలో ఎదగడానికి, రక్షణ మార్గంలో నిలిచేటట్లు సాయం చేయాలి (ఎఫెస్సీ 4:11-13 ; కొలస్సీ 1:28). సత్య విషయాలను బోధించుటకు కొంత మంది సంఘములో బోధకులుగా నియమింపబడతారు (ఎఫెస్సీ 4:11-13 ; 1 తిమో 4:11-16 ; 2 తిమో 2:2 ; 3:10-4:5). క్రైస్తవులు యితర క్రైస్తవులకు అవసరమగు భౌతికమైన అవసరతలను తీర్చుటకు సహాయం చేయాలి (అ.కా. 11:29, గలతీ 6:10, 2 కొరింథి 8:1-9:15, యోహాను 3:17-18). ఒకరికొకరము సహాయం చేసుకొనడము ద్వారా యేసును వెంబడించిన

వారమౌతాము (మత్త 20:28, ఫిలిప్పి 2:7-8). క్రైస్తవులు ఎక్కువగా ఒకరితో ఒకరు సహవాసం కల్గి యుంటారు. సంఘములోనే స్నేహ బంధాలను ఏర్పర్చుకుంటారు. సంఘము ఒక కుటుంబముగా తన సభ్యులను క్రమశిక్షణలో నడిపించవల్సిన బాధ్యత కల్గి యున్నది. దారి తప్పిన వారిని మారుమనస్సు పొందేలాగున చేసి ఆ పాపం వ్యాప్తి చెందకుండునట్లు చూడాలి (1 తిమోతి 1:20 ; 2 కొరింథి 5:1-13 ; మత్త 18:15-17 ; 2 యోహాను 10-11 ; 2 థెస్స 3:14-15 ; తీతు 3:10-11).

రెండవది, సంఘము ద్వారా సర్వలోకమునకు పరిచర్య చేయుట: క్రైస్తవులు ఈ లోకంలోనే నివసిస్తారు, కాని లోకులుగా జీవించరాదు (యోహాను 8:23 ; 15:19 ; 17:15-18). నీటి మీది పడవను చూడండి. పడవ నీటిలో ఉండాలే కాని నీరు పడవలో ఉండకూడదు. అలాగుననే క్రైస్తవులు లోకములో ఉండవలసిన వారే గాని లోక పాపములు క్రైస్తవునిలో ఉండకుండా చూసుకోవాలి (2 కొరింథి 6:14-17). మన జీవితాలు లోకానికి ప్రకాశించు వెలుగు కావాలి. నీతి మార్గమునను సరించు ఒక మాదిరి కావాలి (మత్త 5:13-16 ; 1 పేతురు 2:12; 3:15-16 ; ఫిలిప్పి 2:15). క్రైస్తవులు లోకములో పాప దోషములను ఎదుర్కొని పోరాడు దేవుని సైన్యమైవున్నారు (2 కొరింథి 10:3-5 ; ఎఫెస్సి 6:10-17). మనము దౌర్జన్యముగా దోషమార్గమును అనుసరింపక శ్రమలను ఎదుర్కొని సువార్తను ప్రకటించుచు లోకానికి మంచి మాదిరిని చూపించాలి (మత్త 28:19-20 ; 1కొరింథి 9:16). పౌలు నొక్కిచెప్పాడు. "ఆ సమాధాన పర్చు పరిచర్యను మాకు

అనుగ్రహించెను ... కావున దేవుడు మా ద్వారా వేడుకొనునట్లు మేము క్రీస్తుకు రాయబారులమై దేవునితో సమాధానపడుడని క్రీస్తు పక్షముగా మిమ్మును బ్రతిమాలు కొనుచున్నాము" (2 కొరింథి 5:18-20).

క్రైస్తవులు కాని వారు, సంఘములోని తప్పిదాలను వెలుగు లోనికి తెచ్చి బహిర్గత పర్చుట సర్వసాధారణ విషయము. తప్పు చేసి మోసపోవుటకు అస్కారం కల్గిన మనుష్యులచేతనే కదా సంఘము నిర్మించబడినది. అందువలన సంఘము పరిపూర్ణత కల్గినది కాదు. తాము పరిపూర్ణులము కామని క్రైస్తవులకు సహితం తెలుసు. అయితే వారికి యేసు క్రీస్తు మాత్రమే పరిపూర్ణుడు అని తెలియును. క్రైస్తవ్యాన్ని నిందించే వారు బలహీనులైన క్రైస్తవులను కాకుండా క్రీస్తునే చూడవలసి ఉంటుంది. ఒకడు, క్రైస్తువులు చేసిన ఎన్నో తప్పులను లెక్కలోనికి తీసుకొని విచారించునప్పుడు, ఆ తప్పులు చేసిన వ్యక్తులను బట్టి కాక సంఘము చేసిన మంచిపనులను పరిగణలోనికి తీసుకోవాలి. యదార్థమైన క్రీస్తు సంఘమునకు అబద్ధ బోధకులద్వారా క్రైస్తవులు కాని వారి ద్వార ఎక్కువ హాని జరుగుచున్నది. వీరు తమ అవినీతి కార్యాలను సమర్థించుకొనుటకు క్రీస్తు నామమును వాడుకొనుచున్నారు. ప్రార్థన, దయాళుత్వము, కుటుంబ విలువలను కాపాడుట, బోధించుట, దాతృత్వ క్రియలు, యిలా ఎన్నో లెక్కింపలేనన్ని మంచి పనులను ఎన్నో క్రైస్తవ విశ్వాసులు చేస్తున్నారు. ఈ లోకంలో సంఘమంతయు మంచి వారిచే నింపబడి యున్నది. ప్రతి క్రైస్తవునికి ప్రతీ సంఘమునకు అభివృద్ధి పొందుటకు చోటు కలదు. మనుష్యులను పరలోకమునకు దారి చూపుటకు సంఘము వెలుగుతో నిండిన కొండమీదనుండు పట్టణమును పోలియున్నది (మత్త 5:14-16).

# ఆరాధన

సంఘము యొక్క పని కేవలము తన కొరకు, లోకుల కొరకు మాత్రమే కాదు గాని దేవుని ఆరాధించునట్లు చేయు కర్తవ్యమై ఉన్నది. ఆరాధన అనగానేమి? దేవుని సేవించడంద్వారా ఆరాధనను నువిశేషముగా వివరించవచ్చును (రోమా 12:1-2). మనము జీవితాంతము వరకు దేవుని సేవించుటలో గడపాలి అనే సత్యమును కనుగొన్నాము (కొలస్సి 3:17) వారానికి ఒకటి కాని రెండు గంటలు కాని ఆరాధించుటకు కేటాయించి, మిగతావారమంతయు దేవుని మరచి లోకులతో కలిసిపోరాదు. మనం చేసే ప్రతి పని దేవుని చిత్తానుసారమై దేవునికి మహిమ కలిగించే విధంగా వుండవలయును. ఈ భాగంలో ఆరాధన గూర్చి సవివరంగా చర్చించుటలేదు. కాని క్లుప్తమైన బావమేమనగా, దేవుడిగా ఆయన మననుండి ఘనతా మహిమ ప్రభావములను పొందాలని కోరుటయే . ఆరాధన అనునది దేవునికి చెందినది. ఆరాధన అను అర్థం వచ్చు ఒక గ్రీకు పదమును నూతన నిబంధనలో సాష్టాంగపడి మ్రొక్కుట, నమస్కారం చేయుట, దేవుని యెదుట సాగిల బడి పూజించుటగా తర్జుమా చేయబడినది. (మత్త 2:2, 8, 11 ; 4:9, 10 ; యోహాను 4:23-24 ; 1 కొరింథి 14:25 ; ప్రక 4:10 ; 5:14). ఆరాధన అనగా దేవుని మహిమ పర్చుట, స్తుతి స్తోత్రాలు చెల్లించుట, దేవుని పూజించుట, దేవుని మహిమ పరుచు నిమిత్తము పరలోకములో నుండు పరిస్థితిని గమనించుము. దీని ద్వారా ఆరాధన యొక్క సహజ స్వభావమును తెల్సుకొనగల్గుతాము (ప్రక. 4:1 - 5:14

; యెషయా 6:1-5 ; 56:7 ; మత్త 21:13). దేవుడు స్వార్థపరుడని, ఆయన గౌరవమును కాపాడుట కొరకు మనం ఆరాధించునట్లు ఉపయోగించుకుంటాడు అని తలంచవద్దు (అ.కా. 17:24-25 ; కీర్తన 50:10-12). మన మేలుకొరకే దేవుని ఆరాధించాలని ఆయన ఆజ్ఞ. మన ఆత్మీయ స్థితిని పరిపూర్ణము చేసుకొనుట కొరకు మనము ఆరాధించ వలసియున్నది. దేవుని ఆరాధించుట ద్వారా మనకు మనము సహాయము పొందుతూ ఇతరులను ప్రోత్సహిస్తున్నాము.

ఏలయనగా దేవుడు సర్వాంతర్యామి, క్రైస్తవ ఆరాధన ఏ చోటనుండైనా చేయవచ్చును. దేవుని ఆరాదించుటకు ఒక ప్రత్యేకించబడిన స్థలము గాని, కట్టడముగాని అవసరము లేదు (యోహాను 4:19-24). అద్దె ఇంటిలోగాని, గృహములలోగాని, ప్రకృతి ప్రసాదించిన బహిరంగ ప్రదేశములలో గాని, లేదా సంఘముయొక్క కట్టడమునందు ఆరాధించవచ్చును (రోమా 16:5 ; 1 కొరింథి 16:19 ; కొలస్సి 4:15 ; అ.కా. 2:46 ; 5:42 ; 16:13 ; 20:7-8). క్రైస్తవ ఆరాధన అనునది బాహ్య సంబంధమైనది కాదు. కాని మన హృదయాలను భక్తి పూర్వకంగా దేవునికి సమర్పించడమైయున్నది. ఈ విధంగానే మన జీవితాలను శుద్ధి చేసుకొని దేవునికి అంగీకారమైన ఆరాధన చేయాలి (కీర్తనలు, 15:1-5 ; 24:3-4 ; మత్త 5:8). దేవుడు ఆత్మ స్వరూపి కనుకనే మన ఆరాధన హృదయము నుండి పొంగాలి. యేసు ఇలా చెప్పాడు "దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను ఆరాధించవలెను (యోహా 4:24). "నీవు క్రైస్తవుడవై యుండి సత్యమునకు లోబడిన సంఘమును నీవు కనుగొననట్లైతే నీవు కుటుంబ సభ్యులతో, స్నేహితులతో కూడి నీ గృహమందు ఆరాధించవచ్చును.

మొదటి శతాబ్దపు సంఘము, వారమునకు మొదటి దినమైన ఆదివారమున దేవున్ని ఆరాధించేవారు (అ.కా. 20:5-7; 1 కొరింథి 16:1-2). యూదులు ఏడవ దినమైన శనివారము, లేదా సబ్బాతు దినమున ఆరాధించేవారు. కాని క్రైస్తవులు వారి సంప్రదాయాలను పాటింపలేదు. వారములో మొదటి దినమున ప్రభువు పునరుత్థానుడై లేచినాడు కనుక ఇది ప్రభువు దినముగా, క్రైస్తవులు కూడి ఆరాధించు దినముగా గుర్తింపునొందియున్నది (ప్రక. 1:10 ; మత్త 28:1 ; మార్కు 16:1-2). క్రైస్తవులు ఆరాధించుటకు సంబంధించిన కార్యములను చాలా వరకు ఏరోజైన జరిపించవచ్చును. అందులో తప్పేమియు లేదు. ఒంటరిగా కూర్చొని చదువుట వలన, ప్రార్థించుట వలన నీవు ఆత్మీయంగా ఎదగగలవు (మత్త 6:6). చాలా మంది క్రైస్తవులు గృహములలో గాని, ఇతర ప్రదేశములలో కాని, కూడుకొని క్రైస్తవ కీర్తనలను పాడుకుంటారు దేవుని ప్రార్థిస్తారు బైబిలును ధ్యానం చేస్తారు, మరియు క్రైస్తవ సహవాసమందు కలుస్తారు (అ.కా. 2:46, 5:42). నీవు ఆశించినంత స్థాయిలో క్రైస్తవులతో సహవాసము చేయగలవు కాని ఆదివారం రోజున ఆరాధించుటకు క్రైస్తవులతో కూడిక జరుపుట మానకుము. అనారోగ్యముతో బాదపడుచున్నపుడు తప్ప మరి ఏ కారణము చేత కూడా ఆరాధనలో పాలుపొందకుండా ఉండకుము (హెబ్రీ 10:25). ఆరాధన ద్వారా, క్రైస్తవ సహవాసము ద్వారా ప్రతి నిత్యము వచ్చే ప్రోత్సహకాలు నీకు చాలా అవసరమై యున్నవి.

ఆదివారమున చేయు ప్రతి పని భక్తితో దినమంతయూ ధ్యానించుట అని దీని అర్థము కాదు. ఒకరినొకరు హెచ్చరించుకుంటూ,

ప్రోత్సహింపబడాలని ఈ కూడిక యొక్క ముఖ్య ఉద్దేశ్యము (1 తిమోతి 4:13 ; 1 కొరింథి 14:19, 26). క్రైస్తవులు ఆరాధించు సమయమున కీర్తనలు ఆలపిస్తారు. కొన్ని కీర్తనలు దేవుని, క్రీస్తును ఆరాధించుటకు స్తోత్రములు చెల్లించుటకు ఉద్దేశించినవి. మరికొన్ని కీర్తనలు ఒకరినొకరు ఉపదేశించుటకు ఉద్దేశించినవైయున్నవి. (ఎఫెస్సీ 5:19-20 ; కొలస్సీ 3:16 ; అ.కా. 16:25 ; 1 కొరింథి 14:15). క్రైస్తవ ఆరాధనలో బైబిలు చదువుట ఒక అంశమై యున్నది. తద్వారా ఆత్మీయ ఆహారాన్ని సమకూర్చుకో గలవు (ప్రక. 1:3 ; 1 తిమో 4:13 ; 1 థెస్స 5:27). బోధించుట ఉపదేశములు, హెచ్చరించుకొనుట ఇవన్నియు బైబిలు పై ఆధారపడి యున్నవి. ఇవన్నియు క్రైస్తవునిగా ఎదుగుటకు ఉపయోగపడు అంశములలో ప్రాముఖ్యమైనవి (1 తిమో 4:13-16 ; 5:17 ; 2 తిమో 2:1-2 ; 3:10, 16 ; అ.కా. 20:20-21 ; యాకోబు 3:1). కూడిక అనగా సహవాసం చేయు సమయము. సహ క్రైస్తవునితో కలిసి యుండుట. మన సహజభక్తి యందు ఇతరులతో పాలుపొందుట (రోమా 12:3-8, 15 ; 16:16 ; 1 కొరింథి 16:20 ; 1 యోహాను 1:3-4).

సహజంగా సంఘము యొద్ద కొంత సొమ్ము నిలువచేయబడి యుంటుంది. ఇట్టి ధనము దాతృత్వపనులకు, పెద్దలకు సహాయం చేయుటకు గాను వివిధ రకాలుగా ఉపయోగించుటకు పనిచేస్తుంది (రోమా 12:13 ; 15:25-27 ; 1 కొరింథి 9:1-14 ; 2 కొరింథి 8:1-9:15 ; హెబ్రి 13:1-3 ; 1 తిమోతి 5:3-18 ; యాకోబు 1:27). క్రైస్తవులు చందాలు యిచ్చుటకు ఆదివారము సరియైన దినమైయున్నది (1 కొరింథి 16:2). అలా చేసిన యెడల ఒకరియందు ఒకరు ఐక్యత కలిగి

సహవాసము చేసినవారు అవుతారు. (అసోసియేషన్) సహవాసము (కమ్యూనికేషన్) ఐకమత్యము, (ఫెలోషిప్) సహచర్యము అను ఈ పదములకు గ్రీకు పదము ఈ విధమైన అర్ధమునిస్తుంది. ధారాళము (జెనరాసిటి) సహచర్యము, (ఫెల్లో - ఫీలింగ్) పాల్గొనుట, (పార్టిసిపేషన్) ఇవి "సహచర్యమునకు, ఐకమత్యమునకు సూచనలు." యూదులు పదవ వంతు ఇచ్చుట అనే సంప్రదాయాన్ని కలిగియున్నారు. (2 కొరింథి 8:3 ; 9:13 ; రోమా 15:26 ; హెబ్రి 13:16). అయితే క్రైస్తవుడు వర్ధిల్లిన కొలది హృదయంలో నిశ్చయించిన ప్రకారము ఇచ్చు అవకాశము కలిగియున్నాడు (1 కొరింథి 16:1-2)

సంఘమునందు కాని వ్యక్తిగత ఆరాధనయందు కాని, ప్రార్ధన ప్రాముఖ్యతను కలిగియున్నది. దేవుడు ఉన్నాడనియు, మన ప్రార్ధన ఆలకించగలడని, మనలను ప్రేమిస్తాడని, ప్రార్ధనలకు జవాబు ఇస్తాడని క్రైస్తవుడు విశ్వసిస్తాడు. ఎల్లప్పుడు మనం కోరిన ప్రతీది దేవుడు అనుగ్రహింపడు. మరీ ముఖ్యముగా మనకు అవసరం లేనట్టిది అనుగ్రహింపడు. ఆత్మీయ ఎదుగుదలకు కావాల్సినది మాత్రము నిర్ణీత సమయములో మనకు అనుగ్రహిస్తాడు (రోమా 8:28). ప్రతి వ్యక్తి ప్రతి రోజు ప్రార్ధించే అలవాటును అలవర్చుకోవాలి (1 థెస్స 5:17; రోమా 12:12; కొలస్సి 4:2; లూకా 18:1). ప్రార్ధనా జీవితమునకు ఆటంకమగు కుటుంబ కలహాలకు దూరంగా వుండగలగాలి (1 పేతురు 3:7). దుష్టుని నుండి దూరంగా వుండాలి (మత్త 6:14 ; ఎఫెస్సి 4:32). కీడు చేయుట, పశ్చాత్తాపము కలిగి యుండకుండుట (కీర్తనలు 66:18 ; యెషయా 1:15), పాపమును ఒప్పుకొనకపోవుట (1 పేతురు 3:12),

దేవునియందు అవిశ్వాసులుగా ఉండుట (యాకోబు 1:6-8) మరియొక విధంగా నీవు మంచి నైతిక విలువలు గల జీవితమును గడుపుటకు, వివిధ కార్యక్రమములు నీ ప్రార్ధనలకు తోడుగా వుంటాయి (కీర్తనలు 24:3-4). విధేయుత కలిగిన సద్భావన (1 యోహాను 3:21-22), గౌరవభావము (మత్త 6:9), దీనత్వము దేవుని యందు విశ్వాసము (మత్త 21:22 ; మార్కు 11:24), నిష్కపటముగా (మత్త 6:5-6 ; కీర్తన 17:1), కృతజ్ఞతాపూర్వకమైన మనస్సు (కొలస్సి 4:2 ; ఫిలిప్పి 4:6), ప్రార్ధించుటలో ప్రభువు మాదిరిగా యున్నాడు (యోహాను 17:1-26 ; మత్త 14:23 ; 26:36 ; లూకా 5:16 ; 6:12 ; 9:28) ప్రార్ధించుట గురించి చాలా బోధించియున్నాడు (లూకా 11:5-13 ; 18:1-8), యితరులు చేయులాగున (1 థెస్స 5:16-25 ; 1 తిమోతి 2:1-8 ; యాకోబు 5:13-18). ప్రార్ధించుట ఎలాగో యేసు ప్రభువు యొద్దనుండి నేర్చుకొనుటకు శిష్యులు ఎంతో అసక్తి కలిగియుండిరి. యేసు ప్రభువు ప్రార్ధన పరిపూర్ణత కలది. ఒకడు ప్రార్ధించుటకు కావల్సిన అంశములన్నియు పొందుపర్చబడి పరిపూర్ణత చెందినదైయున్నది.

> "పరలోకమందున్న మా తండ్రి, నీ నామము పరిశుద్ధ పరచబడుగాక, నీ రాజ్యము వచ్చుగాక, నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లును, భూమి యందును నెరవేరును గాక, మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము, మా ఋణస్థులను మేము క్షమించి యున్న ప్రకారము మా ఋణములు క్షమించుము" (మత్త 6:9-13 ; లూకా 11:1-4).

ప్రభు రాత్రి భోజనము అనునది యేసును మహిమ పరచుటకై, ఆయనను జ్ఞాపకము చేసుకొను ప్రక్రియ, పస్కా పండుగ రోజున శిష్యులందరితో కలిసి భోజనము చేయుచుండగా ప్రభువు దీనిని స్థాపించెను (మత్త 26:17-30 ; మార్కు 14:22-24 ; లూకా 22:14-23 ; 1 కొరింథి 11:23-26). "నన్ను జ్ఞాపకము చేసుకొనుటకై దీనిని చేయుడని చెప్పెను", అని యేసు తనను వెంబడించువారికి చెప్పెను (1 కొరింతి 11:24-25) ప్రభురాత్రి భోజనము యొక్క ఉద్దేశ్యము ఏమనగా, యేసు మరణ, సమాధి, పునరుత్థానములను జ్ఞాపకము చేసుకొనుటయే (1 కొరింథి 11:24-26). మన కడుపు నింపుకొనడానికి ప్రభు రాత్రి భోజనమును ఒక పండుగలాగున, ఒక ఉత్సవము లాగున చిత్రీకరించవద్దు (1 కొరింథి 11:34). ధ్యానించుట, స్వపరీక్ష, ఆరాధించుటయే దీని ముఖ్య ఉద్దేశ్యము ( 1 కొరింథి 11:27-28). ఇతర విశ్వాసులతో ఐక్యత కలిగి సహవాసము చేయుట కొరకు (1 కొరింథి 10:16-17, 11:29-33). రొట్టె, ద్రాక్షారసములు, ప్రభువు యొక్క శరీరమును, రక్తమును సూచిస్తున్నాయి. మనము ఉపయోగించు రొట్టె పులియని రొట్టె అయి వుండాలి. ఇచ్చట పులి పిండి పాపమును సూచిస్తుంది. పరిపూర్ణంగా తనకు తాను అర్పించుటకు మన ప్రభువు నిష్కపటుడు గనుక ఆయన యోగ్యుడు, పులియని రొట్టె క్రీస్తును ఏ కళంకము లేని గొర్రెపిల్లనుగా గుర్తు చేస్తుంది (1 కొరింథి 5:7 ; మార్కు 14:1). ప్రభు రాత్రి భోజనమును జ్ఞాపకము చేసుకొనుట ద్వారా మన జీవన విధానంలో పాపము చేయకుండునట్లు నిత్యము పోరాడగలుగుతాము (1 కొరింథి 11:27-32). ద్రాక్షరసము ప్రభువు మన కొరకు చిందించిన రక్తమును గుర్తు చేస్తుంది. ఆదివారము రోజున

క్రైస్తవులందరు సంఘముగా కూడుటకు, ఐక్యంగా వుండుటకు, క్రైస్తవులందరు ప్రభు రాత్రి భోజనమున పాలు పొందవల్సినవారై యున్నారు (1 కొరింథి 10:16-17). యేసు పునరుత్థానుడై యింకా మనమధ్యనే సజీవంగా ఉన్నాడని ఇది జ్ఞాపకం చేస్తుంది (1 కొరింథి 11:26). ఆదిమ సంఘమువారు ఆచరించినట్లు మనము ఆచరించినచో మనము కూడా ప్రభువు సంఘమై వుంటాము (అకా. 20:5-7 ; 1 కొరింథి 16:1-2).

రోమన్ క్యాథలిక్ వారు ప్రభు రాత్రి భోజనమును "మాస్" అని పిలువబడు ఉత్సవముగా జరుపుకుంటారు. ఇది ట్రాన్సబ్‌స్టాన్షియేషన్ అను తప్పుడు సిద్ధాంతంతో ముడి పడియున్నది. పులియని రొట్టె మరియు ద్రాక్షరసమును ఆచరించునప్పుడు సహజమైన క్రీస్తు శరీరము రక్తముగా మార్పుచెందినదని వారి విశ్వాసము. ఈ ఉత్సవము రోజున ఆయన మళ్లీ అర్పించబడతాడని వారి విశ్వాసము యేసు ప్రభువు, శ్రమలు, మరణము, అన్నియూ మరోసారి ఇక్కడ జరుగు సంఘటన అని వారి నమ్మకము. అయితే దానికి భిన్నంగా నూతన నిబంధన బోధిస్తుంది (హెబ్రీ 7:27 ; 9:12 ; 24-28 ; 10:10-14 ; రోమా 6:9). యేసు ప్రభువు మళ్ళీ మళ్ళీ అర్పించబడలేదు. యేసు ప్రభువు రొట్టెను గూర్చి ద్రాక్షారసమును గూర్చి మాట్లాడుతూ "తీసుకొని తినుడి ఇది నా శరీరము", "మీరందరు త్రాగుడి ఇది నా రక్తము" (మత్త 26:26-28). ఆయన అలంకార రూపముగా మాట్లాడుచున్నాడు. అది స్పష్టంగా ఆయన శరీరమని, ఆయన రక్తమని అర్థము కాదు కాని, ఆయన రొట్టెను ద్రాక్ష రసమును పట్టుకున్నాడు కావున అలా సంబోధించాడు. ఈ వివరణ కూడా యితర వాటి లాగున అలంకార రూపంగా అర్థంచేసుకోవాలి

(యోహాను 10:7, 14 ; 15:5 ; మత్త 5:13-14). ట్రాన్సబ్‌స్టాన్షియేషన్ అనగా ఒక రూపములో నుండి మరొక రూపములోనికి మార్పు చెందుటకు బదులు, మనము ఆరాధించుటకు సంఘముగా కూడి యున్నపుడు, క్రీస్తు ఆత్మీయంగా మనందరిలో కలిసి వున్నాడు అని క్రైస్తవులు విశ్వసిస్తారు (మత్త 18:20). ఆయన మనతోనే వున్నాడనుటకు రొట్టె, ద్రాక్షారస పాత్ర సంకేతాలుగా కనబడుచున్నవి. పాప విమోచన కొరకు కలువరి కొండమీద సిలువ మరణమును, శ్రమలను పొంది అర్పింపబడుట శరీరమునకు, రక్తమునకు సాదృశ్యమైయున్నది.

ఆరాదన క్రమమును ఏవిధంగా నిర్వహించాలో నూతన నిబంధన నిర్దేశించుట లేదు కాని సంఘముగా గృహాలలో కాని, ప్రార్ధనా స్థలములో కాని కూడి ఆరాధించునపుడు పురుషులకు కొన్ని ప్రత్యేకమైన నాయకత్వబాధ్యతలు అప్పగించబడుతాయి (అకా. 1:26-27 ; 2:18 ; 3:16 ; 4:7, 1 కొరింథి 11:2-16 ; 14:33-36 ; గలతి 3:28 ; ఎఫెసి 5:21-33 ; కొలస్సి 3:18-19 ; 1 తిమోతి 2:1-15 ; 3:1-13 ; 1 పేతురు 3:1-7). సరియైన దృక్పధము కలిగి ఆరాధన చేయుట మంచిది. సత్యమునను సరించి క్రమపద్ధతిలో జరిపించవలయును (యోహాను 4:24 ; 1 కొరింథి 14:40). ఆరాధన అనునది దేవునికి భక్తి, ఘనత, మహిమ, ప్రభావములు దేవుని సంతోషపెట్టునట్లుగా ఉండాలి. సహ క్రైస్తవులతో కూడి మనము మొదటిగా ప్రార్ధన చేస్తాము, తర్వాత పాటలు మరియు ఇంకొన్ని ప్రార్ధనలు చేస్తాము, ఒకరు అందరికి వినవడులాగున లేఖన భాగమును చదివి వినిపిస్తారు. మరొకరు బోధించుటకు సామర్ధ్యం ఉన్నట్లైతే వాక్యమును బోధించాలి. ప్రార్ధనలు,

కీర్తనలతో కూడి ప్రభురాత్రి భోజనం ఆచరించి సంఘ పరిచర్యకు అవసరమగు చందాలు ప్రోగుచేయాలి. అదేవిధముగా ఏవైనా ప్రకటనలు వున్నచో అందరికి తెలియపర్చవచ్చును. ఉదాహరణగా : ఒకడు అనారోగ్యముతో ఉండి ప్రార్ధనలు కోరవచ్చును. ఆరాధనను ప్రార్ధనతో ముగించవచ్చును. ప్రార్ధన, పాటలు, లేఖన పఠనము, బోధించుట, ప్రభురాత్రి భోజనము, చందాలు ఇచ్చుట, ఇవన్నియూ క్రైస్తవులు ఆదివారమున సంఘములో నిర్వహించు ఆరాధన అంశములై యున్నవి.

# భవిష్యత్తు

ఈ సృష్టి ఆరంభమును కలిగియున్నది. (ఆ.కా. 1:1) మరియు క్రీస్తు రెండవ రాకడ సమయమందు అంతము కలదని నమ్ముతారు. క్రీస్తు రెండవ రాకడ యందు ప్రతి యొక్కడు దేవుని యెదుటను, క్రీస్తు యెదుటను తీర్పు తీర్చబడుదురు. తీర్పునొందిన తర్వాత ప్రతి వారు వారి వారి క్రియలను బట్టి పరలోకమునకు గాని, నరకాగ్నికి గాని పంపివేయబడుదురు. చరిత్రలో జరుగు క్రియలన్నియు దేవుని సార్వభౌమాధికారము చేత ఆయన చిత్తానుసారముగా జరుగును. ఈ లోకములో ప్రతీ దాని లక్ష్యము యేసు క్రీస్తును ప్రభువుగా మహిమపర్చుట కొరకే (ఫిలిప్పి 2:9-11 ; కొలస్సి 1:16). జీవము దేవుని యొద్ద నుండి కలుగును. అలాగుననే నిరీక్షణ నిత్యజీవము పూర్తిగా ఆయన పైనే ఆధారపడి యున్నది. (1 తిమో 6 : 16) నీవు ఈ దైవ నిర్ణయమునకు సరిపోయావా? రాబోవు కాలంలో ఏమి సంభవించునో తెలుసుకొనుటకు శ్రద్ధ కనపర్చుము (కీర్తనలు 90:12; యాకోబు 4:14 ; మత్త 16:26).

మనమందరము మానవమాత్రులమయినందున ఏదో ఒక రోజున మరణమును ఎదుర్కొనవలసిందే జనన, జీవన, మరణ పరంపరలో ఆత్మలు, పునర్జన్మ చెందుతాయని గాని, దేహాంతరము చెందుతాయని గాని, బైబిలు బోధించుట లేదు (హెబ్రి 9:27). మనము నాశనం లేని వారము. ఏలయనగా మనము ఆత్మ సంబంధులము, మనము మరణించిన తర్వాత కూడా జీవించ గలము (2 కొరింథి 5:1 ; 2 పేతురు 1:13-14). ఆత్మీయంగా చూసిన యెడల మన శరీరములను ఆత్మ విడిచిపెట్టినప్పుడు మరణము సంభవించును (యాకోబు 2:26). మనకు సహజముగా మరణము అంటేనే భయము, కాని సువార్త నిరీక్షణను ఇస్తుంది. ఇది మరణ భయమును అధిగమించుటకు తోడ్పడుతుంది (కీర్తన 39:5 ; రోమా 7:24 ; హెబ్రి 2:15 ; 1 కొరింథి 15:26 ; ఫిలిప్పి 1:21-23). మరణము తర్వాత కలుగు జీవమును గూర్చి పాత నిబంధన అంతగా తెలియజేయుటలేదు కాని ఈ బాధ్యతను యేసు ప్రభువునకును, నూతన నిబంధనలోని లేఖనములకు వదిలి వేయబడినది. పౌలు ఇలా చెప్పాడు "క్రీస్తు యేసు మరణమును నిరర్థకము చేసి జీవమును అక్షయతను సువార్త వలన వెలుగులోనికి తెచ్చెను" (2 తిమోతి 1:10). "ఈ క్షయమైనది అక్షయతను ధరించుకొనినపుడు ఈ మర్త్యమైనది, అమర్త్యతను ధరించుకొనినపుడు విజయమందు మరణము మ్రింగివేయబడెను అని వ్రాయబడిన వాక్యము నెరవేరును" (1 కొరింథి 15:54-57).

మరణ సమయమునకు, తీర్పు దినమునకు మధ్యలోనున్న ఆత్మ యొక్క స్థితి యెట్టిది? దీనినే "మధ్యస్త స్థితి" అని పిలుస్తారు. ఈ సమయమందు ఆత్మ నిదురపోయి క్రీస్తు రెండవ రాకడ సమయమందు

తిరిగి మేల్కొంటుంది అని కొంతమంది చెబుతుంటారు. కాని బైబిల్ మాత్రం మరణించిన వారిని సంబోధించుటకు నిద్ర అను పదమును వాడుట జరగలేదు. సజీవముగా వుండు వారికి మరణించిన దేహము ఎలా కనిపిస్తుంది అని వివరించుటకే ఈ పదము వాడబడినది (1 థెస్స 4:13). భౌతికముగా ఈ లోకమునకు దూరంగా వున్న వ్యక్తి గాఢ నిద్రలో యున్నాడు (ప్రక. 14:13). మరికొన్ని లేఖన భాగాలు మరణించిన వారి ఆత్మలు మరణించిన తర్వాత కూడా నివసిస్తాయని చెబుతున్నాయి (2 కొరింథి 5:8; లూకా 16:19-31). మరణించిన ఆత్మలన్నియు (హేడీస్) పాతాళంలో చేర్చబడతాయి (లూకా 16:26). పాతాళము రెండు భాగాలుగా విభజించబడినది. అందులో ఒక స్థలము పరదైసు అక్కడ రక్షింపబడిన నీతిమంతుల ఆత్మలు వేచియుంటాయి (లూకా 23:39-43, అకా. 2:27). చెడ్డవారు త్రోయబడు ప్రదేశమును యాతన స్థలము అని అంటారు. ఇది నశించిపోయిన వారికొరకు ఏర్పరచబడిన స్థలము (లూకా 16:23). మన మరణమునందు నిత్యత్వపు ముద్ర వేయుట జరుగుతుంది. ఒకసారి మరణించిన తర్వాత పునఃర్జన్మ లేదని లేఖనములు బహిర్గతపరుస్తున్నాయి. పరలోకమునకు ప్రవేశించుటకు ముందు, క్రైస్తవులందరు (పర్గెటరి) పాప విమోచనము కొరకు శిక్షింపబడవలసి వుంటుందని ఎక్కడా లేఖనాలు తెలియచేయుట లేదు. నీవు మరణించినపుడు క్రైస్తవ విశ్వాసివై యుంటే మాత్రం యేసు క్రీస్తు అర్పణ వలన పాప విమోచన జరుగుతుంది (1 యోహాను 1:6-10). రోమను క్యాథలిక్కు వారి పర్గెటరి అను సిద్ధాంతము, పాప క్షమాపణ యేసు రక్తము ద్వారా లభిస్తుందను బైబిలు సిద్ధాంతమును తప్పుద్రోవ పట్టిస్తున్నది.

యేసు క్రీస్తు రెండవ రాకడ సమయమందు అంతం ఏర్పడుతుంది. క్రీస్తు రెండవరాకడ ఎప్పుడు సంభవించునో ఎవరికీ తెలియదు (మత్త 24:44). పరలోకమందున్న తన తండ్రికి తప్ప తనకు కూడా రెండవ రాకడ సమయం తెలియదని యేసు ప్రభువు చెప్పి యున్నాడు (మత్త 24:36). క్రీస్తు రెండవ రాకడ ఫలానా తారీఖున సంభవించునని క్రీస్తు రెండవ రాకడను మేము ముందుగానే సూచించగలమని చెప్పేవారిని గూర్చి జాగ్రత్తగా ఉండండి. క్రీస్తు తిరిగి వస్తాడని దేవుడు వాగ్దానము చేసియున్నాడు. దేవుడు ఆయన చేసిన వాగ్దానములను ఖచ్చితముగా నిలబెట్టుకొనును. కొంతమంది అల్పవిశ్వాసులు, మనం మాత్రము విశ్వాసులుగా కొనసాగాలి దేవుడు మానవుని తనకు విధేయుడుగా ఉండాలని కోరుతాడు. అయితే దేవుడు తన చిత్తాన్ని మాత్రమే జరిగించును (2 పేతురు 3:1-14). యేసు ఎప్పుడు తిరిగివచ్చునో మనలో ఎవరికి తెలియదు. మనము ఎల్లప్పుడు సిద్ధపాటు కలిగియుండుట మంచిది (మత్త 24:44). అంతిమ రెండవ రాకడ సిద్ధాంతము మనము పరిశుద్ధులుగా జీవించుటకు తోడ్పడుతుంది. పేతురు ఇలా వివరిస్తున్నాడు, "ఇవన్నియు ఇట్లు లయమై పోవునవి గనుక, ఆకాశములు రవులుకొని లయమైపోవునట్టియు, పంచభూతములు మహా వేండ్రముతో కరిగి పోవునట్టియు, దేవుని దినపు రాకడకొరకు కనిపెట్టుచు దానిని ఆశతో అపేక్షించుచు, మీరు పరిశుద్ధమైన ప్రవర్తనతోను, భక్తితోను, ఎంతో జాగ్రత్త గలవారై యుండవలెను" (2 పేతురు 3:11-12). ఏలయనగా క్రీస్తు రెండవ రాకడ రక్షణను మరియు క్రైస్తవులకు పరలోకములో నివాసమును గూర్చిన శుభనిరీక్షణను అనుగ్రహిస్తుంది (తీతు 2:13).

యేసు తన రెండవ రాకడలో తిరిగి వచ్చునపుడు అందరు మరణము నుండి లేపబడతారు. "దీనికి ఆశ్చర్యపడకుడి, ఒక కాలము వచ్చుచున్నది. ఆ కాలమున సమాధులలో ఉన్న వారందరూ ఆయన శబ్దము విని మేలు చేసిన వారు జీవ పునరుత్థానమునకును, కీడు చేసిన వారు తీర్పు పునరుత్థానమునకును బయటకు వచ్చెదరు" (యోహాను 5:28-29). మరణించిన వారందరూ తిరిగి లేపబడతారు, క్రీస్తు రెండవ రాకడ సమయమందు సజీవంగా వున్నవారంతా తీర్పు దినమున వారితో కలుపబడతారు, ఆ తర్వాత నిత్యత్వములోనికి ప్రవేశిస్తారు (1 థెస్స 4:13-18). పునరుత్థానమందు మన ఆత్మలు మన దేహములను కలుసినపుడు రూపాంతరము చెందుతుంది. మనము నాశనము లేని నూతన దేహములను కలిగియుంటాము (1 కొరింథి 15:35-57). ఆనూతన రూపము యొక్క సహజ స్వభావము మనకు తెలియనప్పటికి, యేసుని పోలి వుంటుంది అని మాత్రము తెలిసికొనగలము (1 యోహాను 3:2).

క్రీస్తు రెండవ రాకడ యందు మానవాళికి తీర్పు తీర్చబడుతుంది. దేవుడు మరియు క్రీస్తు ద్వారా తీర్పును పొందుతాము (యోహాను 5:22, 27 ; అ.కా. 17:30-31 ; రోమా 14:10 ; 2 కొరింథి 5:10 ; 2తిమోతి 4:1; హెబ్రి 12:23). మనము చేసిన క్రియలను బట్టి వాక్యము ఆధారంగా తీర్పునకు లోనవుతాము (ప్రక. 20:12, యోహాను 25:31-46 ; రోమా 2:6, 16). రక్షింపబడిన వారికి, నశింపబడిన వారికి మధ్య పెద్ద అగాధమేర్పడుతుంది (మత్త 25:31-46). రక్షణ పొందిన వారు ఇలా పిలువబడతారు, "నా తండ్రి చేత ఆశీర్వదింపబడిన

వారలారా రండి లోకము పుట్టినది మొదలుకొని మీ కొరకు సిద్ధపర్చబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి" (మత్త 25:34). నశింపబడు వారు ఇలా ఆజ్ఞాపించపబడతారు, "నన్ను విడిచి అపవాదికిని, వాని దూతలకును సిద్ధపర్చబడిన నిత్యాగ్ని లోనికి పొండి" (మత్త 25:41). తీర్పు దినమున క్రైస్తవ విశ్వాసి భయమునొందవల్సిన పని లేదు. మనము నశింపబడక నిత్యజీవము పొందుతాము (రోమ 8:1 ; మార్కు 9:41 ; లూకా 6:35).

"పరలోకమనునది" నిత్య సంతోషముతో కూడినది, దానిని దేవుడు తన బిడ్డలకు మాత్రమే ఇస్తాడు. పరలోకము సుందరమైనది, మానవ ఆలోచనలకు అతీతమైనది, మరియు సూచన పూర్వకంగాను, అలంకార రూపముగా, పరలోకమును గూర్చి వాక్యము ఇలా వివరిస్తుంది (ప్ర.క. 21:1-22:5 ; మత్త 22:1-14; ప్రక. 19:9).

అపోస్థలుడైన యోహాను పరలోక దృశ్యమును చూశాడు,

> "అప్పుడు ఇదిగో దేవుని నివాసము మనుష్యులతో కూడా యున్నది. ఆయన వారితో కాపురముండును. వారాయన ప్రజలై యుందురు దేవుడు తానే వారి దేవుడై యుండి వారికి తోడై యుండును ఆయన వారి కన్నుల ప్రతిబాష్పబిందువును తుడిచివేయును. మరణము యిక వుండదు. దుఃఖమైనను, ఏడుపైనను,వేదనైనను ఇక వుండవు. మొదటి సంగతులు గతించిపోయెనని సింహాసనము నుండి వచ్చిన గొప్ప స్వరము చెప్పుట వింటిని" (ప్రక. 21:3-4).

పరలోకమనునది మనము ప్రభువుతో కలసి ఉండే స్థలము కాబట్టే

అదెంతో సుందర ప్రదేశము (యోహాను 14:1-3 ; ఫిలి 1:23 ; 1 థెస్స 4:16, 17). అది గొప్ప విందుని తలపించే స్థలము. అపోస్థలుడైన యోహాను ఆ పరలోక ధర్శనాన్ని చూచినపుడు సింహాసనాసీనుడైన వాని యొద్దనుండి గొప్ప స్వరమును వినెను.

> మరియు స్ఫటికము వలె మెరియునట్టి జీవ జలముల నది దేవుని యొక్కయు, గొర్రెపిల్ల యొక్కయు సింహాసనము వద్దనుండి ఆ పట్టణపు రాజవీధి మధ్యను ప్రవహించుట ఆ దూత నాకు చూపెను. ఆ నదియొక్క ఈవలను, ఆవలను జీవ వృక్షముండెను. అది నెల నెలకు ఫలించుచూ పన్నెండ్రు ఆకులు కాయును. ఆ వృక్షము యొక్క ఆకులు జనములను స్వస్థ పరచుటకై వినియోగించును. ఇక మీదట శాపగ్రస్తమైనదేదియూ దానిలో వుండదు. దేవుని యొక్కయు, గొర్రెపిల్ల యొక్కయు సింహాసనము దానిలో వుండును. ఆయన దాసులు ఆయనను సేవించుచు. ఆయన ముఖ దర్శనము చేయుచుందురు. ఆయన నామము వారి నొసలయందుండును. రాత్రి ఇక నెన్నడూ వుండదు. దీప కాంతియైననూ, సూర్య కాంతియైననూ వారికక్కరలేదు. దేవుడైన ప్రభువే వారి మీద ప్రకాశించును. వారు యుగ యుగములు రాజ్యము చేయుదురు (ప్ర.కా. 21:3-4 ; 22:1-5).

నిత్య నాశనము పొందిన వారిని, క్రీస్తును విశ్వసించని వారి స్థితిని తెలియచేయుటకు "హెల్" నరకాగ్ని అను పదమును

ఉపయోగించుట జరిగినది. “హెల్” అను పదమునకు యెరుషలేము పట్టణము నందు చెత్త చెదారమును వేసి కాల్చివేయు స్థలమని మూలార్ధమును కలిగియున్నది. అది నిత్యము మండు చుండు స్థలము. ధూమము, అగ్ని, మురికి, దుర్గంధము, కుళ్ళు కలిగినట్టిది. మనము నిత్యాగ్నిలోనికి ప్రవేశించకుండునట్లు ఎప్పటికప్పుడు గుర్తుచేసే ప్రత్యక్ష దృశ్యమది. పరలోకమును వివరించినట్లుగానే నరకము కూడా అలంకార రూపంగా వర్ణించబడినది. నరకము చీకటితో నిండియున్నది. ఏలయనగా అది దేవుని నుండి విడదీయునది (మత్త 25:30 ; 2 పేతురు 2 :4 ; యూదా 13) యాతనా స్థలము (మత్త 25:30 ; ప్రక. 14:11) అది దూమాగ్ని గల ప్రదేశం (మత్త 13:42, 25:41 ; మార్కు 9:48 ; ప్రక్క 20:10-15) ఒకసారి నరకము లోనికి త్రోసి వేయబడితే అందులోనుండి తప్పించుకొనుట అసాధ్యము. అది శాశ్వతముగా నాశనం చేయునదైయున్నది. అందులో నిరీక్షణ లేదు (మత్త 25:10, 46 ; ప్రకటన 14:11). యేసు నరకము గూర్చి ఎందుకు అంతగా హెచ్చరించాడో సులువుగా అర్ధం చేసుకొనవచ్చును (లూకా 12:4-5 ; 13:28 ; మత్త 5:29-30 ; 10:28).

వెయ్యేండ్ల పరిపాలన మరియు ప్రవచనా సిద్ధాంతముల యందు జాగ్రత్త కనపర్చవలయును. ఈ సిద్ధాంతములన్నియూ, క్రీస్తు రెండవ రాకడను, యుగాంతమును గూర్చియు, తారీకులు నిర్దేశించు అంశాలు కలిగియుంటాయి. మరియు ఆ పాలనలో పరమానందమున్నదనియు, భూమి మీద క్రీస్తు వెయ్యేండ్లు పరిపాలిస్తాడనియు బోదిస్తాయి. దూతలు రహస్యముగా వచ్చుదురను ఆధారమేమియు లేదు. మరియు భూమి

మీద వెయ్యేండ్లు పరిపాలించుటకు తిరిగి రావటం జరగదు. అయితే క్రీస్తు వెయ్యేండ్ల పరిపాలనకు బదులు, క్రీస్తు తిరిగి వచ్చునపుడు తీర్పు దినమున మనమందరము మరణము నుండి లేపబడి నిత్యత్వమునకు ప్రవేశించుతాము (యోహాను 5:28-29 ; 1 థెస్స 4:13-17 ; హెబ్రి 9:28 ; ప్రక.1:7 ; 1 కొరింథి 15:23-24).

వెయ్యేండ్ల పరిపాలనా సిద్ధాంతమును బోధించువారు బైబిలుకు వ్యతిరేకంగా రెండు తప్పిదాలను చేయుచున్నారు. మొదటిది యేసు పరిపాలన భౌతిక సంబంధమైనదని తలంచుచున్నారు. కాని యేసు యొక్క రాజ్యము అయన రాజరికము ప్రస్తుత ఆత్మీయ పరిపాలనలో కన్పిస్తున్నాయి (యోహాను 18:36 ; రోమా 14:17). ప్రస్తుతము యేసు రాజాధిరాజు. మరియు దేవుని రాజ్యము స్థాపించబడి వున్నది (మత్త 3:2 ; 11:12 ; 12:26-28 ; మార్కు 9:1 ; లూకా 1:32-33 ; 16:16 ; అకా. 2:29-33 ; 7:56 ; ఎఫెస్సి 1:20 ; కొలస్సి 1:13 ; హెబ్రి 2:9 ; 12:28 ; ప్రక. 1:6, 9 ; 11:15). రెండవది కొన్ని లేఖన భాగముల నుండి లేఖనాలను సూచించి ఎప్పుడో నెరవేర్చబడినటువంటి ప్రవచనాలు పాలస్తీనాలో నేడు కొన్ని సంఘటనా రూపంలో జరుగుతాయని వాదిస్తారు. వారు లేఖన భాగములనుండి చూపించేది ఇశ్రాయేలీయుల బబులోను చెర విముక్తి, క్రీస్తు శకం 70వ సంవత్సరంలో యెరూషలేము పట్టణము నాశనము చెందుట, అను ఈ ప్రవచనాలు పూర్వము నెరవేర్చబడినవి (మత్త 24:1-28 ; మార్కు 13:1-23 ; లూకా 21:5-36). ప్రకటన గ్రంథమంతయూ ఇంకా సంభవించని ప్రవచనాలను గూర్చి తెలియజేస్తుందని వాదిస్తారు. కాని అందులోని ప్రవచనాలన్నియూ దాదాపుగా నెరవేర్చబడినాయి. మొదటి శతాబ్దంలో సంఘమును హింసించి పాడు చేసిన రోమా ప్రభుత్వమునకు దేవుడిచ్చిన

తీర్పే ఈ ప్రకటన గ్రంథము (ప్రక.17:1-2, 15-18). ఏలయనగా క్రైస్తవులు విగ్రహాలను రోమా చక్రవర్తిని ఆరాధించలేదు కనుకనే వారికి ఈ శ్రమలు (ప్రక. 1:9 ; 2:10, 13 ; 6:9-11 ; 7:9, 13-14 ; 9:20-21 ; 12:17 ; 13:5-6 ; 15:17 ; 14:9-13 ; 16:2, 5, 6 ; 17:6 ; 18:24 ; 19:2, 20 ; 20:4 )

# త్రిత్వము

త్రిత్వము అను పదము బైబిలు నందు ఉపయోగించబడలేదు. అయితే క్రైస్తవులు తరచు దేవుని గూర్చిన సిద్ధాంతమును వివరించునపుడు ఈ పదమును ఉపయోగిస్తారు. క్రైస్తవులు (మోనోథిష్టులు) ఏక దేవున్ని నమ్మువారు. అందుకే వారు ఒకే ఒక్క దేవున్ని మాత్రమే నమ్ముతారు. కొంతమంది ప్రజలు (పోలీథిష్టులు) బహు దేవుళ్ళను నమ్మువారు. వీరు వేలు, కోట్ల కొలది దేవతలను నమ్ముతారు (ద్వితియో 6:4 ; మార్కు 12:2, 9 ; 1 కొరింథి 8:4; యాకోబు 2:19) మన దేవుడు మూడు విధములుగా అవగా కుమారుడిగాను, తండ్రిగాను, పరిశుద్ధాత్మగాను. పిలువబడుతున్నాడు. వారిలో కొంత వ్యత్యాసము కన్పించినప్పటికిని ఐక్యత కల్గియున్నారు. యేసు క్రీస్తు దేవుడు అని ఇంతకుముందే తెలుసుకొని యున్నాము (యోహాను 1:1 ; 20:28 ; ఫిలిప్పి 2:6). ఆయన దేవుడు కనుక ఆరాధనకు పాత్రుడు (ప్రకటన 5:1-14). తండ్రి పరిశుద్ధాత్మలు కూడా ఇదే అర్హతను కలిగియున్నారని గ్రహించాలి.

తండ్రి దేవుడై యున్నాడు. ఆయనే దైవత్వము (కొరింథి 8:6 ; గలతి 1:1 ; ఎఫెస్సి 4:6 ; 1 పేతురు 1:2 ; యోహాను 6:27) పూర్తి

వివరణ ఇవ్వకుండగా దేవుడు అనే పదము బైబిలు నందు అయన మహిమను సూచించుటకు తరచుగా వాడబడినది. ఆయన లక్షణములను బట్టి గొప్ప వాడు. ఆయన కలిగియున్న మరి కొన్ని లక్షణములు క్రింద యివ్వబడినవి చూడండి. అయన తన మీద తను ఆధారపడు వ్యక్తి (యెషయా 40:13-14 ; కీర్తన 50:12 ; అ.కా. 17:25). నిత్యుడు (కీర్తన 90:2-4 ; ద్వితియో 32:40 ; యాకోబు 1:17), అయన ఆత్మ స్వరూపి (యోహాను 4:24 ; ద్వితియో 4:15 ; అకా. 17:29). సర్వశక్తిసంపన్నుడు (యెషయ 14:27 ; కీర్తన 2:4). సర్వజ్ఞాని (కీర్తన 147:5) మరియు సర్వాంతర్యామి (యెషయ 23:23-24 ; కీర్తన 139:7-12). తండ్రియైన దేవుడు ప్రేమా స్వరూపి (1 యోహాను 4:8 ; కీర్తన 118:1-29 ; రోమ 8:35-39). పరిశుద్ధుడు (యెషయా 6:3-5 ; కీర్తన 99:9 ; ప్రక. 15:4). కనికరము కలవాడు (ద్వితియో 4:31 ; కీర్తన 145:8), నీతిమంతుడు, న్యాయవంతుడు (యెషయ 5:16 ; కీర్తన 11:7), దేవుడు గొప్పవాడు, ఘనమైన వాడు, ఆశ్చర్యకరుడు, మన అరాధనకు పాత్రుడు (ప్రక. 4:1-7 ; మత్త 4:10 ; లూకా 4:8 ; ద్వితియో 6:13).

పరిశుద్ధాత్ముడు సహితము దేవుడే (అకా. 5:3-4 ; 6:19-20)లో గమనించండి. అననియ "పరిశుద్ధాత్మను" మోసపుచ్చుట వలన దేవుని మోసపుచ్చెను (1 కొరింథి 3:16, 17). పరిశుద్ధాత్ముడు సహితము దేవుని లక్షణాలను కలిగియున్నాడు (రోమా 8:2 ; యోహాను 16:13 ; హెబ్రి 9:14 ; కీర్తన 129:7). దేవుడు చేసే పనులన్నియు అయన చేయును (అకా. 1:2 ; కీర్తన 104:30 ; యోహాను 3:8 ;

16:8 ; రోమా 8:11 ; 2 పేతురు 1:21). దేవునితో సమానుడు (మత్త 28:19 ; 2 కొరింథి 13:13). ఘనత పొందును, దేవుడు మాత్రమే పొందు ఆరాధనను ఆయనకూడా పొందును (1 కొరింథి 3:16). పరిశుద్ధాత్మను వ్యక్తిత్వము లేనివాడుగా, ఒక పదార్థముగా భావించవద్దు. పరిశుద్ధాత్మునికి వ్యక్తిత్వము కలదు. వ్యక్తిగా అబద్దము చెప్పబడగలడు, బాధపడగలడు (అకా. 5:3-4 ; ఎఫెస్సి 4:30). పరిశుద్ధాత్మ క్రైస్తవులలో నివసించి పరిశుద్ధులుగాను, బలవంతులుగాను చేయును (అకా. 2:3,8 ; 5:32 ; రోమా 8:9-16, 26 ; 1 కొరింథి 3:16-17 ; 6:11 ; 19-20 ; 12:13 ; 2 కొరింథి 1:22 ; 5:5 ; గలతి 4:6; ఎఫెస్సి 1:13 ; 3:14-16 ; తీతు 3:5 ; 1 యోహాను 4:13 ; యూదా 19). పరిశుద్ధాత్మ యేసు క్రీస్తును గూర్చి సాక్ష్యమిచ్చుచూ మన పక్షమున విజ్ఞాపన చేయును (రోమా 8:26-27).

తండ్రీ, కుమారుడు, పరిశుద్ధాత్మలు. దేవుడుగా ఏకీభవించియున్నారు (యోహాను 10:30 ; మత్త 28:19 ; యోహాను 15:26 ; 1 పేతురు 1:2 ; 1 కొరింథి 12:4-6). పౌలు వారిని గురించి ఎలా వివరించుచున్నాడో గమనించుడి. "ప్రభువైన యేసుక్రీస్తు కృపయు, దేవుని ప్రేమయు, పరిశుద్ధాత్మ సహవాసమును మీకందరికిని తోడైయుండును గాక" (2 కొరింథి 13:13) అని చెప్పుట ద్వారా తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలను ఒకే దేవుడిగా గుర్తించుచున్నాడు. అయితే అద్వైత, అద్వైతుల మితవాదము నుండి త్రిత్వపు సిద్ధాంతము మినహాయించబడినది. క్రైస్తవులు బహుదేవుళ్ళను పూజించే వారు కారు. తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మయు సమానమని వారియందు ఏ భేదము లేదని వారు నమ్ముదురు. అందువలన క్రైస్తవులు బహుదేవతలను

నమ్మువారు కాదు. తండ్రి , కుమారుడు, పరిశుద్ధాత్మ, ముగ్గురూ వేరు వేరు దేవుళ్ళు అని నమ్మరు. ఈ యొక్క మితవాదములో ఏమైనా అర్థమున్నదా? ఇది దేవుని సంపూర్ణముగా అర్థము చేసుకొనుటకు మానవ భాషయందు మితవాద, హేతువాద, సామర్థ్యముల పరిమితులను తెలియజేస్తుంది. దేవుడు నిత్యుడు. దేవుని సంపూర్ణముగా అర్థము చేసుకొనుట మనకు సాధ్యము కాదు. గడచిన రెండు వేల సంవత్సరములలో ప్రపంచమందున్న గొప్ప పండితులు అందరు అర్థము చేసుకొనుటకు ప్రయత్నించినా, త్రిత్వపు సిద్ధాంతములో మూలార్థము ఇంకా రహస్యంగానే మిగిలియున్నది. తండ్రీ, కుమారుడు, పరిశుద్ధాత్మ కలిగిన ఒక దేవుడు ఉన్నాడు అని మాత్రము చెప్పగలము. దేవుడు అను పదములోనే తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మలు ఉన్నారు. ఈ ముగ్గురిలో ఏ ఒక్కరు లేకపోయినా దేవుడులేడు.

# పరిశుద్ధాత్ముడు మరియు అద్భుతములు

బైబిలు నందు పరిశుద్ధాత్మ శక్తిచే తన దాసుల ద్వారా దేవుడు ఎన్నో సూచక క్రియలను అద్భుతాలను చేసియున్నాడు. దేవుని వాక్యమును స్థిరపర్చుట సూచక క్రియల ముఖ్యోద్దేశ్యమైయున్నది (మత్త 9:4-5 ; 12:28-29 ; మార్కు 2:10-11 ; 16:17-20 ; లూకా 5:24 ; యోహాను 21:24-25 ; అకా. 2:32-33; 2 కొరింథి 12:12) మానవులకిచ్చిన గొప్ప రక్షణను సూచిస్తూ హెబ్రి రచయిత ఇలా తెలియచేస్తున్నాడు, "ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసినయెడల ఎలాగు తప్పించుకుందుము? అట్టి రక్షణ ప్రభువు

బోధించుటచేత ఆరంభమై దేవుడు తన చిత్తానుసారముగా సూచక క్రియలచేతను మహోత్కార్యముల చేతను నానా విధములైన అద్భుతములచేతను, వివిధములైన పరిశుద్ధాత్మ వరములను అనుగ్రహించుట చేతను, వారితో కూడా సాక్షమిచ్చుచుండగా, వినిన వారిచేత మనకు ధృడపర్చబడెను" (హెబ్రీ 2:3-4). క్రీస్తును గూర్చి దేవుని ఏర్పాటు తెలియబడిన తర్వాత, అద్భుతముల యొక్క ముఖ్య ఉద్దేశ్యము నెరవేర్చబడెను. మొదటి శతాబ్దము లోనే అధ్భుతములు, జరుగుట తగ్గు ముఖము పట్టినవని స్పష్టముగా తెలియచున్నది. రెండవ శతాబ్దములో అద్భుతాలు పూర్తిగా నిలచిపోయినవి.

మతవాదులు, క్రైస్తవులు, క్రైస్తవులు కాని వారు చేయు ఆధునిక వాదనలు, నూతన నిబంధన ఆరంభ కాలంలో జరిగిన యదార్థమైన అద్భుతాలతో పోల్చి చూసినట్లైతే వాటికి వీటికి ఎలాంటి పొందిక లేదు. స్వస్థతలుగా అభివర్ణించు ఆధునిక అద్భుతాలు కొన్ని సార్లు మానసిక వైద్యం మూలాన స్వస్థత సమకూరుతాయి. మరికొన్ని సమయములందు అసాధారణ సంఘటనలు జరుగును. కాని అవి స్వాభావికమైనవి కావు. మరికొన్ని స్వస్థతలు అద్భుతాలు కావు, అవి ప్రకృతి సిద్ధంగా జరుగునవని సులువుగా వివరించవచ్చును. ఇపుడు భాషలు మాట్లాడగలుగుచున్నాము అను వాదన నూతన నిబంధనకు సంబంధించినది కాదు. నూతన నిబంధనలో భాషలు మాట్లాడుట యనగా, ఇంతకు ముందు యెరుగని ఇతరుల స్వభాషను మాట్లాడుట (అ.కా. 2:6, 8). ఆధునికంగా భాషలు మాట్లాడుట అనే ప్రక్రియ వచ్చి రానివి వదురుటయే. భాషా పండితులు ఇది యదార్థ భాష కాదని చెప్తారు. విశేష గుణము, స్వభావమును తెలియజేయు వ్యక్తిగత చిహ్నాములుగా మనస్తత్వ శాస్త్రజ్ఞులు తెలియజేసెను.

ఆధునికంగా అద్భుతాలు చేస్తాము అని వినిపించు వాదనలు అన్నియూ అక్రమంగా మోసం చేయు మనుష్యుల వల్ల జరిగే దుశ్ప్రచారములు మాత్రమే. వారు బలహీనులను కుంటుబడి ఆశలు చెదిరిన వారిని, అసౌఖ్యంగా వున్న వ్యక్తులకు ఎరవేస్తారు. పక్షపాతము లేని శాస్త్రజ్ఞులు జరిపిన ఎన్నో పరిశీలనలు యదార్థంగా అద్భుతాలను చేయు వ్యక్తులను ప్రస్తుత సమాజంలో కనొగొనలేక పోయినవి. అదే సమయంలో ఎన్నో దుర్మార్గతలు బయలు పడినవి. అద్భుతాలు చేయుటకు స్వస్థపర్చుటకు భాషలు మాట్లాడుటకు, మరణమునుండి లేపు శక్తి నేడు ఏ ఒక్కరికి ఇవ్వబడలేదు.

దేవుడు యుగయుగాలు అలా అద్భుతాలు జరుగుటకు నిర్దేశించలేదు. వాక్యము స్థిరపర్చుటకును, విమోచన పథకమును అమలుపర్చుటకును అద్భుతాలు చేయబడినవి. ఒకసారి అవి జరిగిపోయిన తర్వాత ప్రజలు ఆ ఊతకర్ర లాంటి వాటి మీద ఆధారపడి విశ్వాసము పొందాలి అని దేవుడు ఏనాడు కోరుకొనలేదు. "వెలిచూపువలన గాక విశ్వాసము వలననే" నడుచుకొనునట్లు దేవుడు కోరుకొనుచున్నాడు (2 కొరింథి 5:6). సంఘమునకు ఒక నిర్దిష్టమైన శాశ్వత సందేశమును స్థిరపర్చిన తర్వాత ఆధారపడదగు లేఖన పూర్వక సందేశమును నూతన నిబంధన రూపంగా మనకు లభించిన తర్వాత దేవుడు అద్భుతాలను నిలిపివేసెను. ఇదంతయు సంఘము పరిపూర్ణత చెంది క్షేమాభివృద్ధిపొందుటకును, పెద్దవాడుగ విశ్వాసము నందు నడుచుటకును ఉపకరించినది కాని, ఒక పసిపిల్లవాడి స్వభావము కల్గిన బలహీనమైన అద్భుతాలమీద ఆధారపడుటకు ఉపకరించలేదు. పౌలు

దీనిని గూర్చి వివరిస్తూ "పూర్ణమైనది" వచ్చునపుడు.... (1 కొరింథి 13:8-13 ; ఎఫెస్సీ 4:11-16). నేడు మళ్ళీ అద్భుతాలను కోరుకుంటున్నామంటే మళ్లీ పసితనమును కొరుకుంటున్నట్లే (మత్త 12:38-39 ; 1 కొరింథి 13:11). నూతన నిబంధన సంఘములో కృపావరాలు కలిగియున్నపుడు పౌలు వాటి యందు స్వల్ప ప్రాముఖ్యతను కనపరచి మన జీవితాలలో ప్రేమ కలిగియుండుట ఎంతో శ్రేష్టమైనదని దృఢంగా చెప్పియున్నాడు (1కొరింథి 12:29-13:13). క్రైస్తవ యుగమంతయు విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ కలిగి జీవించాలని పౌలు లేఖన భాగములో ఇలా వివరిస్తున్నాడు, "కాగా విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ ఈ మూడును నిలుచును, వీటిలో శ్రేష్టమైనది ప్రేమయే" (1 కొరింథి 13:13 ; మత్త 22:36-40).

# పరిశుద్ధ లేఖనములు

పాత, క్రొత్త నిబంధనలను దైవావేశముతో ఇవ్వబడిన లేఖనములని క్రైస్తవులందరూ వాటిని గౌరవిస్తారు. మత పరమైన ఏ ప్రశ్నకైనా జవాబివ్వడానికి లేఖనాలు ఆధారమైయున్నవి. బైబిలు దేవుని చిత్తమును బయలు పరుస్తుంది. చరిత్రలో మానవ రక్షణ కొరకు దేవుడు ఏమి చేశాడో తెలియచేస్తుంది (కీర్తన 119:105). లేఖనములు వ్రాయుచున్నప్పుడు వ్రాసిన వారికి పరిశుద్ధాత్ముడు తోడ్పడెను. కావున బైబిలు సాధారణమైన గ్రంథము కాదు. ఇది పరిశుద్ధాత్మచే ప్రేరేపించబడిన గ్రంథము. అందు వలననే పరిశుద్ధాత్మతో కూడి సజీవముగా ఉన్నది. ఇది నిత్య జీవమునకు మార్గము చూపును (హెబ్రి 4:12). లేఖనాలకు

మూలాధారము దేవుడు. ఈ రచనలన్నియూ కేవలము రచయితల అభిప్రాయాలు, భాషాంతరాలు కావు (2 పేతురు 1:20-21). పౌలు ఇలా చెప్పాడు, "దైవజనుడు సన్నద్ధుడై ప్రతీ సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు, దైవావేశము వలన కలిగిన ప్రతీ లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతి యందు శిక్షణ చేయుటకును, ప్రయోజనకరమై యున్నది (2 తిమోతి 3:16-17). బైబిలు కాకుండగా వేరే పుస్తకాలను చదువవచ్చును. వాటి వల్ల నష్టాలుంటాయి, లాభాలుంటాయి. ఎలాగైతేనేమి బైబిలు చదువుట, నమ్ముట బైబిలునకు విధేయులమగుట వలన రక్షణ లభిస్తుంది (యాకోబు 1:21 ; 2 తిమోతి 3:15; 1 పేతురు 1:22-25 ; యోహాను 20:30-31).

దాదాపు 1600 సంవత్సరాలలో 40 మందిచే రచించబడి వివిధ రకాల నిడివి గల 66 లిఖిత పూర్వక పుస్తకాల సమ్మేళనమే ఈ బైబిలు. బైబిలు రెండు ముఖ్య భాగాలుగా విభజించబడినది. పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన. పాత నిబంధన లేఖన భాగాలన్నియూ కూడా మోషేకాలంలో వ్రాయబడినవి. ఇశ్రాయేలీయుల జీవన విధానమును, ఆరాధించు పద్ధతులను బోధిస్తుంది. మరియు చరిత్ర, పద్యభాగము, కీర్తనలు, సామెతలు, ప్రవక్తల ప్రవచనాలను కలిగియున్నది. పాత నిబంధనలోని లేఖన భాగములన్ని పరిశుద్ధాత్మచే ప్రేరేపించబడి దేవుని చిత్తమును బయలు పరిచాయని క్రైస్తవులంతా విశ్వసిస్తారు (2 తిమోతి 3:16 ; 2 పేతురు 1:20 ; యోహాను 10:35). కాని అందులో కన్పించు ఆజ్ఞలన్ని మనము పాటించము. ఈ ఆజ్ఞలన్ని మోషేకాలమందు

ఇశ్రాయేలీలకు ఇవ్వబడినవి (ద్వితియో 5:1-2 ; యెహెజ్కేలు 20:10-12). నూతన యుగంలో యేసు క్రీస్తు ప్రవేశించెను (మత్త 5:17 ; కొలస్సి 2:14 ; ఎఫెస్సి 2:15 ; రోమా 6:14 ; 7:4 ; 10:4). పాత నిబంధన మనలను క్రీస్తునొద్దకు నడిపించినది. క్రైస్తవులు నూతన నిబంధన క్రింద జీవిస్తారు (గలతి 3:23-26 ; హెబ్రి 7:12 ; 8:1-13 ; 10:1-10 ; కొలస్సి 2:14). ఉదాహరణకు : క్రైస్తవులు జంతుబలులు అర్పించరు. క్రీస్తు ఒక్కసారే అందరి కొరకు అర్పించబడ్డాడు.

క్రైస్తవులు మోషే ధర్మ శాస్త్రము క్రింద జీవించనప్పటికి, పాత నిబంధన లేఖనములు చదువుటకు కొన్ని కారణములు కలవు. ఆదిమ సంఘము పాత నిబంధనను బోధించి యున్నది, చదివినది, సూచించినది (అకా. 2:14-36 ; 8:31-35 ; 17:2-3:11 ; 18:28 ; 28:23). ఇది క్రైస్తవులకు ఉపయోగకరముగాను, సహాయకారిగాను ఉంటుందని పౌలు ప్రబోధించాడు (1 కొరింథి 10:11 ; రోమా 15:4). ఈ సిద్ధాంతములన్నియు పాత నిబంధనలో ఉనికిని కలిగియున్నవి. పాత నిబంధనలోని వ్యక్తుల జీవితములోని మంచి చెడులు పక్షపాతం లేకుండా బలపర్చబడినవి. ఇది ప్రాముఖ్యమైన చారిత్రక విషయాలచే కూర్చబడినది. ఇది యేసు క్రీస్తును గూర్చి సాక్ష్యమును కలిగి యుండి క్రొత్త నిబంధనలోని అనేక సంగతులను తెలియచేయుచున్నది. పాత నిబంధన పుస్తకాలు చదవడం ద్వారా దేవుని గుణలక్షణాలను గూర్చిన గొప్ప సత్యాలతో పాటు మంచి నీతి జీవితం ఎలా జీవించాలో తెలుసుకోగలము అయితే దేవుడు ఇశ్రాయేలీయులకిచ్చిన మత పరమైన విధులను ఆచరించకుండా జాగ్రత్త పడాలి (గలతి 15:4).

క్రొత్త నిబంధన యొక్క వ్రాతలు నేడు మనకెంతో ప్రాముఖ్యమైనవి, ఎందుకనగా యేసు క్రీస్తును గూర్చియు మరియు ఆదిమ సంఘము యొక్క చరిత్రను వివరముగా తెలుపుచున్నది. క్రీస్తు యేసు నందు దేవుని సంకల్పమేమిటో క్రొత్త నిబంధన వివరించుచున్నది. క్రొత్త నిబంధన చారిత్రకమైన ప్రాముఖ్యతను కలిగి యుండుటకు గల కారణం అది ప్రత్యక్ష సాక్షుల ద్వారా క్రీస్తు జీవితం, అద్భుతములు, మరణ పునరుత్థానములను తెలియచేయుచున్నది. క్రొత్త నిబంధనలోని చాలా పుస్తకములు యేసు ప్రభువుచే వ్రాయబడినవి, అనగా ఆయనచే ప్రత్యేకంగా ఏర్పరచబడిన అపోస్తలులచే వ్రాయబడినవి, (రోమా 1:1 ; గలతి 1:1 ; 1 పేతురు 1:1, 2 పేతురు 1:1). బైబిలు గూర్చి తెలుసుకోవాలంటే మొదట నాలుగు సువార్తలతో ఆరంభించి మిగతా పుస్తకాలు చదివి అటు తరువాత పాత నిబంధన చదవాలి.

# బైబిలు పుస్తకముల సారాంశము

## పాతనిబంధన పుస్తకములు

ఆదికాండము : సృష్టి ఆరంభము యొక్క చరిత్ర. మానవాళి యొక్క ప్రయాణము మరియు పితరుల యుగములో దేవునితో మానవాళికి గల సంబంధమును తెలుపు చున్నది. పా॥ని లోని మొదటి ఈ ఐదు పుస్తకములను పంచ కాండములు అని పిలిచెదరు.

నిర్గమకాండము : ఐగుప్తు బానిసత్వము నుండి ఇశ్రాయేలీయుల విడుదల.

| | | |
|---|---|---|
| లేవీయకాండము | : | ఇశ్రాయేలీయుల పండుగలు, బలులు మరియు పరిశుద్ధ జీవితము కొరకైన న్యాయ విధులు. |
| సంఖ్యాకాండము | : | ఇశ్రాయేలీయులు అరణ్యములో సంచరించిన నాటి విషయాల వివరణల జాబితా. |
| ద్వితియోపదేశకాండము | : | దేవునికి మరియు ఇశ్రాయేలీయుల మధ్యగల నిబంధన. |
| యెహోషువా | : | ఇశ్రాయేలు గోత్రీకులు వాగ్దాన భూమిని స్వతంత్రించుకొనుట మరియు కనాను పంచిపెట్టుట. |
| న్యాయాధిపతులు | : | ఐక్య రాజ్యమునకు ముందు ఇశ్రాయేలీయుల చరిత్ర. |
| రూతు | : | రాజైన దావీదు యొక్క పూర్వపు కుటింబికురాలి యొక్క చరిత్ర. |
| I సమూయేలు | : | సమూయేలు, సౌలు, మరియు దావీదుల జీవితములు. |
| II సమూయేలు | : | ఇశ్రాయేలీయుల రెండవ రాజైన దావీదు యొక్క జీవితము. |
| I రాజులు | : | సొలోమోను, మరియు ఇతర రాజుల జీవిత చరిత్రలు మరియు ప్రవక్తయైన ఏలియా యొక్క జీవితము. |
| II రాజులు | : | ఏలియా మరియు ఎలీషా, ఇశ్రాయేలీయుల రాజ్యము యొక్క చరిత్ర మరియు యూదా వారు బబులోను చెరకు కొనిపోబడుట. |

I దినవృత్తాంతములు : వంశావళుల జాబితా మరియు దావీదు పరిపాలనను గురించి మరలా చెప్పబడుట.

II దినవృత్తాంతములు : సొలొమోను పాలనను గూర్చి మరలా చెప్పబడుట మరియు ఇతర రాజుల కాలములలో బబులోనీయుల చేత యెరుషలేము నాశనము చేయబడుట.

ఎజ్రా : యూదులు బబులోను నుండి తిరిగివచ్చి దేవాలయమును పునఃనిర్మించుట మరియు ఎజ్రా యొక్క పనిని తెలుపు చున్నది.

నెహెమ్యా : నెహెమ్యా నాయకత్వంలో యెరుషలేము ప్రాకారపు గోడలు తిరిగి నిర్మించుట.

ఎస్తేరు : పారసీకుల పరిపాలనలో ఎస్తేరు ద్వారా యూదులు రక్షింపబడుట.

యోబు : నీతిమంతుడు వ్యక్తిగతముగా శ్రమపడుటకు దేవుని తీర్పును అంగీకరించిన విధానమును ప్రదర్శనాత్మకంగా వివరించుట.

కీర్తనలు : ఇశ్రాయేలీయుల ప్రార్థనలు మరియు పాటలు

సామెతలు : జ్ఞానియైన సొలొమోను చెప్పిన జ్ఞానయుక్తమైన మాటలు.

ప్రసంగి : జీవితము యొక్క ఉద్దేశ్యము మరియు భావములను తర్కించుట.

పరమగీతములు : ప్రేమ గీతము

యెషయా : మెస్సయా కొరకైన నిరీక్షణను మరియు దేవుని యొక్క రాజ్య పరిపాలనను గూర్చిన ప్రవచన సంబంధమైన దేవోక్తులు.

యిర్మీయా : యూదావారు బబులోనుకు కొనిపోబడుదురని ప్రవక్త ప్రవచించుట.

విలాపవాక్యములు : యెరుషలేము పతనమును గురించి విలపించుట.

యెహెజ్కేలు : బబులోనులో యూదావారి పతనము మరియు పునఃరుద్ధరణను గూర్చి ప్రవచన రూపములో చెప్పబడుట.

దానియేలు : బబులోను చెరలో జరిగిన కొన్ని సంఘటనలు మరియు చరిత్రను దేవుని స్వాధీనములో స్థిరపర్చుకొనుట.

హోషేయ : ఇశ్రాయేలీయుల అవిధేయతను దేవుని యొక్క ప్రేమ హోషేయ, గోమెరుల వివాహముతో పోల్చుట.

యోవేలు : మిడతల దండు తెగులు ద్వారా మారుమనస్సు పొందుటకు పిలుపు.

ఆమోసు : ఇశ్రాయేలీయులకు సాంఘిక న్యాయమునకు పిలుపు

ఓబద్యా : ఇశ్రాయేలీయుల దుర్దశలలో ఎదోమీయులు అనందించునప్పుడు వారిని దేవుడు ఖండించుట.

యోనా : ప్రవక్తకు మనస్సులేనప్పటికిని నీనెవె పట్టణ నాశనమును గురించి బోధించెను.

మీకా : ధర్మ శాస్త్రము గురించి వివరించుచూ వారి వ్యర్థ ఆచారములను మరియు అనీతిమంతులను

నిందించుట.

నహూము : నీనెవె వారిని తీర్పు తీర్చుట ద్వారా దేవునికి గల అధికారము బయలు పర్చబడెను.

హబక్కూకు : అనీతిమంతుల అభివృద్ధి, బీదల అధోగతి, దేవుని యందలి విశ్వాస న్యాయములకు సవాలు.

జెఫన్యా : యూదావారికి మరియు ఇతరుల మీదికి దేవుని యొక్క ఉగ్రత

హగ్గయి : దేవాలయము పునఃరుద్ధరింపబడునని యూదులను ప్రోత్సహించుట.

జెకర్యా : దేవాలయ పునఃరుద్ధరణ గురించి మరియు మెస్సియా యొక్క నిరీక్షణను గూర్చి ప్రవచించుట.

మలాకి : పాపులైన ఇశ్రాయేలీయులు మారుమనస్సు పొందవలెనని హెచ్చరించబడుట.

## క్రొత్త నిబంధన పుస్తకములు

మత్తయి సువార్త : మొదటి నాలుగు సువార్తలు యేసుక్రీస్తు యొక్క జీవితమును మరియు ఆయన బోధలను బోధించుచున్నవి.

మార్కు సువార్త : సువార్తలలో చిన్న సువార్త. ఇది యేసు క్రీస్తు యొక్క బోధలను ఎక్కువగా తెలియపర్చుచున్నది.

లూకా సువార్త : సర్వజనులకు యేసు చూపిన సార్వత్రికమైన ప్రేమను ఈ సువార్త తెలుపుచున్నది.

యోహాను సువార్త : ఈ చివరి సువార్త చదువు వారికి యేసు క్రీస్తు నందు విశ్వాసముంచుటకు ఇది వ్రాయబడినది.

| | | |
|---|---|---|
| అపోస్తలుల కార్యములు | : | అపోస్తలులైన పేతురు మరియు పౌలు యొక్క పరిచర్యను మరియు ఆదిమ సంఘ చరిత్రను తెలియచేయుచున్నది. |
| రోమా పత్రిక | : | యేసు క్రీస్తు దేవుని రక్షణ ప్రణాళికలో ఒకడని ఈ పత్రిక బోధించుచున్నది. |
| I కొరింథీ పత్రిక | : | కొరింథీ సంఘములోనున్న సమస్యలకు పరిష్కార పత్రిక. |
| II కొరింథీ పత్రిక | : | పౌలు తన అపోస్తలత్వమును నిరూపించుట. |
| గలతీ పత్రిక | : | ధర్మశాస్త్రమూలమున కాక విశ్వాసము ద్వారా నీతి మంతులముగా తీర్చబడుచున్నాము. |
| ఎఫెసీ పత్రిక | : | క్రీస్తులో సంఘమునకు గల దేవుని యొక్క నిత్య సంకల్పమును వివరించుట. |
| ఫిలిప్పీ పత్రిక | : | సువార్తలోగల ఆనందమును మరియు కృతజ్ఞతాస్తుతులను పౌలు తెలుపుట. |
| కొలస్సీ పత్రిక | : | క్రీస్తు యొక్క అధికారమును మరియు ప్రధానత్వమును, మొదటి శతాబ్దములోని భిన్నమైన బోధలు తిరస్కరించినవి. |
| I థెస్సలోనీక పత్రిక | : | క్రీస్తు యొక్క రెండవ రాకడ, సంఘము యొక్క జీవన విధానము మరియు పౌలు యొక్క పరిచర్య. |
| II థెస్సలోనీక పత్రిక | : | క్రీస్తు రాకడ వరకు పనిని కొనసాగించుమని హెచ్చరికలు. |
| I తిమోతికి పత్రిక | : | అబద్ధ బోధకుల మరియు భేదములను కలిగించే వారిని గురించి ప్రోత్సాహకరమైన మాటలతో |

| | | |
|---|---|---|
| | | యవ్వనుడైన బోధకునికి వ్రాయుట. |
| II తిమోతికి పత్రిక | : | పౌలు తన యొక్క మరణము త్వరలో సంబవించునని తిమోతికి తెలుపుచు హెచ్చరికలను చేయుట. |
| తీతుకు పత్రిక | : | యౌవనస్తుడైన బోధకునికి ఇవ్వబడిన కొన్ని సలహాలు. |
| ఫిలేమోనుకు పత్రిక | : | క్రైస్తవ యజమాని నుండి ఒక బానిసవాడు పారిపోవుట మరియు పౌలుచే మార్పు నొందుట. |
| హెబ్రీయులకు పత్రిక | : | ప్రధాన యాజకుడుగా క్రీస్తు యొక్క శ్రేష్టత్వము మరియు పాత నిబంధన పద్ధతులపై సువార్త యొక్క ప్రాముఖ్యత. |
| యాకోబు పత్రిక | : | కార్యసాధకమైన అనుదిన క్రైస్తవ జీవితము కొరకైన హెచ్చరికలు. |
| I పేతురు పత్రిక | : | సమస్యలను ఎదుర్కొంటూ పరిశుద్ధ జీవితాన్ని జీవించడం. |
| II పేతురు పత్రిక | : | సంఘములో అబద్ధ బోధకులతో సమస్య |
| I యోహాను పత్రిక | : | సంఘములో అబద్ధ బోధకులను గూర్చిన హెచ్చరికలు. |
| II యోహాను పత్రిక | : | అబద్ధ బోధకులను ఎదిరిస్తూ విశ్వాస జీవితము కొనసాగించుటలో గల ప్రాముఖ్యత. |
| III యోహాను పత్రిక | : | కృతజ్ఞతతో కూడిన వ్యక్తిగత పత్రిక |
| యూదా పత్రిక | : | అబద్ధ బోధకులను గూర్చిన హెచ్చరికలు |
| ప్రకటన గ్రంధము | : | అలంకార రూపములో ఆదిమ సంఘమును |

హింసించిన రోమా సామ్రాజ్యము యొక్క పతనమును గూర్చిన ప్రవచనములు మరియు యుగాంతము.

# ముగింపు

క్రైస్తవ్యమనగా నేమి? అను ఈ పుస్తకములో వివిధ విషయాల మీద విస్తారంగా చర్చించిన తర్వాత స్పష్టమైన జవాబు మీకు దొరికినదని మా భావన. క్రైస్తవ్యమనగా, నజరేయుడైన యేసును క్రీస్తుగాను, ప్రభువుగాను, దేవుని కుమారుడిగాను విశ్వసించుటయే. ఇది ప్రేమ, దేవుని చిత్తము, ఆయనలో వున్నదని బయలు పర్చుటను మనము నమ్ముటయే. క్రైస్తవుడిగా యుండుట" అనగా, నీవు "క్రీస్తును యెరిగి యుండుట. క్రీస్తులో "జీవించునట్లు" క్రీస్తు రూపమును ధరించుకొనుట, ఆయన "పోలిక" కల్గియుండుట (ఫిలిప్పి 3:10 ; గలతి 2:20 ; 4:19 ; ఎఫెస్సి 4:13) క్రైస్తవుడనగా దేవుని కుమారుని యందు విశ్వాసము కలిగి జీవించువాడు (గలతి 2:20). క్రీస్తును యెరిగియుండుట ముఖ్యము. ఈ లోకములో ఆయనతో సరిపోల్చి చూసినట్లయితే ప్రతిదీ వ్యర్థమే (ఫిలిప్పి 1:21 ; 3:7–9). ఎందుకనగా, మానవుల రక్షణ కొరకు యేసు క్రీస్తు ఒక్కడే ఆధారమైయున్నాడు (అకా. 4:12; యోహాను 14:6).

ఇక్కడ హెబ్రి రచయిత యేసు క్రీస్తు యొక్క ప్రాముఖ్యతను స్పష్టంగా వివరిస్తున్నాడు.

"పూర్వకాలమందు నానా సమయములలోను, నానా విధములుగాను, ప్రవక్తలద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్తమునకును వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను. ఆయన దేవుని మహిమ యొక్క తేజస్సును, ఆయన తత్వము యొక్క మూర్తి మంతమునైయుండి తన మహాత్తుగల మాట చేత సమస్తమును నిర్వయించుచూ, పాపముల విషయములో శుద్ధీకరణము తానే చేసి దేవ దూతల కంటే ఎంత శ్రేష్టమైన నామము పొందెనో వారికంటే అంత శ్రేష్టుడై ఉన్నత లోకమందు మహామహుడగు దేవుని కుడి పార్శ్వమున కూర్చుండెను." (హెబ్రి 1:1-4).

యేసు ఎవరు అను విషయాన్ని పౌలు చాలా అద్భుతంగా వివరిస్తున్నాడు.

"ఆయన అదృశ్యదేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆది సంభూతుడై యున్నాడు. ఏలయనగా, ఆకాశమందున్నవియూ, భూమియందున్నవియూ, దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని, అవి సింహాసనములైనను, ప్రభుత్వము లైననూ, ప్రధానులైననూ, అధికారములైననూ, సర్వమును ఆయన యందు సృజింపబడెను. సర్వమును ఆయన ద్వారాను ఆయనను బట్టియు సృజింపబడెను. ఆయన అన్నింటికంటె ముందుగానున్నవాడు. ఆయనే సమస్తమునకు

**ఆధారభూతుడు. సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు. ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము ఆయన ఆదియై యుండి మృతులలో నుండి లేచుటలో ఆది సంభూతుడాయెను. ఆయన యందు సర్వ సంపూర్ణత నివసింపవలెననియు, ఆయన సిలువ రక్తము చేత సంధి చేసి ఆయన ద్వారా సమస్తమును అవి భూలోకమందున్నవైననూ, పరలోకమందున్నవైననూ వాటినన్నింటినీ, ఆయన ద్వారా తనతో సమాధానపర్చు కొనవలెననియు, తండ్రి అభీష్టమాయెను (కొలస్సి 1:15-20).**

గ్రీకులో చిన్న పదమైన "దయా" అనునది "ద్వారా" అను పదముగా తర్జుమా చేయబడినది. ఇది సాధారణముగా "ఏజంటు", "మధ్యవర్తుల"కు ఉపయోగించెదరు. ఒక లక్ష్యమును లేదా గమ్యమును పొందగలిగిన వారికి, పొందలేని వారికి మధ్య నిలబడే వారిని సూచించును. ఈ క్రింది లేఖన భాగములను పరిశీలించగలరు, కృప, సత్యము, రక్షణ, జీవము, పాప క్షమాపణ, సమాధానము, న్యాయము, నీతి, మరణమందు జయము, దీర్ఘ శాంతము, మొదలగునవన్నియు క్రీస్తు ద్వారా చేకూర్చబడినవి (యోహాను **1:17 ; 3:17 ; 10:9 ; 14:6** ; అ.కా. **10:43 ; 13:38 ; 15:11** ; రోమా **1:5 ; 5:1, 2, 9, 17, 18, 19, 21 ; 8:37** ; 1 కొరింథి **15:57** ; 2 కొరింథి **3:4, 5-18** ; ఎఫెస్సి **1:5 ; 2:18** ; ఫిలిప్పి **1:11** ; కొలస్సి **1:20** ; 1 థెస్స **5:9** ; హెబ్రి **7:25** ; 1 యోహాను **4:9**).

బైబిలు నందు యేసు ప్రాముఖ్యతను తెలియజేయుటకై వివిధ నామకరణములు బిరుదులు, వివరణలు ఇవ్వబడినవి. అవి యేమనగా, క్రీస్తు (మత్త 16:16), దేవుడు (యోహాను 1:1 ; 20:28), దేవుని కుమారుడు (యోహాను 3:16 ; 20:31 ; రోమా 1:3), ఇమ్మానుయేలు (మత్త 1:23), దేవుని గొర్రెపిల్ల (యోహాను 1:29), లోకమునకు వెలుగు (యోహాను 9:5), రక్షకుడు (లూకా 2:11 ; యోహాను 4:42), వాక్యము (యోహాను 1:1, 14) అల్ఫా, ఓమెగా (ప్రక. 21:6), మంచి కాపరి (యోహాను 10:11) యూదుల రాజు (మత్త 27:37), ప్రభువు (అకా. 2:36), రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువు (ప్రక. 19:16), మహిమా స్వరూపియైన ప్రభువు (1 కొరింథి 2:8), దేవుని పరిశుద్ధుడు (మార్కు 1:24) మూల స్థంబము (కొలస్సి 2:20) మూల రాయి (1 కొరింథి 3:11) ప్రధాన కాపరి (1 పేతురు 5:4) దేవుని కుమారుడు (లూకా 3:22, 9:35).

ఈ కారణములచేత యేసు క్రీస్తును విశ్వసించి ఆయన చిత్తమునకు విధేయులుగా కావాలని చదవరిని వేడుకుంటున్నాము. ఆయన యందు లాభం పొందుటయే, కాని నష్టము వాటిల్లదు. ఒక సందర్భమున చాలామంది యేసును కాదని ఆయనను వెంబడించకుండా వెనుతిరిగారు. మిగిలిన శిష్యులవైపు తిరిగి యేసు ఇలా అంటున్నాడు, "మీరు కూడా వెళ్ళిపోవలెనని యున్నారా? అందుకు "సీమోను పేతురు" ప్రభువా, యెవని యొద్దకు వెళ్ళుదుము? నీవే నిత్య జీవపు మాటలు కలవాడవు, నీవే దేవుని పరిశుద్ధుడవని మేము విశ్వసించి యెరిగియున్నామని ఆయనతో చెప్పెను". (యోహాను 6:66-69). ఇంతకు ఈ పుస్తకము

ఎందుకు వ్రాయబడినది? అపోస్తలుడైన యోహాను వ్రాసిన విధంగా "యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను" (యోహాను 20:30-31).

కావున నీవు ఆయనయందు విశ్వాసముంచి మారుమనస్సునొంది పాపక్షమాపణ కొరకు బాప్తీస్మము పొందుము. అందుకుగాను నీకు దగ్గరలోవున్న క్రీస్తు సంఘమును లేదా మా చిరునామాకు గాని సంప్రదించండి. అందుకు మేము సహాయపడగలము.